ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY




శనివారం 02 మే 2026 | Saturday 02 May 2026 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి: 28 సంచిక: 37 | Vol.No 28 Issue No .37 | www.visionandhra.in

## నేర నియంత్రణలో ఆధునిక టెక్నాలజీ వినియోగం

- నేరగాళ్ల టెక్నాలజీ సవాల్‌గా మారింది
- దేశంలో పటిష్టంగా తెలంగాణ పోలీసింగ్
- డ్రగ్స్ నియంత్రణకు మరింత కఠిన చర్యలు
- డిజిపిగా సివి ఆనంద్ ప్రమాణస్వీకారం



హైదరాబాద్,మే 1 : తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. డీజీపీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు పోలీసు ఉన్నతాధికారులు సాదరంగా స్వాగతం పలికారు. కార్యాలయ ఆవరణలో పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం మిగతా2లో..

### గుర్తింపు ఎన్నికలు... విలీనంపై సమగ్ర కార్యాచరణతో రండి

# పీఆర్సీ అంశాన్ని మేం పరిష్కరిస్తాం

- గాజులరామారంలో 100, బహదూర్‌గూడలో 150 ఎకరాల్లో బస్ టెర్మినళ్లు
- ఒక డ్రైవర్‌నూ ఉద్యోగం నుంచి తొలగించం...
- ఉద్యోగులు, మేనేజ్‌మెంట్ మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉండాలి..
- ఆర్టీసీ కార్మిక సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
- సమ్మె కాలంలో వేతనాల చెల్లింపు, కేసుల ఎత్తివేతకు ఆదేశం...



హైదరాబాద్: ఆర్టీసీ మనుగడ, గౌరవాన్ని పెంపొందించి ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకు రావాలని కార్మిక సంఘాల ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. గుర్తింపు సంఘం ఎన్నికలు, విలీనంపై అన్ని సంఘాల నాయకులు సమావేశమై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సీఎం సూచించారు. పీఆర్సీ అంశాన్ని తాము పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర ఉన్నతాధికారులతో ఆర్టీసీ కార్మిక సంఘాల



ప్రతినిధులు ముఖ్యమంత్రి నివాసంలో శుక్రవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గుర్తింపు సంఘం ఎన్నికలు, విలీనంపై ఏవిధంగా ముందుకు పోవాలనే దానిపై సంఘాల నాయకులు సమావేశమై ప్రభుత్వం ఎదుట ఆప్షన్లు ఉంచాలని సూచించారు. ఒకవేళ యూనియన్ల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోతే ఏ యూనియన్‌కు ఆ యూనియన్ తమ ఆప్షన్లు ఇస్తే కామన్‌గా ఉన్న వాటికి ఆమోదం తెలిపి.. మిగతా2లో..

## జూన్2 నాటికి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం

- న్యాయపరమైన చిక్కుల్లేకుండా ఇళ్లస్థలాలు
- ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్‌తో పాటే అందరికీ స్థలాలు
- ఫ్యూచర్‌సిటీలో ఇవ్వడానికి సిఎం రేవంత్ అంగీకారం
- జర్నలిస్ట్ సంఘాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్,మే1 : అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీ, చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే పలు సందర్భాలలో ఇచ్చిన హామీల మేరకు అందరి అభిప్రాయాలను సేకరించి వచ్చేనెల 2వ తేదీనాటికి ఒక కొలిక్కి తీసుకువస్తామని వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్, జర్నలిస్ట్స్ హౌసింగ్, డెక్కన్ జర్నలిస్ట్స్ , తెలంగాణ హౌసింగ్ సొసైటీలతో మంత్రి సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలు ఎప్పుడు ఏర్పాటయ్యాయి, అందులో సభ్యుల మిగతా2లో..



### వడగాలులపై హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్

- తాగునీటి సమస్య రాకుండా చూడాలి
- చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్ల సరఫరా
- ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగితే 15 రోజుల్లో నివేదికలు
- హీట్ వేవ్‌పై 20 విభాగాలతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

## ఆర్టీసికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రభుత్వంలో సంస్థ విలీనంతో చిత్తశుద్ధి చాటాం,
- మేడే ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట,మే1 : ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గత ప్రభుత్వం మాదిరి వారు సమ్మె పట్టించుకోకుండా ఉండలేదన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం మిగతా2లో..

## భగ్గుమన్న కమర్షియల్ సిలిండర్

- 19 కిలోల సిలిండర్‌పై రూ.993 పెంపు
- హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై తీవ్ర భారం



న్యూఢిల్లీ,మే1 : పశ్చిమాసియా ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ పరిణామాల ప్రభావం భారత్‌పై స్పష్టంగా మిగతా2లో..




## రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

- సిగాచిలో 60 మంది చనిపోతే దిక్కులేకుండా పోయింది,
- 120మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారు,
- కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న రేవంత్ సర్కార్
- బిఆర్ఎస్ అధికారంలో ఉండగా కార్మిక సంక్షేమాన్ని అమలు చేశాం,
- మరో రెండేళ్లు ఆగితే మళ్లీ అధికారం బిఆర్ఎస్ పార్టీదే,
- మేడే ఉత్సవాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,మే1 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సరైన పని దినాలు, వసతులు కల్పించక ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు.సఫాయీల

## గ్యాస్ ధరల పెంపు.. ఎలక్షన్ బిల్లు

- ధరలపై తాము ముందే చెప్పాం
- పెట్రో, డీజిల్ బాదుడుకు సిద్దంగా ఉండాలి
- గ్యాస్ ధర పెంపుపై రాహుల్ విమర్శలు



న్యూఢిల్లీ,మే1 : దేశంలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు రూ.993 మేర పెరగడంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. త్వరలో పెట్రోల్, మిగతా2లో..

## గ్యాస్ ధరల పెంపు సామాన్యుడిపై భారం

- ఏకంగా రూ.993లకు పెంచడం దుర్మార్గం
- కేంద్రం తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్



హైదరాబాద్,మే1 : కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం అమాంతం పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందని తెలంగాణ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మిగతా2లో..

## కవిత భయంతో మేల్కొన్న కెసిఆర్

- కబ్జాలను తొలగిస్తున్న హైడ్రాపై అక్కసా
- పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్



హైదరాబాద్,మే1 : కవిత భయం వల్లే కేసీఆర్ బయటకు వస్తున్నారని పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ అన్నారు. ఈ మేరకు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవితకు మహేశ్ గౌడ్ థాంక్స్ చెప్పారు. కవిత మిగతా2లో..

## ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం

- ఆగివున్న లారీని వేగంగా ఢీకొన్న కారు
- ఆరుగురు అక్కడికక్కడే మృతి..మరొకరి పరిస్థితి విషమం
- మృతులంతా యాదగిరిగుట్టు వెళ్లి వస్తుండగా ప్రమాదం



హైదరాబాద్,మే1 : శంషాబాద్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. లారీ వెనుక భాగంలో కారు ఇరుక్కుపోయి, నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకోగానే పోలీసులు ఘటన మిగతా2లో..

# రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా కష్టపడుతున్నా

- ప్రజల సంతోషం చూసి కష్టాలు మరచి పోతున్నా
- ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రానికి పూర్వ వైభవం
- లేబర్ అడ్డాలను స్కిల్ సెంటర్లుగా అభివృద్ధికి నిర్ణయం
- గోదావరి పుష్కరాలలోపే పోలవరం పూర్తి చేస్తాం
- విద్యుత్ చార్జీలు పెంచలేదు.. ఇకముందు పెంచబోం
- కృష్ణా జిల్లా పమిడిముక్కలలో 'పేదల సేవ'లో సిఎం బాబు






విజయవాడ,మే1 : రాష్ట్రాభివృద్ధి కోసం రాత్రిపగలు కష్టపడుతున్నామని, పేదల రుణం తీర్చుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజల సంతోషాన్ని చూసి.. కష్టాన్ని మరిచిపోతున్నట్లు చెప్పారు. కృష్ణా జిల్లా పమిడిముక్కలలో నిర్వహించిన 'పేదల సేవ' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని, ఏపీకి పూర్వవైభవం తీసుకొస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పింఛన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. పింఛన్ల పంపిణీని భారంగా భావించట్లేదు.. బాధ్యతగా భావిస్తున్నామని చంద్రబాబు అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వట్లేదు. కార్మికుల కోసం లేబర్ అడ్డా మిగతా2లో..

## ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద అర్ధరాత్రి మమత

- మమత కదలికలపై నిఘా పెట్టామన్న సువేందు



మిగతా2లో..

## ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద అర్ధరాత్రి మమత

కోల్‌కతా,మే1 : కోల్‌కతాలోని ఒక ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గురువారం రాత్రి నాలుగు గంటల సేపు ఉండటం, తెల్లవారుజామున 12.07 గంటలకు అక్కడి నుంచి వెళ్లిపోవడంపై బీజేపీ నేత సువేందు అధికారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ఫలితాలకు ముందు ఎలాంటి అవకతవకలు జరగకుండా ఆమె కదలికలపై తాము నిఘా ఉంచినట్టు చెప్పారు. అనుక్షణం ఆమె కదలికను తమ ఏజెంట్ గమినిస్తూ వచ్చినట్టు చెప్పారు. ఇందుకు సంబంధించి భవానీపూర్ స్ట్రాంగ్ రూమ్‌లో మమతా బెనర్జీ ఉన్న ఫోటోను సోషల్ మీడియాలో ఆయన శుక్రవారంనాడు షేర్ చేశారు. 'ఔట్‌గోయింగ్ సీఎం ఎంత ప్రయత్నించినా నిబంధనలు ఉల్లంఘించకుండా మేము అడ్డుకున్నాం' అని సువేందు పేర్కొన్నారు. భవానీపూర్ నియోజక వర్గం నుంచి మమతాబెనర్జీపై బీజేపీ అభ్యర్థిగా సువేందు అధికారి పోటీ చేశారు. ఖావత్ మెమోరియల్ స్కూలులో ఉన్న స్టాం÷-రగ్ రూమ్‌ను మమతాబెనర్జీ గురువారం రాత్రి సందర్శించడంతో హైడ్రామా చోటుచేసుకుంది. ఈవీఎంల ట్యాంపరింగ్ జరుగుతున్నట్టు పలు ఫిర్యాదులు వచ్చినందునే తాను స్వయంగా వచ్చినట్టు మమత చెప్పారు. కేంద్ర బలగాలు తౌలుత తనను రానీయలేదన్న ఆమె.. అక్కడే నాలుగు గంటల పాటు ఉన్నారు. అనంతరం స్టాం÷-రగ్ రూమ్ నుంచి బయటకు వస్తూ, ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే ఎలాంటి చర్యలను సహించేది లేదని ఆమె హెచ్చరించారు. ఈవీఎంలు దొంగిలించేందుకు, ఓట్ల లెక్కింపులో అవకతవకలు చేసేందుకు ఎవరు ప్రయత్నించినా జీవన్మరణ పోరాటం చేస్తామని అన్నారు. కాగా, ఉత్తర కోల్‌కతాలోని పలు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంలను నేతాజీ ఇండోర్ స్టేడియంలో భద్రపరచగా, అక్కడ కూడా టీఎంసీ నేతలు ధర్నాకు దిగారు.

## గ్యాస్ ధరల పెంపు సామాన్యుడిపై భారం

నరేంద్ర మోదీపై మంత్రి ఫైర్ అయ్యారు. గ్యాస్ ధర పెంపుతో సామాన్యుడిపై పెను భారం మోపారంటూ ఆగ్రహించారు. 19 కేజీల గ్యాస్ సిలిండర్ ధరను రూ.993లకు అంటే సుమారు వెయ్యి రూపాయలకు పెంచడం దుర్మార్గమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. ఒక్కసారిగా 30 నుంచి 35 శాతం పెంచడంతో హోటళ్లు, రెస్టారెంట్లతో సహా చిన్నచిన్న వీధి వ్యాపారులపైనా తీవ్ర ప్రభావం పడనుందని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికలు ముగిసి 24 గంటలు పూర్తి కాగానే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తీవ్ర విమర్శలు గుప్పించారు. కమర్షియల్ గ్యాస్ ధర పెంపుతో సామాన్యుల జీవన ప్రమాణాలపై కోలుకోలేని దెబ్బ పడిందని మంత్రి ఆరోపించారు. మోదీ ప్రభుత్వం తక్షణమే స్పందించి ధరల పెంపు నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. కాగా, కమర్షియల్ గ్యాస్ ధరను పెంచుతూ మోదీ సర్కార్ ఈరోజు ఉదయం ఉత్తర్వులు జారీ చేసింది. 19 కేజీల సిలిండర్‌పై ఏకంగా రూ.993 పెంచింది. దీంతో ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో 19 కేజీల సిలిండర్ ధర రూ.3071.50కి చేరింది. కేంద్రం నిర్ణయంపై దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. పశ్చిమ బెంగాల్ ఎన్నికలు ముగిసిన వెంటనే మోదీ ప్రభుత్వం యథావిధిగా ధరలు పెంచేసిందని ఆగ్రహిస్తున్నాయి. సామాన్యుడి నడ్డి విరిచేలా తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

## ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం

స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. లారీ వెనుక భాగంలో ఇరుక్కుపోయిన కారును యంత్రాల సహాయంతో బయటకు తీసారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ 16వ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన కారు నెంబర్ ఆధారంగా వివరాలు సేకరిస్తున్నామని పోలీసులు వెల్లడించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యాదగిరిగుట్ట వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు వివరించారు. మృతదేహాలను అతికష్టం మీద వాహనం నుంచి వెలికి తీశారు. ప్రమాద సమయంలో కారులో ఏడుగురు ఉన్నారు. అతి వేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. మృతులంతా సిరిసిల్లకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న వీరంతా యాదగిరిగుట్ట వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారు.

## గ్యాస్ ధరల పెంపు.. ఎలక్షన్ బిల్లు

డీజిల్ వంతు వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల తరువాత ధరాభారం పెరుగుతుందని తాను ముందే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది ఎలక్షన్ బిల్లు అని వ్యాఖ్యానించారు. ఎక్స్ వేదికగా ఈ మేరకు పోస్టు పెట్టారు. కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధర మునుపెన్నడూ చూడని స్థాయిలో ఒక్కసారిగా పెరిగాయని రాహుల్ గాంధీ విమర్శించారు. ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకూ రూ.1380ల మేర ధర పెరిగిందని అన్నారు. కేవలం మూడు నెలల్లోనే ధర 81 శాతం మేర పెరిగిందని వివరించారు. ఎన్నికల తరువాత ఇలా జరుగుతుందని తాను ముందే చెప్పానని గుర్తు చేశారు. 'టీ స్టాల్స్, ధాబాలు, బేకరీ, స్వీట్ షాపులు.. ఇలా అందరిపైనా భారం పెరిగింది. చివరకు మీ ఆహార ఖర్చులపైనా ప్రభావం పడుతుంది. మొదట ఎల్‌పీజీ గ్యాస్ వంతు.. ఆ తరువాత పెట్రోల్–డీజిల్ ధరల వంతు వస్తుంది' అని అన్నారు. ఎన్నికలు ముగిశాక దేశంలో పెట్రోల్ ధరలు పెరుగుతాయని రాహుల్ గాంధీ మంగళవారం పేర్కొన్నారు. 'అలర్ట్‌గా ఉండండి.. ఎన్నికల వల్ల కలిగిన ఉపశమనం ఇక ముగిసినట్టే. ఇంధన ధరలు తక్కువగా ఉన్నప్పుడు మోదీ ప్రభుత్వం లాభాలను దండుకుంది. ఇప్పుడు ధరలు పెరిగాయి కాబట్టి ధరాభారాన్ని ప్రజలపై పెడుతుంది' అని రాహుల్ అప్పట్లో విమర్శించారు

## కవిత భయంతో మేల్కొన్న కెసిఆర్

వల్లే మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మేల్కొంటున్నారని వ్యాఖ్యానించారు. హైడ్రా గురించి కేసీఆర్ చదువుకుంటే మంచిదని హితవుపలికారు. కబ్జాల నుంచి విముక్తి కల్పిస్తే కేసీఆర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటి అని ప్రశ్నించారు. హైడ్రా వల్ల బీఆర్ఎస్ నాయకులకు ఇబ్బంది కలుగుతోందన్నారు. సిటీ చుట్టూ ఉన్న చెరువులను ఆ పార్టీ నేతలే కబ్జా చేశారని ఆరోపించారు. గులాబీ పార్టీ నేతలు ఎందుకు సభలు పెడుతున్నారని పీసీసీ చీఫ్ నిలదీశారు. తాము చేసిన డిక్లరేషన్లు అమలు చేస్తున్నామని.. త్వరలోనే పదవుల భర్తీ ఉంటుందని స్పష్టం చేశారు. నాలుగు రోజుల క్రితం పదవుల భర్తీపై చర్చించినట్లు తెలిపారు. మంత్రివర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకుంటారని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ఆర్టీసికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రారంభించామని తెలిపారు. 140 సంవత్సరాలుగా ఏదో ఒక హక్కు డిమాండ్‌తో మేడే నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్టీసీ బస్సు డిపోలో నిర్వహించిన మేడే ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్‌కి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీ కార్మికులు సమ్మెకు వెళ్తే వారి ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి వర్గం కార్మిక సంఘాలతో చర్చించి పలు అంశాలపై సానుకూల నిర్ణయం తీసుకున్నామని ప్రస్తావించారు. ఈ సమావేశంలో చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని వెల్లడించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘాల ఎన్నికలు, కార్మికులకు 11 శాతం పీఆర్సీ ప్రకటించామని స్పష్టం చేశారు. త్వరలోనే కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రక్రియను గుర్తింపు పొందిన సంఘం అధికారుల కమిటీ పూర్తి చేస్తుందని తెలిపారు. ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా తాము వ్యవహరిస్తున్నామని అన్నారు. ఆర్టీసీపై ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, కేబినెట్ మంత్రులు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. హైదరాబాద్‌లో కొత్తగా 380 రూట్‌లలో కొత్తబస్సులు నడుస్తున్నాయని చెప్పుకొచ్చారు. 7 లక్షల మంది ప్రయాణికులకు కనెక్టివిటీ పెంచామని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రవాణా శాఖ మంత్రిగా.. ప్రభుత్వానికి వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. హక్కుల కోసం ఏవిధంగా పోరాడామో సంస్థ అభివృద్ధికి కార్మికులు సమష్టిగా పనిచేయాలని సూచించారు.

## భగ్గుమన్న కమర్షియల్ సిలిండర్

కనిపిస్తోంది. ఇందనం సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. చమురు నౌకలను దిగ్భందించారు. ఈ క్రమంలో కొరత అనివార్యంగా మారింది. ఈ క్రమంలో ముఖ్యంగా వాణిజ్య అవసరాల కోసం ఉపయోగించే 19 కిలోల ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెరిగింది. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బేకరీలు వంటి వ్యాపారాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా రూ.993 పెంచింది. ఈ పెంపుతో హైదరాబాద్‌లో కమర్షియల్ సిలిండర్ రేటు రూ.3,315కు చేరింది. ఢిల్లీలో 19 కిలోల సిలిండర్ ధర రూ.3,071కి చేరుకుంది. ఢిల్లీలో వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర గతంలో రూ. 2,078.50 ఉండేది. అదేవిధంగా, ముంబైలో వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.2,031 నుంచి రూ. 3,024కు పెరిగింది. ఇక 5 కిలోల సిలిండర్ ధర రూ.914.50కి పెరిగింది. ముఖ్యంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రారంభమైన ఫిబ్రవరి 28 నుంచి 19 కేజీల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరలను మూడుసార్లు పెంచింది కేంద్రం. మొదట మార్చిలో రూ.144 పెరగగా, ఏప్రిల్ 1న దాదాపు రూ.200 మేర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు పెరగడం, సరఫరా ఇబ్బందులు, పశ్చిమాసియా ప్రాంతంలో యుద్ధ పరిస్థితులు వంటి అంశాలు ఈ పెంపునకు ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. వాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెరిగినా.. గృహ వినియోగానికి ఉపయోగించే ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులు లేవని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో సాధారణ ప్రజలకు కొంత ఊరట లభించింది. గృహ వినియోగ సిలిండర్ ధరలను స్థిరంగా ఉంచడం ద్వారా ప్రజలపై ఆర్థిక భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇదిలా ఉండగా.. పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలు కూడా యథాతథంగా ఉన్నాయి. మరోవైపు, విమానయాన రంగానికి పెద్ద ఊరటనిస్తూ దేశీయ విమానయాన సంస్థలకు ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరల్లోనూ కేంద్రం ఎలాంటి మార్పులు చేయలేదు.

## గుర్తింపు ఎన్నికలు... విలీనంపై సమగ్ర కార్యాచరణతో రండి

## పీఆర్సీ అంశాన్ని మేం పరిష్కరిస్తాం

భిన్నాభిప్రాయాలు ఉన్న వాటిపై చర్చిద్దామని సీఎం అన్నారు. ఆర్టీసీ బకాయిలు తమ హయాంలోని కావని.. కానీ వాటిని చెల్లించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల నిధులను వాడుకుందని సీఎం గుర్తు చేశారు. ఆర్టీసీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. సమస్యల శాశ్వత పరిష్కారానికి అంతా కలిసిరావాలని, భావోద్వేగాలు, రాజకీయాల ప్రభావాలకు లోనైతే సంస్థకు నష్టం వాటిల్లుతుం దని సీఎం అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు ప్రభుత్వం వేర్వేరనే భావన తమకెప్పుడూ లేదన్నారు. 2006లో జడ్పీటీసీ సభ్యునిగా గెలిచిన్పటి నుంచి ఎమ్మెల్యే, ఎంపీ, పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, అధ్యక్షునిగా ఉన్న సమయలో ఆర్టీసీ కార్మికులు చేసిన పోరాటాల్లో పాలుపంచుకున్నానని సీఎం గుర్తు చేశారు. సింగరేణి, విద్యుత్ కార్మికులతో పాటు ఆర్టీసీ కార్మికులు బలంగా కోరుకున్నందునే తాము అధికారంలోకి వచ్చామని సీఎం తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీలో నియామకాలు చేపట్టడంతో పాటు బస్సుల సంఖ్యను పెంచామని, కారుణ్య నియామకాలు చేపట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహాలక్ష్మి పథకంతో మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిందని.. నెలా నెలా చెల్లింపులతో ఆర్టీసీ ఆదాయం పెరిగిందని సీఎం అన్నారు. పని భారం పెరిగినా క్షేత్ర స్థాయి సిబ్బంది సహనంతో పని చేస్తుండడంతో తెలంగాణ ఆర్టీసీ దేశంలోనే అగ్రగామి సంస్థగా నిలిచిందని సీఎం పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు, దూర ప్రాంత ప్రయాణికుల సౌకర్యం కోసం అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో బస్ టెర్మినళ్లు నిర్మించడానికి ఆర్టీసీకి గాజులరామారంలో వంద ఎకరాలు కేటాయించామని, బహదూర్‌గూడ (శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో)లో 150 ఎకరాలు కేటాయిస్తామని సీఎం తెలిపారు. ఆర్టీసీని సమున్నత స్థానంలో నిలపాలనే లక్ష్యంతోనే ఈ టెర్మినళ్ల నిర్మించాలని నిర్ణయించామన్నారు. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగుల నుంచి డిమాండ్ లేకపోయినా తామే స్వయంగా ఈ నిర్ణయం తీసుకున్నామని సీఎం తెలిపారు. ఆర్టీసీలో డీజిల్‌కు ఏటా రూ.2 వేల కోట్లు వ్యయం చేస్తున్నారని.. ఆ వ్యయం తగ్గింపునకే తాము ఈవీల వైపు మొగ్గుచూపుతున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదాయం పెరగాలంటే ఖర్చు తగ్గించుకోవాలని, దీనికి పక్కా ప్రణాళిక అవసరమని సీఎం అన్నారు. 1000 ఈవీ బస్సులు కొనుగోలు చేసి మెట్రో, ఎంఎంటీఎస్‌తో అనుసంధానం చేసి లాస్ట్ మైల్ కనెక్టివిటీకి కృషి చేస్తామని సీఎం తెలిపారు. అధిక వడ్డీలకు తెచ్చిన అప్పులను రీకన్‌స్ట్రక్షన్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సంస్థను బలోపేతం చేసుకుని నిలబెట్టుకోవడానికి కార్మికులు సహకరించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఆర్టీసీలో ఒక్క డ్రైవర్‌ను తొలగించమని ముఖ్యమంత్రి తెలిపారు. ఆర్టీసీ కార్మికులు, మేనేజ్‌మెంట్ మధ్య గ్యాప్ రాకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. డిపో మేనేజర్లు, ఈడీ, ఎండీ స్థాయి అధికారులు తరచూ కార్మిక సంఘాల నాయకులతో సమావేశమై సుహృద్భావ వాతావరణంలో మాట్లాడుకుంటే సగం సమస్యలు పరిష్కారమవుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కార్మిక సంఘాల ప్రతినిధులతో మూడు నెలలకోసారి సమావేశం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండీ నాగిరెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. అనేక ఇబ్బందులున్నా ఉద్యోగులు, కార్మికులు సమస్యల పరిష్కారానికి తాము పెద్దపీట వేస్తున్నామని సీఎం తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల చెల్లింపులను రూ.700 కోట్ల నుంచి రూ.1000 కోట్లకు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఆర్టీసీ సమస్యలను 100 శాతం పరిష్కరిస్తామని.. కార్మికులకు అండగా ప్రభుత్వం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. చిన్న చిన్న స్పర్ధలతో సంస్థకు నష్టం వాటిల్లే పనులు చేయకూడదని.. సంస్థ మనుగడ సాగిస్తేనే అందరికీ మేలు జరుగుతుందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా 3 రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని, సమ్మె కాలంలో పెట్టిన కేసులు ఎత్తివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. కార్మిక సంఘాల ప్రతినిధుల విజ్ఞప్తికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. సమ్మె కాలంలో వేతనం, కేసుల ఎత్తివేతకు వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్, అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి, ఎమ్మెల్యే లు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కేఆర్ నాగరాజు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు ఏ.ఆర్.రెడ్డి, థామస్ రెడ్డి (తెలంగాణ మజ్దూర్ యూనియన్) , అశ్వత్థామ రెడ్డి, శంకర్ (తెలంగాణ మజ్దూర్ యూనియన్ (రి)), వీరాంజనేయులు, వి.ఎస్.రావు (స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్), ఎస్.బాబు, ఈ.వెంకన్న (ఎంప్లాయీస్ యూనియన్), పి.కమల్ రెడ్డి, ఎండీ మౌలానా (నేషనల్ మజ్దూర్ యూనియన్), ఎంకే బోస్, బి.యాదగిరి (కార్మిక పరిషత్), జి.అబ్రహం, మొగుళ్ల రాజిరెడ్డి (స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్), రాజిరెడ్డి, బి.యాదయ్య (స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (రి)), బి.మునిరాములు, కె.యాదయ్య (బహుజన కార్మిక యూనియన్), కె.సత్యనారాయణ, ఎండీ అక్బర్ అలీ (ఆర్టీసీ వర్కర్స్ యూనియన్), కె.మనోహర్‌రావు, ఈ.స్వామి కుమార్ (కార్మిక సంఘ్), పున్న హరికిషన్, గోవింద్ (సామాజిక తెలంగాణ మజ్దూర్ యూనియన్), డి.వి.కె.రావు, కె.హనుమంతు ముదిరాజ్ (తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్), దువ్వాసీ యాదయ్య, సుద్దాల సురేష్ (బహుజన్ వర్కర్స్ యూనియన్) తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా కష్టపడుతున్నా

నిర్మాణాలు చేపడుతున్నాం. లేబర్ అడ్డాలు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా మారాలి. పని ఉంటే పనికెళ్తారు.. లేని రోజు లేబర్ అడ్డాల్లో నైపుణ్యం పెంచుకుంటారు. తొలి దశలో లేబర్ అడ్డాలు విజయవంతమైతే.. మిగిలిన ప్రాంతాలకు విస్తరిస్తాం అని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. ప్రస్తుతం మళ్లీ వెయ్యి కోట్లతో పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాం. 2027లో గోదావరి పుష్కరాల్లోపు పోలవరం పూర్తి చేస్తాం. ఆ తర్వాత కృష్ణా నదికి అనుసంధానిస్తాం. డిసెంబర్ నాటికి బందర్‌పోర్టు నిర్మాణం పూర్తి చేస్తాం. హైదరాబాద్- మచిలీపట్నం హైవే ఎక్స్‌ప్రెస్ రోడ్డుగా అభివృద్ధి చెందుతోంది. విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. ఇప్పటి వరకు పెంచలేదు. ఎన్నికలయ్యే వరకు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇస్తున్నానని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం విధించిన ట్రూఅప్ ఛార్జీలను ట్రూడౌన్ చేశాం. గత ప్రభుత్వం 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని విమర్శించారు. ఇకపై ప్రతి సమావేశంలోనూ ఎమ్మెల్యే పనితీరు గురించి ప్రజలనే అడుగుతా. ఎమ్మెల్యే పనితీరు సరిగా లేకుంటే.. వారికి ఇంకొక ఛాన్స్ ఉండదు. అచ్యుతాపురం, గుంటూరు, కర్నూలులో ఈఎస్ఐ ఆస్పత్రులు తీసుకొస్తాం. శ్రీసిటీ, తిరుపతి, అమరావతిలో ఈఎస్ఐ ఆస్పత్రులు తీసుకొస్తాం. అందరూ ఆరోగ్యంగా ఉండాలనేదే మా లక్ష్యం. నేర ప్రవృత్తి వ్యక్తులు రాజకీయాలకు పనికిరారు. వైకాపా అధినేతకు మానసిక సమస్య ఉంది. ఒకసారి అవకాశమిస్తే అందర్నీ మోసం, నాశనం చేశారు. ప్రజావేదికను నిర్మిస్తే.. రెండు గంటల్లో కూల్చేశారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారు. అమరావతిని శ్మశానం అని ప్రచారం చేశారు. పోలవరం పూర్తయి ఉంటే.. రైతులు బంగారం పండించేవారు. నీటి ఎద్దడి ఉండేది కాదు. గొడ్డలి పార్టీకి మద్దతిచ్చేవారు ఒకసారి ఆలోచించుకోండి. బాబాయిని హత్య చేసి గుండెపోటు అన్నారు. మరుసటి రోజు నా చేతిలో కత్తి పెట్టి.. నారాసుర రక్త చరిత్ర అని 'సాక్షి'లో రాశారు. విపక్షంలో ఉండేది వైకాపా కాదు.. గొడ్డలి పార్టీ అని చంద్రబాబు అన్నారు. ఈమేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీ కాదని.. కోడికత్తి, గొడ్డలి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. జగన్‌కు మానసిక సమస్య ఉందని సెటైర్లు గుప్పించారు. ప్రజలు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని నాశనం చేశారని.. అలా చేయడమే ఆయనకు అలవాటుగా మారిందని విమర్శించారు. ఆయన మానసిక పరిస్థితి అందరినీ మోసం చేయడమేనని.. ఆ తర్వాత మాట మార్చడమే పనిగా పెట్టుకున్నారని ఆక్షేపించారు. 2019లో అధికారంలోకి వచ్చిన తొలి సమావేశంలోనే ప్రజావేదికను కూల్చేశారని ధ్వజమెత్తారు. రెండేళ్లు కష్టపడి కడితే.. రెండు గంటల్లోనే దానిని కూల్చేశారని మండిపడ్డారు. అమరావతి రాజధాని కావడంతో స్థానిక రైతుల దశా దిశ మారిపోయిందని చెప్పుకొచ్చారు. విశాఖపట్నం తర్వాత అభివృద్ధి, ఆదాయంలో ముందుండేది కృష్ణా జిల్లా అని పేర్కొన్నారు. కార్మికుల కోసం అత్యాధునిక పనిముట్లతో తొలి దశలో 15 నగరాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను నిర్మిస్తామని ఉద్ఘాటించారు. తొలి దశలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు విజయవంతమైతే.. మిగిలిన ప్రాంతాలకు విస్తరిస్తామని చెప్పుకొచ్చారు. తానూ రైతు కుటుంబం నుంచే వచ్చానని.. వారి కష్టం తనకు తెలుసునని ప్రస్తావించారు. జగన్ హయాంలో ప్రజలు, నేతలు బయట తిరిగే పరిస్థితి లేదని పేర్కొన్నారు.ఏపీలో ప్రజలందరికీ మరో స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన ఘనత ఎన్డీఏదేనని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి సమావేశంలో ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజలనే అడుగుతానని అన్నారు. ఎమ్మెల్యేల పనితీరు సరిగా లేకుంటే.. వారికి మరోసారి సీటు ఇచ్చే ఛాన్స్ ఉండదని స్పష్టం చేశారు. పోలవరం కోసం కష్టపడి తాము 70 శాతానికి పైగా పనులు పూర్తి చేశామని.. అలాంటి ప్రాజెక్టును నాశనం చేసి.. జగన్ హయాంలో ఆ పనులు నిలిపివేశారని సీఎం చంద్రబాబు దుయ్యబట్టారు. అమరావతి ప్రజా రాజధాని.. మన మైథాలజీలో దేవతల రాజధాని అని అభివర్ణించారు. అలాంటి అమరావతిని ఎడారి అని, శ్మశానమని మొత్తం నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్మాణం చేస్తుంటే.. వారు విధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. మళ్లీ అలాంటి విధ్వంసకర పాలన అధికారంలోకి రాకూడదని ప్రజలు గుర్తించాలని అన్నారు. నరకాసుడి వధ కారణంగా మనం దీపావళి చేసుకుంటున్నామని.. దుర్మార్గుడు చనిపోయారని.. సమాజం బాగుపడింది.. అంటే అలాంటి వారిని మళ్లీ సమర్థించకూడదని అర్థమని అన్నారు. ప్రతి ఒక్కరూ మీ గుండె మీద చేయి వేసుకుని ఆలోచన చేయాలని కోరారు. 2019లో జగన్ మోసాలు తెలుసుకోకుండా.. ఓట్లు వేసి 151 సీట్లు ఆయనకు ఇచ్చి గెలిపించారని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. జగన్ హయాంలోని ఐదేళ్లు విధ్వంసకర పాలన చేశారని ఆగ్రహించారు. తాను, మోదీ, పవన్ కల్యాణ్ కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తే 94శాతం సీట్లతో గెలిపించారని తెలిపారు. తాను అభివృద్ధి చేయడం.. ఆ తర్వాత ఎవరో వచ్చి నాశనం చేయడం ఇలా అవసరమా అని ప్రశ్నించారు. ప్రజలంతా ఆలోచన చేసి.. మరోసారి ఎన్డీఏకు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు..

## నేర నియంత్రణలో ఆధునిక టెక్నాలజీ వినియోగం

స్వీకరించారు. అనంతరం పండితులు వేద ఆశీర్వచనాలతో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతల కోసం అహర్నిశలూ శ్రమిస్తానని చెప్పారు. కొత్త టెక్నాలజీని మరింతగా వాడుకుంటూ సమర్థంగా పని చేస్తామన్నారు. నేరాల దర్యాప్తులో తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఉత్తమ పని తీరు కనబరిచారు. మారుతున్న పరిస్థితుల్లాగే నేరాలు జరుగుతున్న విధానం కూడా మారింది. నేరగాళ్లు సైతం కొత్త కొత్త టెక్నాలజీని అనుసరిస్తూ నేరాలు చేస్తున్నారు. ఇది పోలీసులకు సవాలుగా మారింది. ఎన్ని కేసులు పెట్టినా.. డ్రగ్స్ ముఠాలు కూడా విస్తరిస్తున్నాయి. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ పోలీసుబృందం బాగా కృషి చేస్తోంది. శాంతిభద్రతల సమస్య రాకముందే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ చివరి దశకు చేరుకుందని సీవీ ఆనంద్ అన్నారు. ఈ కేసును ప్రస్తుతం సిట్ విచారిస్తోంది. గతంలో హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడే.. ఈ కేసు గురించి నాకు తెలుసు. త్వరలో ఈ కేసును సమీక్షించి తుది ఛార్జిషీట్ ఫైల్ చేస్తామని ఆయన పేర్కొన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర డీజీపీగా నియమించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సీవీ ఆనంద్ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చడం కోసం పూర్తిస్థాయిలో అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ పోలీస్ దేశంలోనే నంబర్ వన్ పోలీస్‌గా గుర్తింపు పొందిందని.. బ్రాండ్ ఇమేజ్ సాధించిందని అన్నారు. శాంతి భద్రతలు కాపాడటం, నేర నియంత్రణ, నేర దర్యాప్తులో తెలంగాణ పోలీసులు సమర్థవంతంగా పని చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

## రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

శ్రమను.. సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక సర్కార్ నడుస్తోంది. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ బాధితులయ్యారు. మంత్రుల జీతాల్లో కోత వేసి ఇస్తామనడానికి వాళ్లు వరద బాధితులా అని అన్నారు. రాష్ట్రంలో 120 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదు. రెండేళ్లు భరించండి.. కేసీఆర్ వచ్చి కార్మికులకు మేలు చేస్తారని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు చేతినిండా పని కల్పించి ఆదుకున్నదని, నగరంలో రోడ్లు, వంతెనల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. కోవిడ్ సమయంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు కార్మికులకు ఉచిత రైళ్లను కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి వల్ల, అసమర్థత వల్ల ఎస్ఎల్‌బీసీ కుప్పకూలిపోయి చనిపోయిన కార్మికులను అప్పగించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా సిగాచీ పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగి 60 మంది సజీవదహనం అయితే పట్టించుకున్న నాథులే లేరని దుయ్యబట్టారు. కోటి రూపాయల నష్ట పరిహారం ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. నగరంలో వలసవచ్చి నివాసమేర్పచుకున్న కార్మికుల ఇళ్లను హైడ్రా పేరిట కూల్చి రోడ్డుపాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు, ఎగవేతలు, పేల్చివేతలు మాత్రమే జరుగుతున్నవని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, ఎన్నికలకు ముందు దాన,వీర, శూర కర్ణ. ఎన్నికల తరువాత కుంబకర్ణ పాత్రను పోషిస్తున్నాడని దుయ్యబట్టారు. కొవిడ్ సమయంలో అందరూ ఇళ్లలో ఉంటే.. తాము రోడ్లు, వంతెనలు పూర్తి చేశామన్నారు. ' తెలంగాణ అంటే ప్రేమ ఉంది కాబట్టే.. లాక్‌డౌన్‌లో రోడ్లు, వంతెనలు నిర్మించాం. లాక్‌డౌన్ సమయంలో రాష్ట్రంలోని కార్మికులు స్వస్థలాలకు బయల్దేరారు. అభివృద్ధి కార్యక్రమాలు ఆగకూడదనే ఉద్దేశంతో లేబర్ క్యాంపులకు వెళ్లి కార్మికులకు దండం పెట్టి.. రోడ్లు నిర్మించాం అన్నారు. దేశ చరిత్రలో ఎన్నడు పెంచనంతగా వాణిజ్య సిలిండర్ల మీద రూ.993 పెంచిన ఘనత కేంద్రంలోని నరేంద్ర మోదీ దేనని కేటీఆర్ విమర్శించారు.

## జూన్2 నాటికి జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం

సంఖ్య, సభ్యత్వానికి అర్హతలు, ఇతర అన్ని అంశాలపై మంత్రిగారు సొసైటీ సభ్యులు అడిగి తెలుసు కున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ మినహా మిగిలిన మూడు సొసైటీలలో సుమారు 2,424 మంది అర్హులైన జర్నలిస్టులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ.. జర్నలిస్టులు అందరూ ఒకేతాటిపై ఉంటే సమస్యల పరిష్కారం సులువు అవుతుందని, అన్ని సొసైటీలు కలిపి ఒకే వేదికపైకి వచ్చి జేఏసీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జర్నలిస్టు సంఘాలలో సభ్యులు కాని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెబుతూ ఎలాంటి విమర్శలకు, అనుమానాల కు తావు లేకుండా ఇళ్ల స్థలాల మంజూరు జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని, ఇప్పుడు కూడా ప్రజా ప్రభుత్వం వచ్చాక 18 ఏళ్లుగా పరిష్కారం కాని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఇళ్ల సమస్యను కొలిక్కి తీసుకువచ్చి రవీంద్ర భారతిలో జర్నలిస్టుల కుటుంబాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూమి అప్పగించినప్పటికీ న్యాయవివాదాల కారణంగా సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని గుర్తు చేశారు. జర్నలిస్ట్ ల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొని జూన్ 2వ తేదీ నాటికి కొలిక్కి తీసుకువస్తామని తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూల దృక్పధంతో ఉన్నారని ఫ్యూచర్ సిటీలో ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్ తో పాటే హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారికి సూచన ప్రాయంగా వెల్లడించి సొసైటీలో ఒక తీర్మానం చేసి ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. 18 సంవత్సరాల క్రితమే ఇంటి స్థలాల కోసం ప్రతిసభ్యుడు రెండు లక్షల రూపాయిల చొప్పున చెల్లించారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఇళ్ల స్థలాల కేటాయింపులో తమ సొసైటీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా సభ్యులు మంత్రిని కోరారు. సమావేశంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ జి. ముకుంద రెడ్డి, సిపీఆర్‌వో మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

### వడగాలులపై హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్

రాష్ట్రంలో పెరుగుతున్న ఎండలు, వడగాలుల నుంచి ప్రజలను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆమేరకు సంబంధిత శాఖలు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది -2026లో ఎండలు , వడగాలులు అధికంగా వీచే అవకాశం ఉందని, జూన్ 15 వరకు కూడా అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని , ఐఎండి హెచ్చరికల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలపై 20 సంబంధిత శాఖలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ, ఇండియన్ మెట్రాలాజికల్ శాఖ కలిసి సమగ్ర తెలంగాణ స్టేట్ హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్ -2026 ను రూపొందించాయని ఈ సందర్బంగా హీట్ వేవ్ యాక్షన్ ఎ÷-లాన్ -2026ను మంత్రిగారు విడుదల చేశారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఈ 45 రోజుల్లో రాష్ట్రంలో గ్రామీణ పట్టణప్రాంతాల్లో ఎక్కడకూడా త్రాగునీటి కొరత రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా మోటార్లు కాలిపోతే 24 గంటల్లో మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాకు ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో డిమాండ్‌కు అనుగుణంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామని రోజుకు 14 గంటలు ఫిల్లింగ్ చేసి 15వేల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. అన్నిశాఖలు ముఖ్యంగా పంచాయితీ రాజ్, మున్సిపల్ ,హెల్త్ సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవడానికి వీలుగా 15 రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదికలను పంపించాలని అధికారులను ఆదేశించారు.

వడగాలుల ప్రభావం సామాన్యప్రజలపై పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అయినా కూడా అనుకోని పరిస్థితులలో ఎవరైనా చనిపోతే మానవతా దృక్పధంతో వ్యవహరించి తక్షణం ఎక్స్ గ్రేషియో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో నల్గొండ మంచిర్యాల సూర్యాపేట పెద్దపిల్లి జగిత్యాల ఖమ్మం వరంగల్ కరీంనగర్ మహబూబాబాద్ జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంటుందని ఈ జిల్లాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు చెరువులు, కుంటల వద్దకు వెళ్లి ఆడుకుంటూ ప్రమాదాలకు గురౌతున్నారని అందువల్ల ఆయా ప్రాంతాలలో ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, పోలీస్ , రెవెన్యూ విభాగాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎండలకు సంబంధించిన సమాచారం, అధిక ఉష్ణోగ్రతల వేళ ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు, కూల్ వార్డుల ఏర్పాటు, ఆసుపత్రులలో్ ÷ర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహణ వంటి అంశాలపై చర్యలు చేపట్టాలని ప్రజా ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని అదేవిధంగా వేడి ప్రదేశాలలో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్దతి అవలంభించేలా పరిశ్రమలకు సూచించాలన్నారు. బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్థనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో అవసరమైన షెల్టర్లు, త్రాగునీరు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ అడ్రస్ సిస్టమ్,ఎల్ ఇ డి స్క్రీన్ల ద్వారా ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థలు, మున్సిపాల్టీలు ముందుజాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

# సంపాదకీయం

## అప్పులు తీర్చడమెలా..అన్న ఆలోచనేదీ?

అప్పులు తీర్చడమెలా..రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమెలా .. అన్న ఆలోచన ప్రభుత్వాలు చేయడం లేదు. కెసిఆర్ చేసిన అప్పుల గురించి ప్రశ్నించినప్పుడు ఆస్తులు సృష్టిస్తున్నామని అనేవారు. ఎపిలో చంద్రబాబుది కూడా అదే పాలసీ. కెసిఆర్ అప్పులు చేసి దివాళా తీసాడని ఆరోపించి, అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి అంతకు మించిన అప్పులు చేస్తున్నారు. చంద్రబాబు కూడా అదే కోవలో ఉన్నారు. జీతాలు, భత్యాలకు డబ్బులు లేవు. ఉచిత పథకాలకు మాత్రం చేతికి ఎముక లేదన్నంతగా దోచిపెడు తున్నారు. ఈ లెక్కన మరో వదందేళ్లయినా అప్పులు తేరవు. వీరు సృష్టించిన ఆస్తులు అప్పులు తీర్చలేవు. ఉన్న భూములను తెగనమ్మేస్తున్నారు. ప్రధానంగా ఖర్చులు తగ్గించుకుని అప్పులు లేకుండా చేసుకునే ప్రణాళికలు రచించాలి. అప్పులు తీర్చడం ప్రథమ కర్తవ్యం కావాలి. ఇందుకోసం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజలు అధికారం అప్పగించింది అప్పులు చేయడానికి కాదని గుర్తించాలి. పాలన పేరుతో రాష్ట్రాలను దివాళా తీయించే అధికారం రేవంత్‌కి, చంద్రబాబుకు లేదు. అలాగే దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్లే ప్రయత్నాలను మోడీ కూడా సమర్థించరాదు. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి నిచ్చెనగా మారగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయరంగాన్ని ఆధునీకరించాలి. రైతులు పండించిన ధాన్యాన్ని సక్రమంగా కొనడం లేదు. దానిని ప్రజలకు చేరవేయడం లేదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. ఉచిత పథకాలు రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా.. అధికారంలో ఉన్నవారు పట్టించుకోక పోవడం వల్లనే రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోయాయి. నెలనెలా వడ్డీలకే వేలకోట్లు తగలేయడం వల్ల ఒక్క అభివృద్ధి పని జరగడం లేదు. రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా కేంద్రం పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పుడు జీతాలు కూడా అప్పులు చేసి ఇవ్వాల్సి వస్తోంది. విపక్షంలో ఉన్నవారు మరిన్ని ఉచిత పథకాల గురించి డిమాండ్ చేస్తున్నారు. ఈ పథకాలు కొంప ముంచుతున్నా ,రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడానికే ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కడం లేదు. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా తీస్తున్నాయి. ఖర్చులు తగ్గించుకోవడం కోసం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలకు ముందు పెన్షన్లు రద్దు చేయాలి. రాజకీయ ప్రాపకం కోసం అందరికీ కేబినేట్ హోదాతో సలహాదారులను నియించుకోవడం పక్కన పెట్టాలి. అలాగే వీరి జీతభత్యాలను కూడా కనీసానికి తగ్గించాలి. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్న వేళ, సలహాదారులకు లక్షల్లో జీతాలు తగలేయడం సరికాదు. ఇందుకోసం ఉన్న భూములను తెగనమ్మడం, లిక్కర్ ధరలు పెంచడం, భూముల రిజస్ట్రేషన్ ధరలు పెంచడం, పరోక్షంగా పన్నులు బాదడం వంటి చర్యలకు ఒడిగడుతున్నారు. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ వంటివన్నీ ఖజానాను దివాళా తీయిస్తున్నాయి. ఇందులో అసలు లబ్దిదారుల కన్నా అనర్హులే ఎక్కువ మంది ఉన్నారు. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం కూడా ముఖ్యమే. తాజాగా తెలంగాణలో మరో ఇద్దరు సలహాదారులను నియమించారు. ఇప్పటికే ఉన్నవారికి తోడు మరో ఇద్దరికి పునరావసం కల్పించాల్సిన అసవరం ఏమొచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నరేండ్లలో 14మంది సలహాదారులుగా నియమితులయ్యారంటే..వారు ఏంచేస్తారని జనం ప్రశ్నించాలి. వీరంతా క్యాబినెట్ హోదా ఉన్నవారే కావడంతో జీతాలు, భత్యాలు సరేసరి. ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్యకు దాదాపు సమానంగా సలహాదారులు ఉన్నారు. వీరంతా లక్షలకు లక్షల జీతాలు, భత్యాలూ అందుకుంటున్నారు. సలహాదారులు రాష్ట్ర ఖజానాకు తీవ్ర ఆర్థికనష్టం కలిగిస్తున్నారని ఎన్నికల ముందు చెప్పిన రేవంత్.. ఇప్పుడు మళ్లీ పలువురిని సలహాదారులుగా నియమించారు. అప్పులు తెచ్చి మరీ సలహాదారులకు జీతభత్యాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసలు ఇంతమంది సలహా దారులను ఎందుకు నియమిస్తున్నారు. వారు ఏం చేస్తున్నారనేది ఎవరికీ అంతుచిక్కడం లేదు. ఉద్యోగ విరమణ పొందిన అధికారులకు పోస్టులు సృష్టించిమరీ ఎందుకు నియమిస్తున్నారన్నది అర్థం కాదు. కెసిఆర్ చేసిన పనినే రేవంత్ కూడా చేస్తున్నారు. సూర్యదేవర ప్రసన్నకుమార్‌ను ఆగమేఘాల పై ఢిల్లీ నుంచి తీసుకొచ్చి బాధ్యతలు అప్పజెప్పారు. తాజాగా విహెచ్‌ను, రిటైర్డ్ డిజిపి శివప్రసాద్ రెడ్డిని సలహాదారులుగా నియమించారు. సలహాదారుల పోస్టులను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ పునరావాసం కోసం వాడుకొంటు న్నది. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. తర్వాత మూడు రోజులకే ఏడుగురు సలహాదారు లను తొలగించారు. 'రాష్ట్ర ఖజానాకు తీవ్ర ఆర్థికనష్టం కలిగించడంలో సలహాదారుల పాత్ర ఉన్నదని ఆనాడు చెప్పారు. జనవరి 20న అంటే అధికారంలోకి వచ్చిన నెలన్నరకు సీఎం తనకు నమ్మకస్తుడైన వేం నరేందర్‌రెడ్డిని ప్రధాన సలహాదారుగా నియమించారు. క్యాబినెట్ హోదా కల్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ష బ్బీర్ అలీకి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓబీసీ శాఖల ప్రధాన సలహాదారుగా, మరో సీనియర్ నేత హర్కర వేణుగోపాల్‌ను ప్రొటోకాల్, ప్రజాసంబంధాల సలహాదారుగా నియమించి క్యాబినెట్ హోదా ఇచ్చారు. పార్లమెంటు ఎన్నికల ముందు బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఏపీ జితేందర్‌రెడ్డిని ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా, బీఆర్ఎస్ నుంచి వచ్చిన పోచారం శ్రీనివాసరెడ్డిని వ్యవసాయ శాఖ సలహాదారుగా, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన కేశవరావును పబ్లిక్ ఎఫైర్స్ సలహాదారుగా నియమించారు. మరో మాజీమంత్రి సుదర్శన్ రెడ్డిని కూడా సలహాదారుగా నియమించారు. వీరంతా ఏం సలహాలు ఇస్తారు. తెలంగాణ గట్టెక్కడానికి ఏం చేస్తారన్నది ప్రశ్న. ఖజానాకు గండిపడుతుంటే కొత్తగా ఖర్చులు చేయడం వల్ల ప్రజలపై భారం పడుతుంది. దీనిని లోచించాలి. ఇలాంటి వారిని ప్రజల నెత్తిన రుద్దడం సరికాదు. ఖర్చులు తగ్గించడానికి అవసరమైతే ఓ కన్సల్టెన్సీని నియమించడం మంచిదేమో.

## లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా, మే 01,(విజన్ ఆంధ్రా); లబ్ధిదారులు, తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా దిలవార్పూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో మౌనిక అనే లబ్ధిదారురాలుకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు పూర్తిచేసిన ఇంటి నిర్మాణ పనుల వివరాలు, అయిన ఖర్చు, ప్రభుత్వ మంజూరు చేసిన నిధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చివరి దశగా మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసుకోవాలన్నారు. హౌసింగ్ అధికారులతో మాట్లాడుతూ, ఇంటి నిర్మాణాలు నాణ్యవంతంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఇప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలని పేర్కొన్నారు. సంబంధిత యాప్ లో ఆయా దశల్లో ఇంటి నిర్మాణాల ఫోటోలు నమోదు చేసి, లబ్ధిదారులకు సకాలంలో డబ్బులు అందే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం అందించే ఆయా పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయో లేవో అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శంకర్, తహసిల్దార్ ఎజాజ్ అహ్మద్, ఎంపీడీవో అరుణ, సర్పంచ్ చైతన్య, హౌసింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

## అర్హులైన వికలాంగులందరికీ వాహనాలు అందజేయాలి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ..



నిజామాబాద్ మే01:( విజన్ ఆంధ్ర) అర్హులైన వికలాంగులందరికీ ప్రభుత్వం ప్రత్యేక వాహనాలు అందజేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. మహిళ శిశు, వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వికలాంగుల ప్రత్యేక వాహనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న బ్యాటరీ వాహనాలకు మోక్షం కలిగిందన్నారు. దరఖాస్తు చేసుకున్న అందరికీ వాహనాలు అందేలా చొరవ చూసుకోవాలన్నారు. తాను సైతం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు కలిసి లేఖను అందజేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కోసం అనేక పథకాలను అందజేస్తుందన్నారు. ప్రత్యేక పరికరాలతో పాటు రెండు లక్షల ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పద్మ, ప్రాజెక్ట్ అధికారి సౌందర్య, కార్పొరేటర్లు స్రవంతి రెడ్డి, మఠం పవన్, బంటు ప్రీతి ప్రవీణ్, న్యాలం సునీత రాజు, మురళి జ్యోతి, శశాంక్, నాయకులు పవన్ ముందడ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చైల్డ్ సేఫ్టీపై మూడు అవగాహన కార్యక్రమాలు




నిజామాబాద్ మే01(విజన్ ఆంధ్ర ): నిజామాబాదు పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్., గారి ఆదేశానుసారంగా, నిజామాబాద్ భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా చైల్డ్ సేఫ్టీ అంశంపై మూడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమాలు మాక్లూర్ మండలంలోని మెట్టు, మాధాపూర్, వేణు కిసాన్ నగర్ గ్రామాలలో మహిళలు మరియు స్వయం సహాయక సంఘాల (SHG) సభ్యులతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, భరోసా కో-ఆర్డినేటర్ రోజా, భరోసా WSI పుష్పావతి, భరోసా సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళల భద్రత, బాలల రక్షణ, లింగ సమానత్వం, పితృస్వామ్యం, జెండర్ బైయాస్, సైబర్ నేరాల నివారణ, బాల్య వివాహాల నిర్మూలన, కార్యాలయాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (POSH Act), అలాగే భరోసా సెంటర్ అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. అలాగే కమ్యూనిటీ లీడర్‌షిప్ అంశాలపై కూడా అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధి, మహిళా సాధికారత, బాలల రక్షణ, సామాజిక సమస్యల పరిష్కారంలో స్థానిక నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. గ్రామ సర్పంచ్‌లు, సంఘ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు సమాజంలో సానుకూల మార్పులకు ముందుండాలని సూచించారు. అదనంగా T`Safe App, Cyber Crime, Stand With Her కార్యక్రమాలపై కూడా అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో ౧-ఘుటవ App వినియోగం, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా నేరాలపై జాగ్రత్తలు, మహిళల భద్రతకు సంబంధించిన చట్టపరమైన సహాయం, మహిళలపై వేధింపులను ఎదుర్కొనేందుకు ఁఘఅఄ ఔఌఫ్ర ఎవతీ కార్యక్రమం ద్వారా అందుబాటులో ఉన్న సహాయ సేవలను వివరించారు. మహిళలు, బాలికలు తమ హక్కులపై అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని, పితృస్వామ్య భావనలు మరియు జెండర్ వివక్షను గుర్తించి ఎదుర్కోవాలని, సైబర్ మోసాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, బాల్య వివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

## మేడే స్ఫూర్తితో 4 కార్మిక కోడ్‌ల రద్దుకై ఉద్యమించాలి

### కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు. కొరిమి రాజ్ కుమార్



భూపాలపల్లి జిల్లా 01 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర న్యూస్ ): భూపాలపల్లి లో ఘనంగా మేడే వేడుకలు, భారీ ర్యాలీ ప్రదర్శన కార్మికులకు నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్ లకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో ఉద్యమించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని 141 వ మేడే వేడుకలు బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో అరుణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజ్ సతీష్, ఎస్ఎఫ్ఐ ,ఏఐ వై ఎఫ్ జెండాలను సోతుకు ప్రవీణ్ కుమార్ అరుణ పతాకాలను ఎగురవేసి ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. అనంతరం కొమరయ్య భవన్ నుండి అంబేద్కర్ సెంటర్ గణేష్ చౌక్ నుండి బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ లో అమరవీరుల స్తూపం వద్ద ఏర్పాటుచేసిన అరుణ పథకాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గురిజేపల్లి సుధాకర్ రెడ్డి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కా ర్పోరేట్ శక్తులకు దేశ సంపదను కట్టబెట్టడానికి కోసం ఎన్నో సంవత్సరాలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులను కాలరాసిందని మండిపడ్డారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం కార్మిక కోడ్లను రద్దు చేయాలని, రద్దు చేసేంతవరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు ఉ ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ 24 వ వార్డు కౌన్సిలర్ వేముల జ్యోతి,ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ్ చందర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు సుధాకర్ రెడ్డి, ఆసిఫ్ పాషా, జి శ్రీనివాస్, బ్రాంచ్ కమిటీ నాయకులు నూకల చంద్రమౌళి, తాళ్ల పోశం, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్, పొన్నగంటి లావణ్య, గోలి లావణ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పాత తరం పద్ధతులకు నాంది పలుకుతున్న నూతన మఠాధిపతి హర్షం వ్యక్తం చేస్తున్న కందిమల్లాయపల్లె పుర ప్రజలు



బి మఠం, మే 01 (విజన్ ఆంధ్ర) కందిమల్లాయపల్లె లోని ప్రస్తుత బ్రహ్మంగారిమఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి పూర్వపు ఆచారాలను తిరిగి పునరుద్ధరించడం పై గ్రామంలో హర్షాతి రేకాలు వ్యక్తవుతున్నాయి.పూర్వము గ్రామంలోని గ్రామస్తులను మఠాల,యాజమాన్యాలు,మఠంలో ఏ కార్యక్రమం నిర్వహించిన కూడా ఎంతో భక్తిశ్రద్ధ లతో,ఎంతో గౌరవ పూర్వకంగా ఆనాడు పాతూరు,కొత్తూరు గ్రామస్తులను పిలిపించుకొని మాట్లాడే వారని ఎందుకంటే ఆనాడు జమ్మలమడుగు దగ్గర గల నొస్సం గ్రామానికి వెళ్లి నొస్సం వంశస్తు లను బ్రహ్మంగారిమఠం కు ఇక్కడికి తీసుకువచ్చి వారితో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జీవ సమాధి వద్ద పూజ పునస్కారాలు చేసుకోమని చెప్పినట్లు పెద్దలు చెప్పేవారనీ వారికి గ్రామం నుంచి బత్యం పంపించేవారని పెద్దలు చెప్పేవారు.అలా వారు ఇక్కడికి రావడం వల్ల గ్రామస్తులపై ఎంతో ప్రేమాభిమానాలు చూపించే వారని సమాచారం.అయితే ఇది కాలాను కూలంగా మార్పు చెంది చివరికి బ్రహ్మంగారి మఠం యాజమాన్యాలల్లో కూడా మార్పు రావడం జరిగింది. ఇందులో రాజకీయ ప్రమేయం కూడా బాగా పెరిగి పరిస్థితి వేరే స్థాయికి వెళ్ళింది.దీంతో కొన్ని సంవత్సరాలుగా మఠానికి గ్రామస్తులకు సంబంధాలు పెద్దగా ఉండేవి కాదు.కేవలం మఠం యాజమాన్యానికి వత్తాసు పలికే వారికి మాత్రమే గతంలో అక్కడ స్థానం ఉండేది.ఏదైనా తప్పును తప్పుగా చెప్పేవాళ్లను అప్పటి మఠం యాజమాన్యం దూరంగా పెట్టింది.కేవలం వారికి వత్తాసు పలుకుతూ, తా అంటే తందానా అనేవాళ్లు అయితేనే వారి దగ్గర చెల్లుబాటు అయ్యే పరిస్థితి ఏర్పడింది.చివరికి నూతన మఠాధిపతిగా వీరధర్మజ వెంకటాద్రి స్వామి రాకతో నూతన వరవడికి ఇప్పుడిప్పుడే నాంది పలుకుతున్నారు. ఉదాహరణకు గతంలో బ్రహ్మరథానికి రథోత్సవం సందర్భంగా సక్రమంగా పూలను కూడా అలంకరించేవారు కాదు. అలాంటిది ఇప్పుడు నూతన మఠాధిపతి రాకతో 2026 ఈ ఏడాది బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవానికి రంగురంగుల పూలతో అలంకరించడంతో స్థానిక ప్రజలు ,భక్తులు కూడా పరవశించి పోయారు.అలాగే ఆరాధన మహోత్సవాలలో చివరి రోజైన మహా ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో నూతన మఠాధిపతి నూతన వరవడిని, కొనసాగిస్తూ పూర్వపు పద్ధతులను పాటించడంపై కంది మల్లాయపల్లె పుర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాతూరు,కొత్తూరు,అమ్మవారి శాల దేవస్థానానికి వీరబ్రహ్మేంద్ర స్వామి మహా నైవేద్యాన్ని ప్రస్తుత మఠాధిపతుల ఆదేశాలతో పంపించడం జరిగింది.ఇలా పాత పద్ధతులను పూర్వపు ఆచారాలను మళ్లీ మొదలవడంపై గ్రామస్తులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పీఠాధిపతికి జేజేలు పలుకుతున్నారు.గతంలో బ్రహ్మంగారి మఠం లో జరుగు అక్రమాలను ప్రస్తుత పీఠాధిపతి ఒక్కొక్కటిగా ఛేదించి వెలికితీస్తూ నిజాయితీగల మఠాధిపతిగా పేరు గాంచాలని కందిమల్లాయపల్లి పుర ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో బాల భరోసా కార్యక్రమం



నిజామాబాద్ మే 01 ( విజన్ ఆంధ్ర ): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికా లో భాగముగా బాల భరోసా కార్యక్రమాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఏడవ అంతస్తు కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య శాఖా అధికారిణి రాజశ్రీ ,జిలా సంక్షేమాధికారిణి పద్మ ,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగ మోహన్ రావు పాల్గొని మాట్లాడుతూ పిల్లలలో (0-5 సంవత్సరాలు) అభివృద్ధిలో జాప్యాలు, నాడీ సంబంధిత అభివృద్ధి సమస్యలు మరియు శారీరక వైకల్యాలను ముందుగానే గుర్తించడానికి ఉద్దేశించిన బాల భరోసా పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ,ఈ కార్యక్రమశీ విజయవంతం కావడానికి మహిళా శిశు సంక్షేమ శాఖా ,ఆరోగ్య శాఖా సమన్వయము తో పనిచేయాలని తెలిపారు. అభివృద్ధిలో జాప్యాలు, నాడీ సంబంధిత అభివృద్ధి సమస్యలు మరియు శారీరక వైకల్యాలను ఉన్న పిల్లలకు చికిత్స అందించడానికి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి పూర్తి సహకారం ఉంటుందని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగ మోహన్ రావు అన్నారు. డిస్ట్రిక్ట్ ఇమ్యు నై జేషన్ ఆఫీసర్ డా అశోక్ మాట్లాడుతూ మే నెలలో సెలవులు ఉన్నాయి కావున తీఎంఎ టీం లు స్క్రీనింగ్ చేయడానికి అంగన్వాడీ టీచర్ లు అందరూ సహకరించాలని కోరరు. ఈ స్క్రీనింగ్ లో భాగంగా ఏదైనా సమస్య తో గుర్తించబడిన పిల్లలకు జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని 4వ అంతస్తు లో ఉన్నటువంటి జిల్లా ఎర్లీ ఇంటర్వెన్షన్ కేంద్రంలో స్పీచ్ మరియు పిజియో థెరపీలు మరియు చికిత్సలు ఉచితంగా అందించబడును. అలాగే నవజాత శిశువు నుండి 18 సంవత్సరాల వయస్సుగల పిల్లలందరికీ రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం లో భాగంగా మొబైల్ హెల్త్ టీమ్స్ ద్వారా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ పాటశాలలో ఉచితంగా హెల్త్ స్క్రీనింగ్ చేయించి ఏవైనా సమస్యలు ఉన్న విద్యార్థులకు ఎర్లీ ఇంటర్వెన్షన్ కేంద్రం లో పుట్టుకతో వచ్చే లోపలకు, దంత సమస్యలకు, అనీమియా, మరియు పోషకాహార లోపలకు, గుండె సంబంధిత వ్యాధులు, చిన్నారుల్లో అన్ని రకాల శస్త్ర చికిత్సలకు, దంత సమస్యలకు, కంటి సమస్యలకు, చర్మ వ్యాధులకు, తదితర వ్యాధులకు చికిత్సలు చేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.అశోక్ ,సి డి పి వో లు,సూపర్ వైజర్ లు , మెడికల్ హెల్త్ టీం డాక్టర్ లు, ఆర్ బి ఎస్ కే సిబ్బంధి , లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అసంపూర్తి పనులకు రూ. 3 కోట్ల నిధులు : జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### రాంపూర్ గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే పాయల శంకర్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 01 , (విజన్ ఆంధ్ర) ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా భోరాజ్ మండలం రాంపూర్ (టి) గ్రామంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, స్థానిక శాసనసభ్యులు పాయల శంకర్ ముఖ్య అతిథులుగా హాజరై, అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన విన్నపాలను పరిశీలించి, ప్రభుత్వ ఆదేశాల మేరకు పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. రాంపూర్ గ్రామంలోని 82 ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే సుమారు 80 లక్షల రూపాయలు ఖర్చు చేశామని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయడానికి మరో 3 కోట్ల రూపాయల నిధులు అవసరమని, దీనిపై ప్రభుత్వానికి నివేదికలు పంపామని వివరించారు. నిధులు మంజూరైన వెంటనే నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తామని, దీనివల్ల వారు మిగిలిన పనులను పూర్తి చేసుకుని త్వరలోనే గృహ ప్రవేశాలు చేయడానికి వీలవుతుందని భరోసా ఇచ్చారు. పట్టాల పంపిణీతో లబ్ధిదారులకు వారి ఆస్తిపై పూర్తి చట్టబద్ధమైన హక్కు లభించిందని వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాంపూర్ గ్రామాన్ని జిల్లాలోనే ఒక ఆదర్శవంతమైన పంచాయతీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ప్రకటించారు. ఇళ్ల నిర్మాణంలో ఎదురైన సాంకేతిక ఇబ్బందులను తాను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లానని, ప్రభుత్వం నుండి సానుకూల హామీ లభించిందని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ సంకల్పమని పునరుద్ఘాటించారు. జిల్లా అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, హౌసింగ్ నోడల్ అధికారి శంకర్, పంచాయతీ రాజ్ ఈఈ శివరాం, తహసిల్దార్ రాజేశ్వరి, సర్పంచ్ వెంకటమ్మ, లబ్ధిదారులు, గ్రామస్తులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్బన్ ఎమ్మెల్యే ముందస్తు ఆస్తిపన్ను చెల్లింపు



నిజామాబాద్ మే01 ( విజన్ ఆంధ్ర): ఆస్తిపన్ను పై ప్రభుత్వం కల్పించిన 5 శాతం రాయితీ రిబేట్ ను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త సద్వినియోగం చేసుకున్నారు. 2026–27 సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను గురువారం రాత్రి ముందస్తుగా చెల్లించారు. ఇంటి పన్నుతో పాటు వ్యాపార సంస్థలకు సంబంధించిన పన్ను మొత్తం రూ. 11.75 లక్షలు చెల్లించారు. మున్సిపల్ శాఖ కల్పిస్తున్న అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# దత్తత హెల్ప్ డెస్క్ ప్రారంభించిన జిల్లా అడిషనల్ కలెక్టర్



నిజామాబాద్ మే01:( విజన్ ఆంధ్ర ): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక బాలల భద్రత డ్రగ్స్ రహిత తెలంగాణ వరసలో భాగంగా ఈరోజు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో( ఐడిఓసి) దత్తత సహాయ కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పోర్టల్ ద్వారా పిల్లల అడాప్షన్ ప్రక్రియ ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని అక్రమ దత్తత తీసుకున్న వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కలెక్టరేట్ ప్రాంగణంలో వచ్చే ప్రజలకు హెల్ప్ డెస్క్ ద్వారా దత్తత ప్రక్రియను కావాల్సిన పత్రాలను మరియు ప్రభుత్వ మార్గదర్శకాలను అందజేయాలని సూచించారు అనంతరం హైదరాబాద్ వాస్తవ్యులైనటువంటి దంపతులకు అబ్బాయిని దత్తత ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేష్,జిల్లా బాలల పరిరక్షణ అధికారి చైతన్యకుమార్ కార్యాలయం సిబ్బంది అనిత అనిల్ ముజాహిద్ స్రవంతి గణేష్ పాల్గొన్నారు.

## మే డే సందర్భంగా కార్మికుల సంక్షేమంపై ఎమ్మెల్యే పాయల శంకర్ సూచనలు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి ,మే 01 ,( విజన్ ఆంధ్ర) మే డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ పాల్గొని కార్మికుల సేవలను కొనియాడారు. దేశ అభివృద్ధికి కార్మికుల శ్రమే ప్రధాన బలం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కార్మిక శాఖ అధికారులు కార్మికులకు సంబంధిత చట్టాలు, హక్కులు మరియు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా అసంఘటిత రంగ కార్మికులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరం గృహ నిర్మాణ పథకాలలో కనీసం 10 శాతం ఇళ్లను కార్మికులకు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని ఎమ్మెల్యే కోరారు. సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రతి అర్హుడికి చేరవేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## బాల భరోసా కార్యక్రమం ద్వారా చిన్నారుల అనారోగ్య సమస్యలకు పరిష్కారం

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా, మే 01,(విజన్ ఆంధ్రా);శారీరక ఎదుగుదల ఉన్న చిన్నారుల అనారోగ్య సమస్యల పరిష్కారం కోసం బాల భరోసా కార్యక్రమం ఎంతో మేలు చేస్తుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో, "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బాల భరోసా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎదుగుదల నెమ్మదిగా ఉన్న చిన్నారుల ఆరోగ్య ఉన్నతికి బాల భరోసా కార్యక్రమం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ బాల భరోసా కార్యక్రమంలో భాగంగా అంగన్వాడిలలో చేరిన విద్యార్థుల్లో ఎదుగుదల లోపాలు గుర్తించిన వారిని బాల భరోసా కేంద్రాల్లో చేర్పించడం జరుగుతుందని చెప్పారు. ఇక్కడ వారికి అవసరమైన ప్రత్యేక వైద్య సేవలు అందించడం ద్వారా వారికి స్వాంతన కలుగుతుందన్నారు. అలాగే, ఒకవేళ ప్రత్యేక ఉత్తమ వైద్య సేవలు అవసరమైతే వారికి, పై ఆసుపత్రులలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. చిన్నారుల్లో అనారోగ్య సమస్యలు, ఎదుగుదల లోపాలు తొందరగా గుర్తించగలిగితే త్వరితగతిన ఆరోగ్యవంతులుగా అవ్వగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, సంక్షేమ అధికారి వినూత్న, ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఆర్ఎంఓ రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఫౌండేషన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, మే 01 :(విజన్ ఆంధ్ర )తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచితంగా అందిస్తున్న ఫౌండేషన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాందేవ్ వాడ లో గల షెడ్యూల్డు కులాల వసతి గృహంలో ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఫౌండేషన్ కోర్సును కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం ప్రారంభించారు. ఇప్పటివరకు 10 బ్యాచ్ లలో 800 మందికి శిక్షణ అందించగా, వారిలో 199 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని ఎస్సీ స్టడీ సర్కిల్ నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం 11వ బ్యాచ్ లో 93 మంది ఫౌండేషన్ కోర్సులో చేరారని, వీరికి ఐదు నెలల పాటు ఉచిత భోజన వసతి సదుపాయాలతో నాణ్యమైన శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలు, బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. వారి విద్యాభివృద్ధికి కూడా ఎనలేని ప్రాధాన్యతనిస్తూ, పోటీ పరీక్షలలో ప్రతిభను కనబర్చి ఉద్యోగ అవకాశాలు పొందేలా స్టడీ సర్కిల్స్ ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలు సమకూరుస్తూ ఉచితంగా శిక్షణ అందిస్తోందని అన్నారు. ఈ అవకాశాన్ని సరైన విధంగా వినియోగించుకుంటే, ఆశించిన విధంగా ప్రభుత్వ కొలువు దక్కించుకోవచ్చని, భవిష్యత్తు ఎంతో బాగుంటుందని హితవు పలికారు. సమయాన్ని వృధా చేయకుండా, గట్టి సంకల్పంతో కృషి చేయాలని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు చేసుకుంటూ ఏకాగ్రతతో కష్టపడి చదవాలని కర్తవ్యాన్ని బోధించారు. ఆంగ్లంలో నైపుణ్యాన్ని మెరుగుపర్చుకోవాలని సూచించారు. వివిధ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు



విడుదల కాకముందు నుండే పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని మార్గనిర్దేశం చేశారు. అంతకుముందు కలెక్టర్ వసతి గృహంలోని గదులు, కిచెన్ తదితర వాటిని సందర్శించి భోజన, వసతి సదుపాయాలు పరిశీలించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థుల కోసం పోటీ పరీక్షలకు ఉపయోగపడే అన్ని రకాల బుక్స్ అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి రజిత, సహాయ అధికారి రాజ గంగారాం, స్టడీ సర్కిల్ డైరెక్టర్ దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ ఆసుపత్రిలో 'లీగల్ అడాప్షన్ హెల్ప్ డెస్క్', 'శిశు సంరక్షణ ఊయల'ను ప్రారంభించిన- జిల్లా కలెక్టర్ రాజర్షిషా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 01 , (విజన్ ఆంధ్ర) మానసిక దివ్యాంగ బాలలకు వైద్య నిపుణుల ద్వారా ప్రత్యేక హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రిమ్స్ ఆసుపత్రిలోని డైస్ సెంటర్లో 'బాల భరోసా' కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గుర్తించిన 0–5 ఏళ్ల లోపు వయస్సు కలిగిన సుమారు 40 మంది శారీరక, మానసిక దివ్యాంగ బాలలకు వైద్య నిపుణులు ప్రత్యేక హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షల అనంతరం చికిత్స అవసరమైన పిల్లలకు తగిన వైద్య సేవలు అందించడమే కాకుండా, ఇక్కడ వీలుపడని కేసులను మెరుగైన వైద్యం కోసం ఉన్నత స్థాయి కేంద్రాలకు రిఫర్ చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం రిమ్స్ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన 'లీగల్ అడాప్షన్ హెల్ప్ డెస్క్', 'శిశు సంరక్షణ ఊయల'ను కలెక్టర్ ప్రారంభించి కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల దత్తత ప్రక్రియ పూర్తిగా చట్టబద్ధంగా ఉండాలని, సంతానం లేని దంపతులు దత్తత తీసుకోవాలనుకుంటే ఈ హెల్ప్ డెస్క్ ద్వారా అవసరమైన పూర్తి సమాచారాన్ని, మార్గదర్శకాలను పొందవచ్చని సూచించారు. నిబంధనల ప్రకారం సురక్షితంగా పిల్లలను దత్తత తీసుకునేలా తల్లిదండ్రులకు ఈ కేంద్రం ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. పిల్లల ప్రాణరక్షణ కోసం ఏర్పాటు చేసిన 'ఊయల' ప్రాధాన్యతను వివరిస్తూ, ఏదైనా కారణం చేత తల్లిదండ్రులు పిల్లలను పెంచలేని స్థితిలో ఉంటే వారిని బయట ఎక్కడైనా పారవేయడం లేదా ప్రమాదకర పరిస్థితుల్లో వదిలివేయడం వంటివి చేయవద్దని కోరారు. అటువంటి పిల్లలను ఈ సురక్షిత ఊయలలో వదిలి వెళ్లవచ్చని, తద్వారా ప్రభుత్వం వారిని సంరక్షించి మంచి భవిష్యత్తును కల్పిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా శిశు సంక్షేమ అధికారి మిల్కా, డిహెచ్ఓ నరేందర్ రాథోడ్, డిసిపిఓ రాజేంద్రప్రసాద్, ఆర్బిఎస్కె వైద్యులు రాధిక, ఆనంద్, అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, సఖి కేంద్రం, చైల్డ్ హెల్ప్లైన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష అభ్యర్థులు నిబంధనలు పాటించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 01 ,( విజన్ ఆంధ్ర) ఈ నెల మే 3వ తేదీన నిర్వహించనున్న నీట్ యూజీ– 2026 పరీక్షకు నిషేధిత వస్తువులను అనుమతించడం జరగదని సంబంధించి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 7 పరీక్షా కేంద్రాల్లో సుమారు 1700 మంది అభ్యర్థులు హాజరవుతున్న నేపథ్యంలో, పరీక్షను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. విద్యార్థులు ఎన్.టి.ఎ నిబంధనల మేరకు నిషేధిత వస్తువుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, నిబంధనల ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, బ్లూటూత్, ఇయర్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలతో పాటు ఎలాంటి స్టేషనరీ వస్తువులను (పెన్ డ్రైవ్లు, కాలిక్యులేటర్లు, ప్యాడ్లు) అనుమతించబోమని స్పష్టం చేశారు. అలాగే వాలెట్లు, హ్యాండ్ బ్యాగులు, బెల్టులు, టోపీలు, చేతి గడియారాలు, లోహపు ఆభరణాలను అభ్యర్థులు ధరించకూడదని సూచించారు. కేవలం పారదర్శకమైన నీటి సీసాను మాత్రమే అనుమతిస్తామని, ఆహార పదార్థాలకు అనుమతి లేదని సూచించారు. అభ్యర్థులు తమ వెంట తెచ్చుకునే వస్తువుల పట్ల కేంద్రాల నిర్వాహకులు



ఎలాంటి బాధ్యత తీసుకోరని, కావున కేంద్రాల వద్ద నిషేధించిన వస్తువులను ఇంటి వద్దే వదిలి రావాలని సూచించారు. ఎవరైనా అభ్యర్థి నిబంధనలకు విరుద్ధంగా వస్తువులతో పట్టుబడితే, వారిని పరీక్షకు అనర్హులుగా ప్రకటించడమే కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

# ఆదిలాబాద్‌లో ఘనంగా మే డే వేడుకలు

## కార్మికులు తమ హక్కులతో పాటు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 01, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో శుక్రవారం స్థానిక ద్వారకానగర్ లోని మేస్త్రి సంఘ భవనంలో మే డే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయల శంకర్ తో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కార్మికులు తమ హక్కులతో పాటు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ కార్మికుల సమస్యల పరిష్కారానికి సిద్ధంగా ఉంటుందని, ముఖ్యంగా భవన నిర్మాణ, అసంఘటిత రంగ కార్మికుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. రక్తాన్ని చెమటగా మార్చి దేశాభివృద్ధికి తోడ్పడుతున్న ప్రతి కార్మికునికి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో కార్మికులు ఎదుర్కొన్న సమస్యలను



ప్రస్తావిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ముఖ్యంగా కార్మికులకు రావాల్సిన ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని, ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే వారి కుటుంబాలను ఆదుకునేందుకు బీమా సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. అనంతరం కార్మికులకు శిక్షణ అందిస్తున్న పలువురు సిబ్బందికి ప్రశంసా పత్రం, మెమెంటోను కలెక్టర్, ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి గంగారాం, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రాజేశ్వరి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చందన్ కుమార్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అరుగుల అశోక్, ఐటిఐ ఏ.టి. ఓ ఆర్.శ్రీనివాస్, మేస్త్రీ సంఘం నాయకులు బండారి పోశన్న, సామల సత్యనారాయణ, రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, మేస్త్రిలు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కుంటపల్లి లో హనుమాన్ విగ్రహ ప్రతిష్ట

## హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్..



భూపాలపల్లి జిల్లా 01 మే (విజన్ ఆంధ్ర): ఈరోజు శుక్రవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకుంటపల్లి లో హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని పూజలు చేశారు. అంతకు ముందు హనుమాన్ దేవాలయం నిర్వాహకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను,భక్తి భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. దేవాలయాలు సమాజానికి శాంతి కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. అలాగే గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని దేవాలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ గారు, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ , ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన జాయింట్ కలెక్టర్ ను సన్మానించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల మే 01 (విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా జాయింట్ కలెక్టర్ గా విధులు నిర్వహించిన లక్ష్మీనారాయణ పదవి విరమణ పొందడం జరిగినది. ఎమ్మెల్యే ప్రత్యేకంగా పదవి విరమణ కార్యక్రమానికి హాజరై పదవీవిరమణ శుభాకాంక్షలు తెలిపినారు. కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవి వివరణ పొందిన వి. లక్ష్మి నారాయణ ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్మీనారాయణ తో నా పరిచయం గత 20 సంవత్సరాలుగా ఉందని, నేనేన్నాడు ఇటువంటి ఉద్యోగ దక్షత ఉన్న అధికారిని చూడలేదని అన్నారు.ప్రతి విషయం పట్ల స్పష్టమైన అవగాహనా సమస్య వివరించే సరళి అద్భుతమైనది.ఇటువంటి అధికారి మన జిల్లాకు రావడం మన అదృష్టం అని అన్నారు.ఎటువంటి పనినైనా చక్కచక్యంగా పూర్తిచేయడం లక్ష్మి నారాయణ ప్రత్యేక నైపుణ్యం, ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ సర్వసాధారణ మైనది అని అన్నారు. వారు శేష జీవితం వారి కుటుంబ సభ్యులతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో గడపాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని కోరుకోవడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్ మాలతి రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు



చిన్న శంకరంపేట (విజన్ ఆంధ్ర )01:మండలం పరిధిలోని పలు గ్రామాల్లో తాసిల్దార్ మాలతి కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని దళారుల చేతిలో మోసపోవద్దని ప్రభుత్వం కొనుగోలు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ఇలాంటి లోటు పోట్లు లేకుండా తగు చర్యలు తీసుకుంటానని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ వినయ్ కుమార్ ఆకుల సంతోష నవీన్ కుమార్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఐకెపిసిసి శేఖర్ కొంగరి లక్ష్మీ నరసమ్మ , రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పెట్రోల్ బంక్ లో పెట్రోల్ కాలి గ్రామాల్లో పెట్రోల్ అమ్మకాలు జోరు వాహనదారులకు తప్పని తిప్పలు



చిన్న శంకరంపేట(విజన్ ఆంధ్ర )01:మండల కేంద్రంలో రెండు పెట్రోల్ బంకులు ఉన్నాయి శంకరంపేట్ టౌన్ లో ఒకటి మరొకటి గవలపల్లి గ్రామంలో ఉన్నది గత నాలుగు రోజుల నుండి పెట్రోల్ బంకులు పెట్రోల్ నో బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది అత్యవసరంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్న సమయంలో గ్రామాల్లో బ్లాక్లో కొనాల్సిన అవసరం ఏర్పడింది 110 రూపాయలు పెట్రోల్ ధర ఉంటే కొన్నిచోట్ల 130 140 150 రూపాయలకు డిమాండ్ పెడుతున్నారు గమ్యం చేరాలంటే తప్పనిసరిగా పెట్రోల్ అవసరం ఇబ్బందులు పడుతూ 150 రూపాయల పెట్రోల్‌కి కొనడం జరుగుతుంది జిల్లా మండల అధికారులు పెట్రోల్ బంకు యాజమాన్యంతో మాట్లాడి పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ అందుబాటు లో ఉండే విధంగా చూడాలని వాహనదారులు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు

# నడ్డి విరుస్తున్న గుంతలు

## అధికారుల స్పందన కరువు



విజన్ ఆంధ్ర(01) మేడ్చల్: దూలపల్లి నుంచి షాపూర్ కి వెళ్లే రహదారి, నిత్యం పరి శ్రమలకు ప్రధాన దారి వాహన దారుల నడ్డి విరుస్తున్నాయి, పారిశ్రామిక ప్రాంతం నిత్యం జన సందోహ దూలపల్లి గ్రామంలో రహదారి పరిస్థితి రోజు రోజుకి అధ్వానంగా తయారవు తుంది, గత కొన్ని నెలలుగా ఈరోడ్డుపై పడ్డ భారీ గుంతల వల్ల వాహన దారుల ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి పరిస్థితి ఏర్పడుతుంది, భారీ వాహనాలు, ద్విచక్ర వాహనాల వేగంతగ్గి, కిలో మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచి మెల్లగా కదల వలసిన పరిస్థితితో, పాఠశాలలకు, కొలువులకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు, తరచూ ప్రమాదాలు జరుగుతు చిన్న వాన పడ్డ గుంతల్లో నిలిచిన నీరు ఆరోగ్య సమస్యలు తెస్తున్నాయి అని నిత్యం తిరిగే వాహన దారులు వాపోతున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, వెంటనే ఈదారికి శాశ్వత మర మ్మత్తులు చేపట్టేలా చూడాలని స్థానికులు పాలకులను, సంబంధిత అధికారులకు విన్నపిస్తున్నారు

# ఉత్తమ ఫలితాలు సాధించిన త్రివేణి విద్యార్థులకు అభినందనలు తెలిపిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ



శేరిలింగంపల్లి. మే 1 ( విజన్ ఆంధ్ర): శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మదీనాగూడ త్రివేణి విద్యాసంస్థలోని పదో తరగతి విద్యార్థులు మనస్విని 585, హర్షిత 585, పూజిత 584, ఆదిత్య సాయి 583 మరియు 17 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 550 పైగా మార్కులతో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులు ఈరోజు, శేర్లింగంపల్లి శాసనసభ్యులు, గాంధీ అభినందించారు ప్రతి విద్యార్థిని విద్యార్థులకు శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు త్రివేణి స్కూల్ యాజమాన్యం డాక్టర్ వీరేంద్ర చౌదరి విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దుతారని వారి కమిట్మెంట్ కి నిదర్శనం ఈ ఫలితాలని. ఈ కార్యక్రమంలో సిఆర్ఓ సాయి నరసింహ రావు ప్రిన్సిపల్ లక్ష్మీ ప్రసన్న , హాస్టల్ ప్రిన్సిపాల్ జగదీశ్వర్ రావు, ఏసిఆర్ఓ నరేష్ , నాగరాజు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అతివలకు రక్షణగా "షీ టీం".

**ప్రతిరోజు ఆకతాయిల కై హాట్స్పాట్ లలో ఆకస్మిక తనిఖీలు**

**నెలలో 5 బాల్యవివాహాల నిలిపివేత.**

**పాఠశాల, కళాశాల విద్యార్థినిలకు సైబర్ క్రైమ్, మహిళల వేధింపులపై 64 ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు.**

**మహిళలు ఎలాంటి అత్యవసర పరిస్థితిలోనైనా డయల్ 100 లేదా 8712659953 నెంబర్ కి సంప్రదించవచ్చు.**

**నెలరోజులలో 40 ఈ పెట్టి, 3 ఎఫ్ఐఆర్ కేసులు నమోదు**

**జిల్లా వ్యాప్తంగా 50 ఆకతాయిలకు కౌన్సిలింగ్**

**"షీ టీం" నెలరోజుల నివేదిక విడుదల.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 01 , (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అతివలకు అండగా ఆదిలాబాద్ షీ టీం బృందం 24 గంటలు సేవలందిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. శుక్రవారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నందు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆదిలాబాద్ షీ టీం బృందం చే నిర్వహించబడుతున్న నెలరోజుల నెలవారి నివేదికను విడుదల చేశారు. గత నెలలో జిల్లా వ్యాప్తంగా ఆదిలాబాద్ షీ టీం బృందానికి 59 ఫిర్యాదులు అందడం జరిగింది, షీ టీం ద్వారా 50 సందర్భాలలో కౌన్సిలింగ్ కార్యక్రమాల ద్వారా మహిళలకు సేవలు అందించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా "పోలీసు అక్క" అనే కార్యక్రమంలో ద్వారా పాఠశాలల్లో, కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు బాల్య వివాహాలు మరియు సైబర్ క్రైమ్ ద్వారా మోసపోతున్న సంఘటనలపై వివరించారు. జిల్లా వ్యాప్తంగా 130 హాట్స్పాట్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ మహిళల వేధింపులను అరికట్టడానికి తమ వంతు పాత్ర ను ఆదిలాబాద్ షీ టీమ్ బృందం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హాట్స్పాట్ లో తనిఖీ సందర్భంగా 55 రెడ్ హ్యాండెడ్ వ్యక్తులను పట్టుకొని కౌన్సెలింగ్ ద్వారా, 40 ఈ పెట్టి కేసుల ద్వారా అరికట్టడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో షీ టీం పై నమ్మకంతో "పోలీసు అక్కా" అనే కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థినిలు, బాధితులు స్వయంగా సమాచారం అందిస్తూ ఉండడంతో 5 బాల్యవివాహాలను నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 3 ఎఫ్ఐఆర్ కేసు లను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా షీ టీం బృంద సభ్యులకు అతివలు మోసపోతున్న మరియు బాధింపబడుతున్న సందర్భాలలో ముఖ్యమైనది పెళ్లికి మునుపు ప్రేమ పేరుతో కొందరు ప్రేమికులు ఫోటోలు వీడియోలు తమ సరదా కోసం తీస్తూ తదుపరి ప్రేమ విఫలమైన కారణంగా మహిళలకు బ్లాక్మెయిలింగ్ చేస్తూ, వేధింపులు చేస్తూ ఉండడం జరుగుతుందని వాటిపట్ల మహిళలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి చెడు మార్గంలో పయనించకుండా, సక్రమంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా "షీ టీం" బృందం ఆదిలాబాద్ జిల్లా నందు 24 గంటలు సేవలందిస్తుందని దీనికి తోడు జిల్లాలో భరోసా కేంద్రం ప్రారంభమైందని తెలిపారు. షీ టీం బృందాన్ని సంప్రదించాలంటే డయల్ 100 లేదా 8712659953 నంబర్కు సంప్రదించవచ్చని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియా పట్ల అవగాహనతో ఉండాలని, సోషల్ మీడియా లో ఉన్న వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు చేరకుండా నూతన పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. దాదాపు నెల రోజుల విడుదల 51 గ్రామాలను సందర్శించి మహిళను చైతన్య పరుస్తూ, సోషల్ మీడియాలో మోసపోకుండా తగు జాగ్రత్తలను చేపడుతుంది. షీ టీం బృంద సభ్యులు బి సుశీల, వాణిశ్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయిలోనూ ప్రజావాణి నిర్వహణ
## గూగుల్ సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మే 01 (విజన్ ఆంధ్ర): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమానికి సంబంధించి మే రెండవ తేదీన నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం గూగుల్ సమావేశంలో జిల్లాలోని అధికార యంత్రాంగంతో కలెక్టర్ మాట్లాడారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, పౌరులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు. గృహ జ్యోతి, మహాలక్ష్మి, రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల వివరాలను ఈ సమావేశంలో తెలియజేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలలలో అల్పాహారం, ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజనం, ఇందిరమ్మ జీవిత బీమా, తదితర కొత్త పథకాల గురించి కూడా తెలియజేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటి వరకు 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల స్థాయి సమావేశాలు, వివిధ శాఖల వారోత్సవాల కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలతో ఛాయాచిత్ర ప్రదర్శన, ముఖ్యమైన శాఖల స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నియోజకవర్గస్థాయి కార్యక్రమాల్ని విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలో నకిలీ విత్తనాలు సరఫరా కాకుండా, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా చెక్ పోస్టుల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలన్నారు. వ్యవసాయశాఖ అధికారులు తమ పరిధిలోని ఫర్టిలైజర్ దుకాణాలను తరచు తనిఖీలు చేయాలని, నానో యూరియాపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇకనుంచి ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలోనూ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల నుంచి జిల్లా స్థాయి తర్వాతి డివిజన్ స్థాయి కేడర్ కలిగిన అధికారులు తప్పకుండా పాల్గొనాలని ఆదేశించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను అనుసరించి జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత లేకుండా చూడాలని, పశువులకు కూడా నీటి తొట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 4వ తేదీ నుంచి నిర్వహించే రైతు వారము కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని, అన్ని రైతు వేదికలలో రైతులకు పంటల మార్పిడి, నానో యూరియా వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమాలను వ్యవసాయ, హార్టికల్చర్, పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖల అధికారులు పాల్గొనాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, డిఎస్పి మొగిలయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల కృషితోనే ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధ్యం

**నిరుద్యోగ యువతకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ**

**మేడే వేడుకల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల మే 01 (విజన్ ఆంధ్ర): సంఘటిత, అసంఘటిత కార్మికుల కృషితోనే ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధ్యమవుతుందని, వారి సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మేడే ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం గద్వాల ఐడిఓసి సమావేశపు మందిరంలో కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి కార్మికులు ఎంతో బాధ్యతతో పని చేస్తుంటారని, వారి హక్కులను కాపాడేందుకు, సేవలకు గుర్తుగా ప్రతి ఏటా మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఇచ్చే లేబర్ కార్డులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, రెన్యువల్ చేసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం నుంచి అందే పథకాలకు అర్హత కోల్పోవాల్సి వస్తుందన్నారు. పని ప్రదేశంలో మహిళలపై వివక్ష, లైంగిక వేధింపుల నివారణకు ఉద్దేశించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కార్మికులకు అవసరమైన న్యాయ సహాయం ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఐటిఐ, ఏటిసి విద్యార్థులకు సాంకేతికాభివృద్ధిపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అలంపూర్ నియోజకవర్గంలో కూడా త్వరలో ఏటీసీ కేంద్రం ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో తరచు జాబ్ మేళాలు నిర్వహిస్తుండడంతో నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత తమకు ఉద్యోగాలు ఎక్కడ వచ్చిన చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. పలు అంతర్జాతీయ వెబ్సైట్లో ఉద్యోగాలకై రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఆయా విదేశీ భాషలు నేర్చుకొని, మంచి వేతనాలతో అక్కడ ఉద్యోగాలు పొందవచ్చన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువతలో నైపుణ్యాభివృద్ధి, కమ్యూనికేషన్స్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు ఉంటేనే ఏ రంగంలోనైనా రాణించవచ్చన్నారు. ఎవరైనా సరే ప్రభుత్వం నుంచి తీసుకునే వివిధ రుణాలను సొంత అవసరాలకు ఖర్చు పెడితే లాభం లేదని ఏవైనా వృత్తులు, వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం కార్మిక శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన బుక్లెట్లను కలెక్టర్ పలువురు జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు, పరిశ్రమల యాజమాన్యాలకు అవార్డులు అందజేశారు. పలువురు కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రతినిధి రాజేందర్, సహాయ కార్మిక అధికారి వేణుగోపాల్, జిల్లా ఉపాధి కల్పనాధికారి చరణ్ దీప్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, డీఈవో విజయలక్ష్మి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి నూకరాజు, ఇతర అధికారులు, కార్మికులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# 141వ, మే డే పోరాట స్ఫూర్తితోని కుదించిన 44, కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించే వరకు మరోపోరాటానికి సిద్ధం కావాలి: ఏఐటీయూసీ



ఈరోజు జిల్లా వైద్యశాలలో,, మరియు వ్యవసాయ మార్కెట్ యార్డులో మరియు జిల్లా వ్యాప్తంగా 141 మే డే దినోత్సవ సందర్భంగా జెండాలు ఆవిష్కరించుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖా మాత్యులు శ్రీమతి సితక్క గారు, మరియు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ గారు మాట్లాడుతూ 8,గంటల పనిదినాల కోసం జరిగిన పోరాటంలో వేలాదిమంది అమరులై నేటికీ 141 వ సంవత్సరాలు అవుతుంది అన్నారు, మళ్లీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 12:00గంటలు పని చేసే విధంగా చట్టాలను మారుస్తూ కార్మికులను మరో పోరాటానికి పురి కొల్పుతుంది అన్నారు, సామాన్య కార్మికులకు అవసరమైన 44 కార్మిక చట్టాలు పోరాటాల ద్వారా సాధించుకున్నవే అన్నారు, అలాంటి చట్టాలను అంబానీ, ఆదానీలకు ఉపయోగపడే విధంగా, నాలుగు కోడ్స్ గా కుదించి కార్మికులను వెట్టి చాకిరి వైపు మళ్ళించ్చే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నవి అన్నారు, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కనీస వేతనాలు ఊసు లేకుండా సుప్రీంకోర్టు గైలెన్స్ ని కూడా పట్టించుకోకుండా కొత్త ఉద్యోగాల ఊసే లేకుండా, స్విస్ బ్యాంకులో మూలుగుతున్న నల్లధనాన్ని బయటకు తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి రూ,,15 లక్షలు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తామని 12 సంవత్సరాలు దాటిన వేయకపోవడానికి కారణమేమిటి అన్నారు అధికారం కోసం అనేక అడ్డదారులు తొక్కి భారతదేశంలోని కార్మికులందరినీ కార్పొరేట్ యాజమాన్యాలకు కారు చౌకగా అప్పజెప్పడానికి కార్మిక చట్టాలను కుదించడం జరిగింది అన్నారు, కనుక కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై సబండ వర్గాల కార్మికులు ఐకమత్యంతో సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని అందుకు ఏఐటియుసి అందరికీ అండగా ఉంటుంది అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా వైద్యశాల అధికారి డాక్టర్ జగదీష్, =మీా, డాక్టర్ బిక్షపతిరావు, మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ, గ్రందాలయ చైర్మన్ రవిచంధర్, సిపిఐ నాయకులు అంజద్ పాష,ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బండి నర్సయ్య,ఏఐటీయూసీ ములుగు మండల అధ్యక్షులు కార్యదర్శి పెద్ద కాసు వినోదు గుంజ శ్రీనివాస్ కొత్త పెల్లి శ్రీనివాస్ ముత్యాల రాజు, ఇంజం కొమురయ్య,కొక్కుల రాజేందర్,లావుడియా రాములు,, మొలుగూరి రాంబాబు,నరేష్,, రొంటాల రమేష్, బోడ రమేష్, సంధ్య, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# కార్మికులు తమ వృత్తులలో నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**

**కలెక్టరేట్లో ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం**



నిర్మల్ జిల్లా, మే 01,(విజన్ ఆంధ్రా); కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం మేడే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచ అభివృద్ధికి కార్మికులే ఛోదక శక్తి అని అన్నారు. కార్మికులు అందరూ తమ తమ వృత్తులకు సంబంధించి నైపుణ్యాలు పెంపొందించుకోవడం వల్ల, ఉన్నతి సాధించగలుగుతారని వివరించారు. ప్రతి ఒక్కరూ కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్మికులకు, ప్రభుత్వాలు అమలుపరుస్తున్న పథకాలు పొందాలని చెప్పారు. నైపుణ్యాలు ఉన్న కార్మికులకు విదేశాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని.. కార్మికులు తదనుగుణంగా ఆలోచన చేసి అవకాశాలు అందిపుచ్చుకోవాలని వివరించారు. ప్రభుత్వాలు కూడా కార్మికుల్లో నైపుణ్యాలు పెంచేందుకు శిక్షణలు ఇస్తున్నాయని, కార్మికులు వాటిని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్మిక శాఖ "అచీవ్మెంట్స్, ఆక్టివిటీస్" బుక్ లెట్ ఆవిష్కరించారు. పలువురు కార్మికులకు జ్ఞాపికలు అందించి, శాలువాలతో సత్కరించారు. అనంతరం అధికారులు, కార్మికులు కలెక్టర్ కు జ్ఞాపిక అందించి, శాలువాతో సన్మానించారు. ఈ కార్మికదినోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ (కిషోర్) కుమార్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ముత్యం రెడ్డి, కార్మిక శాఖ అధికారి రాజలింగు, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, కోటిరెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్మిషన్ లేకుండా కాన్వసింగ్ చేస్తున్న స్కూల్లో పై కఠిన చర్యలు తీసుకోవాలి
## డివైఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షుడు కలువల రవీందర్




ములుగు మే 01 ( విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ అనుమతి (పర్మిషన్) లేకుండానే అక్రమంగా కాన్వాసింగ్ చేస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కలువల రవీందర్ తీవ్ర స్వరంలో హెచ్చరించారు.

"ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలను ధిక్కరించి, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న ఈ అక్రమ స్కూల్ యాజమాన్యాలు విద్యా వ్యాపారులు. వీరు చిన్నారుల నిర్మలమైన మనసులను లాభాల కోసం దోచుకుంటున్నాన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఇలాంటి అనధికారిక సంస్థలు విచ్చలవిడిగా కాన్వాసింగ్ నిర్వహిస్తూ, తల్లిదండ్రులను మభ్యపెడుతున్నాయి. ఇది విద్యా రంగంలోని కార్పొరేట్ దోపిడీకి సమానం" అని రవీందర్ ఆరోపించారు.

# చర్లలో ఘనంగా మేడే వేడుకలు
## హోరెత్తిన ఎర్రజెండా




చర్ల, మే 1 (విజన్ ఆంధ్ర):మండల కేంద్రంలో సి ఐ టి యు ,శ్రీగణేష్ ఆటో యూనియన్ మరియు సి పి ఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. ఎశ్రీగణేష్ ఆటో యూనియన్ ఎహోరెత్తిన ర్యాలీ నిర్వహించారు వందలాది ఆటోలతో, డీజే పాటలు మరియు నృత్యాల మధ్య చర్ల పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. యూనియన్ అధ్యక్షులు పామర్తి బాలాజీ బస్టాండ్ సెంటర్లో జెండాను ఆవిష్కరించారు.ఎఆటో కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.ఎఉచిత బస్సు పథకం వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు ప్రభుత్వం హామీ ఇచ్చిన ₹12,000 ఆర్థిక సాయం అందించాలని అనాగ్నరు, సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి మాట్లాడుతూ, పోరాటాల ద్వారానే హక్కుల రక్షణ సాధ్యమని పిలుపునిచ్చారు.

ఎసి పి యం ఆధ్వర్యంలో ఎజెండా ఆవిష్కరణ 140వ మేడే సందర్భంగా బి.ఎస్. రామయ్య భవన్ వద్ద సి పి ఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎగ్రామగ్రామాన వేడుకలు: విజయ్ కాలనీ, సాయి కాలనీ, సత్యనారాయణపురం, కొత్తపల్లి సహా మండలంలోని పలు గ్రామాల్లో ఎర్రజెండాలను ఆవిష్కరించి సభలు నిర్వహించారు.అమరవీరుల త్యాగాల ఫలితమే మేడే అని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడతామని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఎఈ కార్యక్రమంలో తెల్లమల్ల అజయ్ కుమార్, కోడిరెక్కల నాగరాజు, బందెల చంటి, దొడ్డి హరినాథ వర్మ మరియు ఇతర నాయకులు, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పొల్లు తీసిన వరి ధాన్యం మాత్రమే స్వీకరిస్తారు జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 01 మే : ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తాలు తీసిన వరి ధాన్యాన్ని మాత్రమే అధికారులు కొనుగోలు చేస్తారని ఇట్టి విషయాన్ని జిల్లా రైతాంగం గమనించాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి విజ్ఞప్తి చేశారు.సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి, తడకపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రంలో అధునాతన పాడి క్లీనర్ పనిచెయ్యడం లేదని, తాలు తియ్యడం లేట్ అవుతుందని రైతులు కలెక్టర్ కి తెలపగా వెంటనే మార్కెటింగ్ డిఎం నాగరాజు కి ఫోన్ చేసి రిపేర్ చేయించాలని ఆదేశించారు. పాడి క్లీనర్, కంతాల, తేమ శాతం యంత్రాలు అన్ని చెక్ చేసుకుని ఎలాంటి సమస్యలు ఎదురైన వెంటనే పరిష్కరించాలని సెంటర్ సిబ్బంది పైన మండి పడ్డారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం తేమ శాతం రాగానే, తాలు తియ్యాలని తాలు తీసిన ధాన్యాన్ని మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, జిల్లాలో ఇతర ప్రాంతాల్లో తాలు తియ్యకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నారని వార్తలు అవస్థావం అని రైతులు ఇట్టి విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు.తాలు తీసిన ధాన్యాన్ని వెంటనే గన్నిలలో నింపి లోడ్ చేసేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు టెంట్, కుండలో తాగునీరు, తాలు తీసే యంత్రాలు, వేయింగ్ మిషన్స్, టార్పాలిన్ కవర్లు, సుతిల్ దారాలు, గన్ని బ్యాగులు ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో అన్ని రైస్ మిల్లులలో క్రితం ఖరీఫ్, రబీ వరి ధాన్యం ఉందని రైతులకు ఇబ్బందులు పడతారని నా అభ్యర్థన మేరకు దిగుమతికి ఒప్పుకున్నట్లు తెలిపారు. రైతులు ఒక పంట వరి ఇంకో పంట వేరొక పంటను వేస్తే జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తవని పంట మార్పిడి వైపు ఆలోచన చెయ్యాలని, ఆయిల్ ఫామ్ సాగు కోసం ప్రభుత్వం అనేక విధాల సబ్సిడీ మరియు అధునాతన కర్మాగారం జిల్లాలోని ఉందని ఆయిల్ సాగు చేస్తే కోతులు, చీడ పీడల బాధ ఉండదని రైతులకు సూచించారు.

# పారిశుద్ధ కార్మికులకు ఘన సన్మానం



మల్కాజిగిరి, మే 1,(విజన్ ఆంధ్ర): మేడే సందర్భంగా పీ వి ఎన్ కాలనీలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ తన కార్యాలయంలో జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారికి మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్మికులు లక్ష్మీ,మల్లమ్మ, పార్వతమ్మ,పుష్ప, ముత్యా లమ్మ,జయమ్మ, గంగమ్మ, సరోజమ్మ,భాగ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు సత్యమూర్తి, బాబు, బ్రహ్మయ్య, సోమయ్య, రామక్రిష్ణ, లఖన్, మోహిన్, రాము, వాజీద్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం మహోత్సవం

## కళ్యాణం తిలకించడానికి ఓటెత్తిన భక్త జనం





మంగపేట మే 01 (విజన్ ఆంధ్ర) రిపోర్టర్: రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి గాంచిన ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలో శ్రీహేమాచల క్షేత్రంలో( మల్లూరు గుట్ట) శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదవ రోజైన శుక్రవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం.వీరాస్వామి పర్యవేక్షణలో శుక్రవారం ఉదయం ప్రత్యేక పూజల అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు, శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల జరుపు పూజారులు అమరవాది మురళీ కృష్ణమాచార్యులు, వారి బృందం, శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర శర్మ, అర్చకులు కారంపూడి పవనకుమారాచార్యులు, యేదునూతల ఈశ్వర చందు శర్మ, ముక్కామల వేంకట నారాయణ శర్మ , అనిపెద్ది రాజీవ్ నాగ శర్మ ఆధ్వర్యంలో తదితరుల శుక్రవారం ఉదయం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీనృసింహస్వామి, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మేళతాళాల నడుమ కళ్యాణ మండపంకి తీసుకువచ్చి కళ్యాణ తంతు కార్యక్రమం ప్రారంభించారు. మధ్యాహ్నం 12.02 గంటలకు అభిజిత్ లగ్నంలో ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లతో శ్రీ లక్ష్మీనృసింహస్వామికి పాణిగ్రహణం ( జీలకర్ర బెల్లం) కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాంగల్య ధారణ కార్యక్రమం, ముత్యాలతో తలంబ్రాల నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి అనసూయ సీతక్క సమర్పించారు . ఈ కార్యక్రమం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకెన్ ITDA పి ఓ ఏటూరునాగారం లెనిన్ వత్సల్ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి =ఊా ములుగు వెంకటేష్ ఏ ఎస్ పి ఏటూరునాగారం మనన్ బట్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య యం ర్ ఓ తోట రవీందర్ మల్లూరు దేవస్థానం ఏవో విరస్వామి అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సభకు ఆహ్వానం

## అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి.



ములుగు మే 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): శుక్రవారం ; అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 2026 మే 2వ తేదీన నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు పై సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పురోగతిని సమీక్షిస్తూ ప్రజల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, రైతు సంక్షేమ చర్యలు, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రంగ ప్రగతి తదితర అంశాలపై చర్చించబడుతుందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు సూచించడం, ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు.

# కలెక్టరేట్లో ఘనంగా మేడే ఉత్సవాలు

## అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి.




ములుగు మే 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మే డే వేడుకలలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఉద్యోగ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కార్మిక వర్గాన్ని కోరారు. ఉద్యోగ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్మికుల సంక్షేమంలో భాగంగా మే దేను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి పురోగతి సాధించాలి



## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మే 01(విజన్ ఆంధ్ర): ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇళ్లను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసి సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాపు పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా మంజూరైన ఇళ్లు,గ్రౌండింగ్, పనుల పురోగతి,నిర్మాణ దశలు, ఇంకా ప్రారంభం కాని ఇళ్లపై తీసుకున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లా రాష్ట్రంలో చివరిస్థానంలో ఉండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పురోగతిని వేగవంతం చేసి, లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మంగళవారం, గురువారం ఎంపీడీఓలు క్షేత్ర స్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి లబ్ధిదారుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మొదటి విడతలో ఆయా నియోజకవర్గాలకు కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ముందుకురాని వారి మంజూరీలను రద్దు చేసిన చోట, వారి స్థానంలో అర్హులైన కొత్త వారిని లబ్దిదారులుగా ఎంపిక చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ కమిటీలను సంప్రదించి ఆసక్తి కలిగిన అర్హులను గుర్తించాలన్నారు. మార్క్ అవుట్ నుంచి బేస్మెంట్, స్లాబ్ దశల ద్వారా ఇల్లు పూర్తయ్యే వరకు ప్రతి దశను కట్టుదిట్టంగా పర్యవేక్షిస్తూ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యానికి తావు కల్పిస్తే ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పంచాయతీ కార్యదర్శుల పనితీరును ఎంపీడీఓలు కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని సూచించారు. ఐహెచ్ఎల్ టాయిలెట్లకు సాంక్షన్ ఆర్డర్లు వెంటనే జారీ చేసి, ఇల్లు పూర్తయ్యే సమయానికి టాయిలెట్ నిర్మాణం కూడా పూర్తయ్యేలా అధికారులు లబ్ధిదారులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా సమయానికి చెల్లింపులు జరగాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, డి.ఆర్.డి.ఓ ముసాయిదా బేగం,ఆయా మండలాల ఎంపీడీఓలు, హౌసింగ్ డి.ఈలు, ఏ.ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# సికాగో వీరుల త్యాగాల పునాదుల మీద దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుదాం : ఎం సి పి ఐ (యు)



ములుగు మే 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మల్లంపల్లి మండల కేంద్రంలో మేడే ఉత్సవాలు ఎం సిపిఐ (యు) పార్టీ ఆధ్వర్యంలో మల్లంపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలన్నారు. ఎంసీపిఐయు పార్టీ ములుగు జిల్లా జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామిక వేత్తలకు, కార్పొరేట్ సంస్థలకు కొమ్ముగాస్తు కార్మికుల శ్రమను దోసి పెడుతున్నారని తక్కువ వేతనంతో 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తూ ప్రపంచ కుబేరులుగా భారత పెట్టుబడిదారి వర్గం దినదినం అభివృద్ధి చెందుతూ ఆర్మీకుల శ్రమను దోచుకుంటున్నారు . భారతదేశంలోని రైతులను దోసుకొని రైతులను కూలీలుగా మారుస్తూ రైతు వ్యతిరేక చట్టాలు తీస్తూ నాలుగు లేబర్ కోడలు తీసుకొచ్చి రైతు కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు కార్పొరేట్లకు అనుకూలంగా వివరిస్తున్నాయని అన్నారు.


# జిల్లా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ భవేశ మిశ్రా



నిర్మల్ జిల్లా, మే 01,(విజన్ ఆంధ్రా);జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వేసవికాలం త్రాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రజలకు అందిస్తున్న త్రాగునీటి గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా ప్రజలకు త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎక్కడైనా ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఇబ్బందులు ఎదురైతే, అధికారులు వెంటనే స్పందించి, త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని అన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఎక్కడైనా తాగునీటి సరఫరా పైపులు లీకేజీలు, మరమ్మత్తులు ఉంటే రిపేర్లు చేపట్టాలన్నారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో త్రాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, డిపిఓ శ్రీనివాస్, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న "తొంగిచూద్దాం", "మైరావణ" నాటికలు





హైదరాబాద్ మే 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్) : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "తెలంగాణ ప్రజాకళ" 99 రోజుల సాంస్కృతిక మహోత్సవంలో భాగంగా, గురువారంనాడు మూలకథ ఉమా మహేష్ ఆచళ్ళ, డాక్టర్. మల్లేష్ బాలాష్టు దర్శకత్వం, ఆహార్యంలో "తొంగిచూద్దాం" సాంఘీక నాటికలో మానవ సంబంధాలు ఎలా మెరుగుపడుతాయి అనే ఇతివృత్తంతో సాగిన ఈ నాటిక ప్రేక్షకుల మనస్సును దోచుకుంది. అనంతరం రావణాసురుని మేనమామ కథ, ఈయన పాతాలలోకానికి రాజు "మైరావణ" పౌరాణిక పద్య నాటిక ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించింది. ఈ పౌరాణిక పద్య నాటిక రచన తడికిమళ్ళ రాంచందర్ రావ్, దర్శకత్వం ఉప్పలూరి రఘురాం శర్మ, నిర్వహణ సంపంగి క్రిష్ణ, ఆహారం అక్షయ్, సంగీత సహకారం హార్మోణియం మాధవరాజు, తబ్లా వీరబ్రహ్మం అందించారు. రెండు నాటికల కళాకారులను భాషా సాంస్కృతిక శాఖ ప్రతినిధులు నర్సింలు, డాక్టర్ విజయ్ కుమార్, ప్రసాద్, శ్రీనివాస్, దినకర్, పల్లె నర్సింహ్మ, ఎ. రవి కుమార్ గౌరవించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి సమన్వయం చక్కటి వ్యాఖ్యానం విద్యానందాచారి అందించారు.

# రేపు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సభలు

## నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలిపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



రాజన్న సిరిసిల్ల జిల్లా,మే 1,(విజన్ ఆంధ్ర): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలి 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఈ నెల 2 వ తేదీన శనివారం జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ స్థాయి సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 2 వ తేదీన శనివారం నియోజకవర్గ స్థాయి సభల నిర్వహణపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సభను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరు గ్యారంటీలు. వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలతో కరపత్రం రూపొందించాలని, దానిని కార్యక్రమంలో అందజేయాలని తెలిపారు. మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, వివిధ పథకాల లబ్ధిదారులను ఆహ్వానించాలని ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సభలు తెలంగాణ రాష్ట్ర గీతం (జయ జయహే తెలంగాణ) స్వాగతోపన్యాసం, పరిచయం అలాగే సీఎం గారి సందేశం వినిపించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ. 500 కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల వివరాలు, సాధించిన విజయాలపై శాఖల ద్వారా సమాచారం ఇవ్వాలని, లబ్ధిదారుల పేర్లను చదవాలని, లబ్ధిదారుల అభిప్రాయాలు, అనుభవాలు చెప్పాలని తెలిపారు. ఇప్పటి దాకా అమలు చేస్తున్న వాటిపై చర్చించాలని, భవిష్యత్లో చేపట్టనున్న పనులపై తీర్మానాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఆర్డీఓ గీత, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఉద్దిన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మే డే సందర్భంగాఎమ్మెల్యే తో కలిసి మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు సబ్బులు,గ్లౌస్లు అందజేసిన మున్సిపల్ చైర్మన్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 01, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధితోపాటు పట్టణ పరిశుభ్రత కూడా అంతే ముఖ్యమని దానికోసం నిరంతరం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కూడా తమ బాధ్యత అని మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ అన్నారు. మే డే ను పురస్కరించుకొని మున్సిపల్ సొంత నిధులతో కొనుగోలు చేసిన మున్సిపల్ కార్మికులకు సబ్బులు, నూనె, బెల్లం ,చెప్పులు ,గ్లౌస్లు తదితర వాటిని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనుష సతీష్ మాట్లాడుతూ మే డే అంటే కార్మికులకు సెలవు కాదని వారి సంక్షేమం కూడా అంతే ముఖ్యమన్నారు. పట్టణాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్మికులు కూడా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేలా తమ వంతు బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నూతన కమిషనర్ జగదీష్ గౌడ్ , సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ , మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర

## మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల



కాటారం, మే 1 (విజన్ ఆంధ్ర ) : రైతులు పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్మి మద్దతు ధర పొందాలని కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య పేర్కొన్నారు. మండలంలోని దేవరంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు రాష్ట్ర రైతాంగ సంక్షేమ అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ తో పాటు సన్న వడ్లకు బోనస్, రైతు భరోసా, సబ్సిడీ యంత్రాల పంపిణీతో రైతును రాజు చేయాలనే ప్రధాన సంకల్పంతో ప్రజాపాలన ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ దండు రమేష్, దేవరాంపల్లి సర్పంచ్ ఆమని సురేష్, పీ సీ సీ ఉపాధ్యక్షురాలు ఆంగోతి సుగుణ, డీసీసీ జనరల్ సెక్రెటరీ కుంభం స్వప్న రెడ్డి, అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చీమల సందీప్, నాయకులు కామెడీ వెంకటరెడ్డి, బుచ్చయ్య, శశి, నారాయణ, ఏవో పూర్ణిమ ఏఈఓ అస్మా , కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ఉద్యమాలే హక్కుల సాధనకు శరణ్యం



ఖమ్మం, మే 1 (విజన్ ఆంధ్ర ): ఈరోజు ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రధాన తపాలా కార్యాలయం ముందు ఎన్ ఎఫ్ పి ఈ ( చీ ఖీ్రా జు ) అరుణ పతకాన్ని రాష్ట్ర నాయకులు లెనిన్ శ్రీనివాస్, పెరుగు నాగేశ్వర్ రావు, ఎస్ వి రావు లు ఎగురవేశారు. ఈ సందర్భంగా లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం పట్టించుకోకుండా, కార్మికులు హక్కులను హరించే కొత్త చట్టాలను తీసుకువచ్చి దేశ కార్మిక శ్రామిక వర్గాన్ని భయభ్రాంతులకు గురించేస్తూ ఉద్యోగ రక్షణ ఒక ఎండమావిగా తయారైనదని ఉద్యోగులుగా ఉనికి కోసం ఉద్యమిశీచాలని పిలుపునిచ్చారు. ఇంకా పెరుగు నాగేశ్వర్ రావు, బి రవీందర్, బండి సతీష్, ఎస్ వి రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరసించా రు. ఈ కార్యక్రమం లో సురేష్, అబ్దుల్, ఆది, రాదా కృష్ణ, వెంకన్న, వీరయ్య తదితరులు పాలుగోన్నారు.

# వీకేసీఎం ప్రాజెక్ట్‌ను సందర్శించిన సింగరేణి డైరెక్టర్



కొత్తగూడెం బ్యూరో మే 02(విజన్ ఆంధ్ర): సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ (ప్లానింగ్ & ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలోని వీకేసీఎం ప్రాజెక్ట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, జరుగుతున్న పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన సాంకేతిక మరియు భద్రతా అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించిన ఆయన, పనులను వేగవంతంగా చేపట్టడంతో పాటు నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా పనులు కొనసాగించాలని ఆదేశించారు. అదేవిధంగా, ప్రాజెక్ట్ పనుల్లో సమన్వయం పెంచి నిర్దేశిత లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు, వీకేసీఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి. నరసింహారావు, పీవీకే ఏజెంట్ రామ్ భరోస్ మెహతో, సేఫ్టీ ఆఫీసర్ అనిల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కాటారంకు కోర్టు మంజూరు

కాటారం, మే 1 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని కాటారం ప్రాంతానికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. కాటారంలో జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టును ప్రభుత్వం మంజూరు చేసింది. జిల్లాల పునర్విభజనకు ముందు ఈ కోర్టు మంథని పరిధిలో (పూర్వ ఉమ్మడి కరీంనగర్ జిల్లా) కొనసాగింది. అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పడిన తర్వాత, కోర్టును భూపాలపల్లికి తరలించారు. దీని కారణంగా కాటారం మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు న్యాయ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయి. ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో స్థానిక ప్రజలు, న్యాయవాదులు మరియు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. వారి విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం కాటారంలో కొత్త కోర్టును మంజూరు చేసింది. ఈ కోర్టు ఏర్పాటుతో ప్రజలకు సమీపంలోనే న్యాయ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్థానిక ప్రజలు, న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు.

## ప్రపంచ యోగాసన పోటీల ఎంపికకు కొమురం భీం జిల్లా యోగి 'ఏడుకొండలు' ఎంపిక



అసిఫాబాద్,మే01జిల్లా ప్రతినిధి ( విజన్ ఆంధ్ర ) : యోగాసనా భారత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'వరల్డ్ యోగాసన ఛాంపియన్‌షిప్' సెలక్షన్స్‌కు కోమరం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి చెల్లుబోయిన ఏడుకొండలు (యోగి) ఎంపిక య్యారు. హర్యానాలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (SAI) ట్రైనింగ్ సెంటర్‌లో మే 2న జరిగే ఈ కీలక ఎంపిక పోటీల్లో ఆయన పాల్గొంటున్నారు.సీనియర్–బి విభాగంలో, 'సింగిల్ లెగ్ బ్యాలెన్స్' ఆసనాల పోటీలో ఏడుకొండలు తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ సెలక్షన్స్‌లో ప్రతిభ కనబరిచి దేశం తరపున ఎంపికైన ఏకైక వ్యక్తికి మాత్రమే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే అరుదైన అవకాశం దక్కుతుంది. ఈ సందర్భంగా కొమరం భీం యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జనరల్ సెక్రటరీ కొలిపాక కిరణ్ కుమార్, జిల్లా డీవైఎస్ఓ (DYSO) అధికారి, రాష్ట్ర యోగా అసోసియేషన్ ప్రతినిధులు ఏడుకొండలుకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పేరును ప్రపంచస్థాయిలో నిలబెట్టాలని వారు ఆకాంక్షించారు.

# ఘనంగా మేడే వేడుకలు

## రేగొండలో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు..



భూపాలపల్లి విజన్ ఆంధ్ర మే 1: రేగొండ. రేగొండ మండల కేంద్రంలో శుక్రవారం సిపిఐ పార్టీ రేగొండ శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ దగ్గర భూపాలపల్లి ప్రధాన రహదారిలో మే డే జెండాను ఘనంగా ఎగరవేశారు అనంతరం సిపిఐ నాయకులు సమ్మిరెడ్డి పెశేట్ట రవి లు మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక కర్షకులు తమ హక్కుల కోసం పోరాటాలు చేస్తే చాలా మందిని చంపించడం జరిగింది . దాని సందర్భంగా పురస్కరించుకొని మే 1న ప్రతినెల మేడే వేడుకలు జరుపుకుంటామని తెలిపారు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మికుల కర్షకుల హక్కులను కాలరాస్తూ రకరకాల చట్టాలను చేస్తూ కార్యకర్తలను మోసం చేస్తున్నదని వెంటనే నల్ల చట్టాలను రద్దుచేసి కార్మికులకు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఏఐటియుసి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడే ఎస్ ఐ ఓ జిల్లా బహిరంగ సభ

ఖమ్మం, మే 1( విజన్ ఆంధ్ర ): స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రేపు 2 వ తారీఖు శనివారం సాయంత్రం 7.00 గంటలకు భక్త రామదాసు కళా క్షేత్రం నందు జిల్లా బహిరంగ సభ జరుగునని ఎస్ ఐ ఓ పట్టణ అధ్యక్షులు మతిన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశంలో స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు అబ్దుల్ హఫీజ్, ఎస్ ఐ ఓ రాష్ట్ర అధ్యక్షులు ఫరాజ్ అహ్మద్, జమాతే ఇస్లామీ హింద్ జాతీయ కార్యదర్శి హమీద్ మహమ్మద్ ఖాన్, , జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సాదిఖ్ అహ్మద్ పాల్గొని తమ అమూల్య సందేశం ఇస్తారని అన్నారు భారీ బహిరంగ సమావేశానికి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు,యువకులు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు

# ఖరీఫ్ సీజన్ లో ఎరువుల వినియోగంపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, మే 1 (విజన్ ఆంధ్ర) ఖరీఫ్ 2026 సీజన్ లో అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎరువుల సరఫరాలో డైవర్షన్, బ్లాక్ మార్కెటింగ్ అరికట్టేందుకు జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కడప కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో ఖరీఫ్2026 సీజన్ కు అవసరమైన ఎరువుల సరఫరా, వినియోగంపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ. ఇటీవల ఎరువుల అమ్మకాలు అసాధారణంగా పెరగడం కొంత మేర రైతులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలున్నాయని.. ఈ సమస్య ఎరువుల డైవర్షన్, బ్లాక్ మార్కెటింగ్, నిల్వలు వంటి అక్రమాలకు దారితీసే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే సబ్సిడీ యూరియా భారీగా పరిశ్రమలకు మళ్లుతున్నట్లు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రాలను అప్రమత్తం చేస్తోందన్నారు. ఈ పథ్యంలో రైతులకు సరైన సమయమలో సరిపడ ఎరువులు అందేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. టెక్నికల్ గ్రేడ్ యూరియా (౧+ఖ)ను. పశువుల ఆహారం, పెయింట్లు, ప్లైవుడ్, టెక్స్టైల్, ప్లాస్టిక్ వంటి పలు పరిశ్రమల్లో వినియోగం చేస్తున్నందున.. వ్యవసాయ వినియోగానికి కేటాయించిన ఎరువులను ఇతర రంగాలకు మళ్లకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.



అందుకుగాను ఎన్ఫోర్స్మెంట్ చర్యలను మరింత బలోపేతం చేయాలన్నారు. ఎరువుల నియంత్రణ ఉత్తర్వుల ప్రకారం అనుమతి లేకుండా ఎరువులను ఇతర అవసరాలకు వినియోగించడం చట్ట విరుద్ధమని హెచ్చరించారు. అలాగే ఇతర రాష్ట్రాలకు ఎరువుల అక్రమ రవాణా జరుగుతున్న నేపథ్యంలో పోలీసు, విజిలెన్స్, ట్రాన్స్‌పోర్ట్ శాఖలతో సమన్వయం చేసుకుని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్‌ను కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇందులో పోలీస్, వ్యవసాయ, రెవెన్యూ, పరిశ్రమలు, సివిల్ సప్లైస్, లేబర్ శాఖల అధికారులు భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఎరువుల దుకాణాలు, గోదాములు, తయారీ యూనిట్లపై రోజువారీ తనిఖీలు నిర్వహిస్తూ, అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే సమయంలో "ధర్తి మాత బచావో అభియాన్" కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసి, సమతుల్య ఎరువుల వినియోగంపై రైతుల్లో అవగాహన పెంచాలని తెలిపారు. మట్టి ఆరోగ్య కార్డు ఆధారంగా ఎరువుల వినియోగం, జీవ ఎరువులు, సేంద్రీయ వ్యవసాయం, గ్రీన్ మాన్యూరింగ్ ప్రోత్సహించాలని సూచించారు. డిఏపీకి బదులుగా ఎన్‌పీకే, ఎస్ఎస్పీ వంటి ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎరువులు సకాలంలో అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల నిల్వలను అదనంగా ఉంచుకోవలసిన అవసరం వుందన్నారు. 20 టన్నుల యూరియా, 20 టన్నుల కాంప్లెక్స్ ఎరువులను నిల్వ ఉంచేలా చర్యలు ఈ నెల 15వ తేదీ నుండే ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. మై భారత్" వాలంటీర్లను కూడా ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేసి, ఎరువుల అమ్మకాలు పర్యవేక్షణ, అవగాహన కార్యక్రమాలు, అక్రమాలపై సమాచారం అందించడం వంటి బాధ్యతలు అప్పగించాలని తెలిపారు. జిల్లాలో ఈ నెలలో నిర్వహించనున్న రైతు పండుగ కార్యక్రమంలో "అధిక యూరియా వాడకం వల్ల కలిగే నష్టాలు" ను వివరిస్తూ ప్రజల్లో అవగాహన పెంచే ప్రదర్శనలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ డిఆర్వో వెంకటపతి, జెడ్పి డిప్యూటీ సీఈవో సుబ్రమణ్యం, డివో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, ఎల్డిఎం జనార్దనం, నాబార్డు డీడీఎం విజయ విహారి, ఇండస్ట్రీస్ జిఎం చాంద్ బాషా, డీఎస్ఓ రఘురాం, మార్కెటింగ్ ఎడి ఆజాద్ వలి, కేవీకే శాస్త్ర వేత్త శిల్పకళా, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మక్కలను మార్క్ ఫెడ్ కు విక్రయించడం ద్వారా మద్దతు ధరను పొందవచ్చు : జిల్లా కలెక్టర్ హరిత



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి( విజన్ ఆంధ్ర ) మే :01 జిల్లాలో రైతులు తాము పండించిన మక్కలను మర్కేట్ ఫెడ్ కు విక్రయించడం ద్వారా ప్రభుత్వశీ ప్రకటించిన మద్దతు ధరను పొందవచ్చని కలెక్టర్ హరిత అన్నారు. శుక్రవారం కౌటాల మండల కేంద్రంలోని వ్యవసాయ గిడ్డంగి ఆవరణలో తెలంగాణ రాష్ట మార్క్ ఫెడ్ వారి ఆద్వర్యంలో ప్రాథమిక సహకార సంఘం గురుడు పేట ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ ఎం ఎల్ సి దండె విఠల్, సిర్పూర్ శాసన సభ్యులు, పాల్వాయి హరీష్ బాబు, అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం. డెవిడ్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ హరిత ప్రారంబించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి సీజన్ లో ఎక్కువ మంది రైతులు మొక్క జొన్న పంటను సాగు చేశారన్నారు. రైతులు తాము పండించిన మొక్క జొన్న పంటను మార్కెట్ ఫెడ్ కు విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. ఎం ఎల్. సి. దండె విఠల్, మాట్లాడుతూ ప్రభుత్వం మొక్క జొన్న పంటని మర్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుందని రైతులు తాము పండించిన పంటలను దళారులకు విక్రయించ కుండ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని అన్నారు. సిర్పూర్ శాసన సబ్యులు పాల్వాయి హరీష్ బాబు, మాట్లాడుతూ ప్రభుత్వం కౌటాల మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగకరంగా వుందని తెలిపారు. ఈ ప్రాంతంలో అధిక సంఖ్యలో రైతులు మొక్క జొన్న పంటలను సాగు చేశారని రైతులు తాము పండించిన మొక్క జొన్న పంటను మార్క్ ఫెడ్ కు విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. అనశీతరం మండలంలోని సాండ్ గాం గ్రామంలో సెర్ఫ్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యము కొనుగోలు కేంద్రాన్నిఉమ్మడి జిల్లా ఎం. ఎల్. సి దండె, విఠల్ సిర్పూర్ ఎం ఎల్ ఎ పాల్వాయి హరీష్ బాబు ,అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం. డెవిడ్, తో కలిసి కలెక్టర్ హరిత ప్రారంబించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. సన్న రకం వరి ధాన్యం క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ అందిస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమములో కాగజ్ నగర్ మార్కెట్ కమిటి చైర్మన్ సుద్దాల దేవయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకట్, సర్పంచులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



ఖమ్మం, మే 01(విజన్ ఆంధ్ర ): మొక్కజొన్న కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ రైతులకు భరోసా కల్పించారు. జిల్లా కలెక్టర దివాకర టీఎస్ పాలేరు నియోజక వర్గం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి వ్యవ సాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మధిర నియోజకవర్గం లోని చింతకాని మండలం నాగులవంచ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, అలాగే మధిర వ్యవసాయ మార్కెట్ యార్డు లోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూలి ప్రస్తుతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు మొక్కజొన్న రావడం జరుగు తుందని తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ప్రైవేట్ మార్కెట్ లో ధరలు పడిపోవడంతో రైతులు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు వస్తున్నారని, దీంతో ఒక్కసారిగా కొనుగోలు కేంద్రాలపై ఒత్తిడి పెరిగింద న్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు తక్షణం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రవాణా, హమాలీ సంబంధిత సమస్యలు ఎలాంటి పరిస్థితుల్లోనూ తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. మార్కెట్ యార్డుల్లోకి వచ్చే నాణ్యమైన మొక్కజొన్నను మద్దతు ధరతో 2,3 రోజుల్లో కొనుగోలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా అకాల వర్షపాతం వలన మొక్కజొన్న ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పుడు తూకం చేసి సురక్షితంగా నిల్వ చేయాలని తెలిపారు. పంట దిగుబడి అధికంగా ఉన్న ఈ సమయంలో రైతులకు అన్ని విధాలుగా అధికారులు సహకరించాలని కలెక్టర్ సూచించారు. మొక్కజొన్న నిల్వపై అన్ని మార్కెట్ యార్డుల్లో సమాంతరంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. అకాల వర్షాలకు ముందస్తు చర్యల్లో భాగంగా గన్నీబ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ పీ.వీరాంజనేయులు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఎదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పి.అనిత, మధిర మార్కెట్ కమిటి చైర్మెన్ బండారు నరసింహారావు, ఆర్డీఓ శ్రీనివాస్, మధిర తహసీల్దారు రాంబాబు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ వినయేందర్ రెడ్డి, చింతకాని తహసీల్దారు పి.బాబ్జీ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రతా వారోత్సవాల వాల్ పోస్టర్లు మరియు కర్ర పత్రాలు విడదల చేసిన జిల్లా కలెక్టర్ కె.హరిత...



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( విజన్ ఆంధ్ర ) మే 01 :విద్యుత్ వినియోగంలో భద్రతను అవగాహన పెంపొందించేందుకు మే 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు టీడీఎస్‌పీడీసీఎల్ ఆసిఫాబాద సర్కిల్ పరిధిలో విద్యుత్ భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖ. హరిత , ఐ=ూ లోకేశ్వర్ రావు , ూజు ఆపరేషన్ సర్కిల్ ఉత్తమ్ జాదే తో కలసి వాల్ పోస్టర్లు మరియు కర్ర పత్రాలు విడదలు చేసారు....మాట్లాడుతూడ విద్యుత్ అధికారులు వినియోగదారులకు, రైతులకు విద్యుత్ భద్రతపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి అధికారిక స్టాఫ్‌లో పాల్గొని, సమావేశాలు నిర్వహించి విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలను జీరో స్థాయికి తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. విద్యుత్ వినియోగంలో నిర్లక్ష్యం, అజాగ్రత్త, అలసత్వం కారణంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటి నివారణకు సేఫ్టీ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యుత్ భద్రతపై గ్రామాలు, పట్టణాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాం. – వాటర్ పంపులు, కరెంట్‌తో పనిచేసే పరికరాల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలి. విద్యుత్ షాక్ సంభవించినప్పుడు ప్రాథమిక చికిత్స చేసే ప్రమాణాలు, పంగిన విద్యుత్ స్తంభాలు, పాత వైర్లు గుర్తించి వెంటనే మరమ్మతులు చేపడుతున్నాం. ప్రజలు జాగ్రత్తలు పాటించి, ఎలాంటి ప్రమాద సూచనలు గమనించిన వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలి. 24/7 టోల్ ఫ్రీ నంబర్ 1912 ద్వారా ఫోన్ చేసి విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవచ్చు.

# స్ఫూర్తినిచ్చిన మేడే కవిసమ్మేళ్లనం

ఖమ్మం, మే 1 ( విజన్ ఆంధ్ర ): ప్రపంచ కార్మిక దినోత్సవం, కవి బుక్కా సత్యనారాయణ జన్మదినోత్సవంవికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం బస్సు డిపో పక్కన ఒక అపార్ట్మెంట్ సెల్లార్ లో రెంటాల చిన్న హుస్సేన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో అతిధులు గా నామవరపు కాంతేశ్వర్ రావు, కొలికొండ అజయ్ కుమార్, తోటపల్లి సృజన్ కుమార్, లెనిన్ శ్రీనివాస్, తిరునగరి శ్రీనివాస రావు, బుక్కా సత్యనారాయణలు మేడే యొక్క ప్రాధాన్యతను కార్మికులు ఎనిమిది గంటలకు పనికోసం చేసిన పోరాట స్ఫూర్తిని తెలియజేశారు. మన దేశం లో కార్మికులు కర్శకులు కష్టజీవుల హక్కులు కాలరాయబడుతూ వున్నాయని ప్రశ్నిశీచే గొంతులకు సంకెళ్లతో బిగి స్తున్నారని స్వాతంత్ర్యం వచ్చాక కూడా స్వేచ్ఛ దూరమైనదని పోరాడి సాధించిన హక్కులు ఎండమావులుగా మారాయని సంపన్నులకీ దోచిపెట్టే నీతి కొనసాగుతుశీదని వికాస వేదిక సాహిత్య సంస్థ ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ తెలియజేశారు. కవిసమ్మేళ్లనం కు యడవల్లి శైలజ అధ్యక్షులుగా, పంజాల ఐలయ్య సమన్వయ కర్తగా సీతాలా నాయక్, మలిశెట్టి కృషమూర్తి, చింతమళ్ళ సునీత అతిధులుగా నిర్వహించిన కార్యక్రమం లో కవిత్వం పరుగులు పెట్టించారు సలాం, వై రాజేందర్, కృష్ణారావు, కట్టేకోల చిన్న నరసయ్య, యాదగిరి, సంగయ్య, రౌతు రవి, నరసింహ చారి మొదలుగు వారు కవితా గానం చేశారు. వివిధ రంగాల కార్మికులను నల్ల కృష్ణ మూర్తి, శైలు,మందుల వీరభద్రం, గరిడేపల్లి శోభనాద్రి, బుర్ర వెంకటేశ్వర్లు లను ఘనంగా సత్కరించారు.

# ప్రాణహిత నదిపై బ్యారేజ్ నిర్మాణ ప్రాంతాన్ని అధికారులు ప్రజా ప్రతినిదులతో కలిసి పరిశీలించిన కలెక్టర్



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) మే:01 కౌటాల మండలంలోని తుమ్మిడి హెట్టి గ్రామం వద్ద ప్రాణహిత నది పై బ్యారేజ్ నిర్మాణ ప్రాంతాన్నియస్. పి నితికా పంత్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల యం ఎల్ సి దండె విఠల్, అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం డెవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్లా, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో బ్యారేజ్ నిర్మాణం ద్వారా ఎన్ని టి యం సి, ల నీరు లబ్యమవుతుందని , ఎన్ని ఎకరాలకు సాగు నీరు అందించవచ్చని, ఎన్ని ఎకరాల భూమి ముంపునకు గురౌతుందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో రాష్ట ముఖ్య మంత్రి , నీటి పారుదల శాఖ మంత్రి , ఇతర మంత్రులు, నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులు, నిపుణులు బ్యారేజ్ నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించనున్నారని ఆ దిశగా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో కాగజ్ నగర్ డి. ఎస్. పి. వహిదుద్దిన్, కాగజ్ నగర్ మార్కెట్ కమిటి చైర్మన్ సుద్దాల దేవయ్య, తహసిల్దార్ ప్రమోద్, ఎం. పి. డి. ఓ. ప్రసాద్, నీటిపారుదల శాఖ అధికారులు, స్థానికులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**–టీజీ ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**సంగారెడ్డిలో ఘనంగా మే డే వేడుకలు**



సంగారెడ్డి, విజన్ ఆంధ్ర బ్యూరో (01మే ):అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా సంగారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియంలో కార్మిక, ఉపాధి, శిక్షణ ఫ్యాక్టరీల శాఖల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి హాజరై కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీజీఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి కార్మికుల పాత్ర అమోఘమని అన్నారు. సమాజ నిర్మాణంలో కార్మికులు కీలక శక్తిగా నిలుస్తారని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కార్మికుల హక్కులను పరిరక్షించడంతో పాటు వారికి భద్రత, న్యాయం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి కార్మికుడు గౌరవంతో జీవించేందుకు అవసరమైన అవకాశాలు కల్పించేందుకు కృషి కొనసాగు తుందని చెప్పారు. అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, కార్మికులు తమ పనుల్లో భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పరిశ్రమలు, ఫ్యాక్టరీల్లో పని చేసే కార్మికుల రక్షణ కోసం తీసుకునే జాగ్రత్తలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని, అవగాహనతో పనిచేస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, జిల్లాలో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి కార్మికుడికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం కార్యక్రమంలో కొందరు కార్మికులకు లేబర్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభు గౌడ్,కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి ,అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు మే 1 నుంచి 31 వరకు నిబంధనలు అమల్లోకి అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు నిషేధం: ఎస్పీ మహేష్ బి. గితే



రాజన్న సిరిసిల్ల జిల్లా,మే 1,(విజన్ ఆంధ్ర): జిల్లాలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం మే 1 నుంచి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిబంధనలు అమల్లో ఉంటాయని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈ మేరకు పోలీసుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగం కూడా నిషేధమని పేర్కొన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలు, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే కార్యక్రమాలు చేపట్టినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, నిబంధనలు పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# అన్ని రంగాల కార్మికులకు సంక్షేమానికి కృషి

## ఐదో తేదీన జాబ్ మేళా..

**నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి..**

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**పోస్టర్ విడుదల..**



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) మే 1..ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99వ రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు మే 5వ తేదీన మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం కలెక్టర్ తన కార్యాలయంలో టాస్క్, ఎంప్లాయిమెంట్, ఇండస్ట్రియల్, స్పోర్ట్స్ శాఖల అధికారుల సమక్షంలో జాబ్ మేళా పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో జాబ్ మేళా నిర్వహిస్తు న్నామని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు తమ ప్రతిభను ప్రదర్శించి మంచి ఉద్యోగాలను పొందాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధి కల్పనా అధికారి తిరుపతిరావు అధికారులు తదితరులు పాల్గొన్నారు

**కార్మికుల పోరాటమే మేడే కు స్ఫూర్తి**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**మే డే సందర్భంగా తంగళ్లపల్లి మండలం మండేపల్లి లోని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లో వేడుకలు**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**

**కార్మికులకు కార్మిక శాఖ మంత్రి వివేక్ ఫోన్ ద్వారా మే డే శుభాకాంక్షలు తెలియజేశారు**



తంగళ్లపల్లి,రాజన్న సిరిసిల్ల జిల్లా,మే 01,(విజన్ ఆంధ్ర): అన్ని రంగాల కార్మికులకు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. లిమే డే సందర్భంగా తంగళ్లపల్లి మండలం మండేపల్లి లోని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లో వేడుకలను శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. మే డే వేడుకలు ఆనాడు కార్మికుల హక్కుల కోసం పోరాడిన వారి స్ఫూర్తిగా నిర్వహిస్తున్నారని తెలిపారు కార్మికుల కష్టం, చెమట చుక్కలతో రూపు దిద్దుకున్న వస్తువులను మనం నిత్య జీవితంలో ఉపయోగిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిగ్ వర్కర్ల కోసం అసెంబ్లీలో చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేస్తున్నారని, వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కార్మికుల హక్కులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. దేశంలోని ఎన్నో పెద్ద పెద్ద ప్రాజెక్టులు కార్మికుల శ్రమ వల్ల నేటికి చెక్కు చెదరకుండా ఉన్నాయని వివరించారు.వేలాది మంది కార్మికులు పని చేస్తున్న ఆర్టీసీలో ఉన్న సమస్యలను మూడు రోజుల్లోనే సీఎం రేవంత్ రెడ్డి ముంగిపు పలికారని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఐటీఐ లను ఏటీసిలుగా అప్ గ్రేడ్ చేసిందని వెల్లడించారు. రతన్ టాటా వారితో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడి.. నూతన టెక్నాలజీకి అనుగుణంగా మండేపల్లి, రుద్రంగికి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు మంజూరు చేశారని వెల్లడించారు. కార్మిక శాఖ ఆద్వర్యంలో అందించే వివిధ పథకాలు వినియోగించాలని పిలుపు నిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న సాంకేతికతను అందిపుచ్చుకొనే కోర్సులు ఉన్నాయని, యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్మికుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడించారు. అందరికీ గౌరవం ఇవ్వాలి.మహాత్మా గాంధీజీ ప్రకారం అందరికీ సమాన గౌరవం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చట్టాలు తీసుకువచ్చి అమలు చేస్తున్నదని తెలిపారు. కార్మికులకు కనీస వసతులు కల్పిస్తుందని వివరించారు. భవన నిర్మాణ కార్మికులు కార్మిక శాఖ వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని, ఆ శాఖ ద్వారా అందించే పథకాలు, లబ్ధి పొందాలని సూచించారు. అర్హులందరూ పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో కార్మికులకు బీమా చేయిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల వారికి కూడా ప్రభుత్వం బీమా అందిస్తుందని వివరించారు. అర్హులైన వారికి త్వరలో ఇందిరమ్మ కుటుంబ బీమాను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్నదని పేర్కొన్నారు. స్థానిక పరిశ్రమలకు ఉపయోగపడే విధంగా యువత, విద్యార్థులకు శిక్షణ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అందిస్తున్నారని తెలిపారు. శిక్షణ పూర్తి అయిన తర్వాత ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయని వెల్లడించారు. శిక్షణకు యువత తప్పకుండా హాజరు కావాలని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న వారు అందరూ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిభ చూపిన పలు సంస్థలు, ఉద్యోగులు, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. వైద్య ఆరోగ్య శాఖ, బ్యాంక్ శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలిసి పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రాచారి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు, ప్రిన్సిపాల్ కవిత, సర్పంచులు సాగర్, రచన తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈనెల 2వ తారీఖున అన్ని శాసన సభ నియోజకవర్గాలు పండుగలజరుపుకోవాలి జిల్లా కలెక్టర్ హైమావతి





సిద్దిపేట జిల్లా ప్రతినిధి 01 మే : సిద్దిపేట జిల్లా కేంద్రంలో రాష్ట్రప్రభుత్వంప్రతిష్టాత్మకంగానిర్వహిస్తున్నప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్య చరణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 2వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని శాసనసభ నియోజకవర్గ కేంద్రాలలోని యోజకవర్గస్థాయి కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ మే-2వ తేదీన నిర్వహించే నియోజకవర్గ స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభ ఏర్పాట్ల గూర్చి ఆర్డీవోలు, జిల్లా అధికారులు, ఇతర శాఖల అధికారులకు జూమ్ సమావేశం ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో ఏప్రిల్ 2 న గ్రామసభ, ఏప్రిల్ 16 వ తేదీన మండల సభలను విజయవంతం చేశారని అలాగే మే 2 వ తేదీన నియోజకవర్గసభల నిర్వహణ ఏర్పాట్లను సైతం పగడ్బందిగా నిర్వహించాలని తెలిపారు. హుస్నాబాద్నియోజకవర్గ సభహుస్నాబాద్పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్ లో , సిద్దిపేట నియోజకవర్గ సభ సిద్దిపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో, దుబ్బాక నియోజకవర్గ సభ దుబ్బాక పట్టణంలోని రజనీకాంత్ ఫంక్షన్ హాల్ లో, గజ్వేల్ నియోజకవర్గ సభ గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో నిర్వహించనున్నామని తెలిపారు. అలాగే జనగాం నియోజకవర్గం పరిధిలోగల జిల్లాలోని కొమరవెల్లి, చేర్యాల, మద్దూరు మరియు దూల్మిట్ట 4 మండలాలు జనగామ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే సభలో పాల్గొని ఆయా అధికారులతో కోఆర్డినేషన్ చేసుకోవాలని తెలిపారు. హుస్నాబాద్నియోజకవర్గంలో వేరే జిల్లాలోని నాలుగు మండలాలు సంబంధించి పూర్తి డాటాను సైతం తీసుకొని అందరి సమన్వయంతో సభను నిర్వహించాలని ఆర్డీవో హుస్నాబాద్ ను ఆదేశించారు. ఈ సభల గూర్చి మంత్రులు, స్థానిక ఏంపి,ఏంఎల్ఏ, ప్రజాప్రతినిధులను, అధికారులకు ఆహ్వానం అందించాలనీ, ప్రభుత్వ పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల, గృహలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరా మహిళ శక్తి, బ్యాంక్ లింకేజి, వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపినీ, ఎన్ఆర్ ఈజీఎస్ లో చేపట్టిన పనులు, సన్నబియ్యం పంపిణీ, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, సన్న వడ్లకు బోనస్, రైతు భరోసా, రైతు రుణమాఫీ సంబంధించిన పూర్తి సమాచారాన్ని లబ్ధిదారుల నంబర్ మరియు ప్రభుత్వం అందజేసిన నిధుల గూర్చి తెలపాలని, . అలాగే ప్రభుత్వ పథకాల అమలు గూర్చి స్టాల్ లను ఏర్పాటు చేసుకోవాలన,నాచురల్ ఆర్గానిక్ ఫామింగ్ గూర్చి మీ మండలంలో ట్రైనింగ్ ఇచ్చిన అధికారులను వారిని పిలుచుకుని సభలో దాని గూర్చి ప్రజలకు తెలపాలని, అలాగే పంట మార్పిడి గురించి తెలియజేయాలని ఆదేశించారు.మే 2 వ తేదీన ఉదయం 10 గంటలకు సభ మొదలు పెట్టాలని, ఎజెండా ఐటమ్స్ వెల్ కం అడ్రస్, తెలంగాణ గీతం, వివిధ పథకాల అమలు గూర్చి ఆయా అధికారులు బ్రీఫ్ గా మాట్లాడాలని, మీరు చేసిన ప్రోగ్రామ్ గురించి మొత్తం ప్రక్రియ డాక్యుమెంట్ చెయ్యాలని ఆదేశించారు. జూన్ 2 నుండి ప్రభుత్వం అమలు చేయబోయే కొత్త పథకాల గూర్చి మీ ద్వారా ప్రజలకు తెలియజేయాలని ఆదేశిం చారు.అలాగే సభలో ప్రజలు ఏదైనా పిటిషన్ కు ఇచ్చిన స్వీకరించిపరిష్కరించాలని ఆదేశించారు.ఈ జూమ్ మీటింగ్ లో సిపిఓ దశరథ్ పాల్గొన్నారు.

## బాలల భవితకు భరోసా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబాటు

**ప్రజాపాలన-ప్రగతి కార్యక్రమాలు పకడ్బందీగా అమలు**

**విద్య, వైద్యం రంగాల్లో ప్రత్యేక చర్యలు**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



వేములవాడ,రాజన్న సిరిసిల్ల జిల్లా,మే 1, (విజన్ ఆంధ్ర): బాలల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలల భద్రత, డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల సందర్భంగా "బాల భరోసా"పై వేములవాడ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖతో పాటు వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, డీఈఐసీ కేంద్రంలో చికిత్స పొందుతున్న పిల్లలను పరిశీలించారు. మొత్తం 85 మంది పిల్లలకు వైద్య సేవలు అందించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కింద జూన్ 12 వరకు విభిన్న కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్త తొలగింపు చేపట్టామని చెప్పారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆరోగ్య పరీక్షలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. డ్రైవర్లకు వైద్య, కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, త్వరలో ప్రముఖ ఆసుపత్రుల్లో అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. వేములవాడ ఏరియా ఆసుపత్రికి అవసరమైన పరికరాలు సమకూర్చుతామని హామీ ఇచ్చారు. ఎదుగుదల లోపించిన పిల్లలకు ప్రత్యేక వైద్య సేవలు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, ఐదేళ్లలోపు పిల్లల్లో ఎదుగుదల లోపాలు ఉంటే వెంటనే అంగన్వాడీ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. చెవిటితనం, మాట్లాడలేకపోవడం, మానసిక సమస్యలు, పోషకాహార లోపం వంటి సమస్యలను గుర్తించి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఆర్‌బీఎస్‌కే వాహనం ద్వారా పిల్లలను డీఈఐసీ కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తున్నామని వెల్లడించారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. మూడేళ్ల నుంచి ఆరేళ్లలోపు పిల్లలు అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు కావాలని, కోడిగుడ్లు, బాలామృతం, పాలు వంటి పోషకాహారాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి నెల పిల్లల ఎత్తు, బరువు కొలుస్తూ ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, వైద్యులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో ఘనంగా మే డే ఉత్సవాలు



కామారెడ్డి బ్యూరో మే1 (విజన్ఆంధ్ర): కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మే డే ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, ఉపాధి శిక్షణ,ఫ్యాక్టరీ డిపార్ట్మెంట్ సెక్రటరీ ఆదేశాల మేరకు మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే)ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, షుగర్‌కేన్ చైర్మన్ ఇర్షాద్ ఉద్దీన్, జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ సహాయక కార్మిక కమిషనర్ డా. మున్నం శశి కుమార్,కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ , తాడ్వాయి విద్యార్థులు, జిల్లా కళాబృందం సభ్యులు, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి కమిటీ ద్వారా ఎంపికైన కార్మిక దినోత్సవ అవార్డులను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఉత్తమ పరిశ్రమగా బేసిస్ లాబొరేటరీస్ ఎంపిక కాగా, ఉత్తమ ఉద్యోగులుగా సయీద్ కమ్రుద్దీన్ (కార్మిక శాఖ), శ్రీమతి కృప (ఉపాధి శాఖ), రమేష్ (తాడ్వాయి)లకు పురస్కారాలు ప్రదానం చేశారు. అలాగే తాడ్వాయి ప్రిన్సిపాల్‌ను ప్రత్యేకంగా సత్కరించారు. అదేవిధంగా వివిధ కార్మిక సంఘాల నాయకులను కూడా ఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి రంగం పురోగతికి కార్మికుల కృషే పునాది అని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కార్మికులు తమ హక్కులతో పాటు విధులను కూడా సమర్థవంతంగా నిర్వర్తిస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.

## మే డే స్ఫూర్తితో పోరాడుదాం

**లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి**

**సి ఐ టి యూ నాయకులు బొడ్డు స్మరణ్**





కాటారం, మే 1 (విజన్ ఆంధ్ర) : మే డే స్ఫూర్తితో పోరాడుదామని, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలనీ, సి ఐ టి యూ నాయకులు బొడ్డు స్మరణ్ డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్మిక జెండాను సి ఐ టి యూ మండల పార్టీ ఇంచార్జ్ బొడ్డు స్మరణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు కాటారం మండల కార్యదర్శి బొడ్డు స్మరణ మాట్లాడుతూ.. 1886లో చికాగోలో 8 గంటల పని దినం కోసం కార్మికులు చేసిన పోరాటంలో పలువురు నాయకులు ప్రాణత్యాగం చేశారని, ఆ పోరాట ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కులు స్థాపించబడ్డాయని తెలియజేశారు. భారతదేశంలో 1948 ఫ్యాక్టరీ చట్టం ద్వారా 8 గంటల పని దినం అమలులోకి వచ్చింది. 1991 తర్వాత కొత్త ఆర్థిక విధానాల కారణంగా కార్మిక హక్కులు తగ్గించబడ్డాయి. సంపద కొంతమంది చేతుల్లో కేంద్రీకృతమవుతుండగా, కార్మికులు పేదరికంలోకి నెట్టబడుతున్నారని అన్నారు. భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ ప్రయోజనాల కోసం లేబర్ కోడ్‌లను తీసుకొచ్చింది. ఈ కోడ్‌ల ద్వారా పని గంటలను 12 గంటల వరకు పెంచే అవకాశం ఉందని, ఉద్యోగ భద్రత తగ్గింపు, ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగాలు పెంపు, కార్మిక సంఘాల బలహీనత, సంక్షేమ పథకాల తగ్గింపు, తెలంగాణలో కూడా పని గంటలను పెంచే చర్యలు తీసుకుంటున్నారని , తక్షణమే ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో కార్మికులు కనీస వేతనం, 8 గంటల పని కోసం సమ్మెలు చేస్తున్నారు. వారికి మద్దతుగా సి ఐ టి యూ నిలుస్తోందని అన్నారు. ఈ మే డే సందర్భంగా లేబర్ కోడ్‌ల ప్రమాదాన్ని ప్రచారం చేద్దాం, ప్రతి గ్రామంలో, ప్రతి కార్మిక వాడలో జెండాలు ఎగరవేద్దాం, కార్మిక కుటుంబాలను చైతన్యపరచుదాం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొడ్డు కిషోర్ తది తరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ ఓఆర్ఆర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం


### సిరిసిల్లకు చెందిన ఆరుగురు మృతి, మరొకరి పరిస్థితి విషమం

### జిల్లా కేంద్రంలో విషాద ఛాయలు



రాజన్న సిరిసిల్ల జిల్లా,మే 1,(విజన్ ఆంధ్ర): హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన ఆరుగురు మృతి చెందగా, మరొకరు తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. మృతుల్లో సిరిసిల్లకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బొల్లి రాంమోహన్ సోదరుడు బొల్లి రాజు కుటుంబ సభ్యులు ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనతో జిల్లా కేంద్రంలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రమాద వివరాలు తెలియగానే సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలిసిన వెంటనే బొల్లి రాంమోహన్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈ ఘటనపై సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ స్పందించి బాధిత కుటుంబాన్ని ఫోన్ ద్వారా పరామర్శించారు. అలాగే శంషాబాద్ ఏసీపీ నాగభూషణం నుంచి ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. కేటీఆర్ పీఏ మహేందర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. సిరిసిల్ల వాసుల మృతి పట్ల కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబాలకు తన సానుభూతిని తెలిపారు.

## తపస్ ప్రాంతస్థాయి అభ్యాస వర్గలో పాల్గొన్న కామారెడ్డి జిల్లా శాఖ



కామారెడ్డి బ్యూరో మే 2 (విజన్ ఆంధ్ర ): తపస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంతస్థాయి అభ్యాస వర్గంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణ శిబిరం ఉపాధ్యాయుల వ్యక్తిత్వ వికాసం, విద్యా ప్రమాణాల పెంపు, సమాజ నిర్మాణంలో పాత్రను మరింత బలోపేతం చేయుట లక్ష్యంగా జరిగింది. ఈ శిబిరంలో ప్రధానంగా విద్యార్థుల్లో నైతిక విలువలు, దేశభక్తి, మరియు జాతీయ భావాలను పెంపొందించుట పై సవివరంగా చర్చలు జరిగాయి. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు అనుసరించవలసిన పద్ధతులు, బోధనా విధానాలు, ప్రవర్తనా మార్గదర్శకాలు వివరించబడ్డాయి. "హమారి పాఠశాల హమారి తీర్థ్" అనే భావన ద్వారా పాఠశాలలను విలువలతో కూడిన పవిత్ర స్థలాలుగా తీర్చిదిద్దే దిశగా ఉపాధ్యాయులు ఎలా కృషి చేయాలో స్పష్టంగా తెలియజేశారు. రాష్ట, సంఘటన మంత్రి కానుగంటి హనుమత్ రావు రాష్ట్ర అధ్యక,కార్యదర్శులు వడ్నాల రాజశేఖర్, తెల్క పల్లి పెంటయ్యా. అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ జాతీయ పెద్దలు మహేంద్ర కపూర్ జి, గుంతా లక్మన్ జీ, పాలేటి వెంకట్ రావు,విష్ణువర్ధన్ రెడ్డి,ఈ శిబిరంలో పాల్గొని ఉపాధ్యాయులకు సమగ్ర మార్గదర్శనం అందించారు. విద్యా రంగంలో నాణ్యత పెంపు, విద్యార్థుల్లో క్రమశిక్షణ, బాధ్యతాభావం, మరియు సాంఘిక చైతన్యం పెంపొందించుటలో ఉపాధ్యాయుల పాత్రను వారు వివరించారు. ఇంకా, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చేపట్టవలసిన పోరాట పథకం, ఉద్యమ కార్యాచరణ పై చర్చలు నిర్వహించబడినవి. ఉపాధ్యాయ సంఘ బలపరిచే చర్యలు, ఐక్యతతో ముందుకు సాగే విధానాలు, మరియు హక్కుల సాధన కోసం తీసుకోవాల్సిన నిర్ణయాలపై మార్గనిర్దేశం చేశారు. ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న వివిధ సవాళ్ల నేపథ్యంలో, దేశ రక్షణలో, పౌర విధుల నిర్వర్తనలో ఉపాధ్యాయుల బాధ్యత ఎంత ముఖ్యమో వివరించారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలవాలని సూచించారు. ఈ శిబిరంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి పుల్గం రాఘవరెడ్డి కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చాటాపూర్ సత్యనారాయణ , జిల్లా బాధ్యులు సంతోష్ ,స్వామి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వారి ఉపన్యాసాలు, చర్చలు, మరియు మార్గదర్శక సూచనలు శిబిరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణ శిబిరం ఉపాధ్యాయుల్లో కొత్త ఆలోచనలకు నాంది పలుకుతూ, సేవాభావం, కర్తవ్యనిష్ఠ, మరియు దేశభక్తి పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించింది. కార్యక్రమం విజయవంతంగా ముగిసిన సందర్భంగా నిర్వాహకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

కామారెడ్డి బ్యూరో మే1 (విజన్ ఆంధ్ర): ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిర్వహించనున్న జాబ్ మేళా పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్, IAS శుక్రవారం మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఆవిష్కరించారు. ఇంటర్మీడియేట్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు విద్యార్హత కలిగిన యువతకు మార్కెటింగ్, ఫైనాన్స్, బ్యాంకింగ్, హెల్త్ కేర్, ఐటీ, బిజినెస్ సర్వీసెస్, కస్టమర్ సర్వీస్, హాస్పిటాలిటీ, డిజిటల్ మీడియా, లాజిస్టిక్స్ తదితర రంగాలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా యువజన, క్రీడల శాఖ, ఇండస్ట్రీస్ & కామర్స్ డిపార్ట్మెంట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ (ITEŹC) శాఖల ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహించబడుతోంది. ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన యువత కోసం తేదీ 07-05-2026 న నిజామాబాద్ పట్టణంలోని శ్రీరామ గార్డెన్స్ (ఆర్మూర్ రోడ్) లో జాబ్ మేళా నిర్వహించను న్నట్లు తెలిపారు. 50కి పైగా కంపెనీలు ఈ మేళాలో పాల్గొని వివిధ ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. ఈ సందర్భంగా జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు https://satg.telangana.gov.in/prajapalana/-ల వెబ్‌సైట్ ద్వారా లేదా QR కోడ్ స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా యువజన,క్రీడల అధికారి కామారెడ్డి జిల్లా కార్యాలయాన్ని లేదా 9440846682, 9618126053 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, ఆర్డీఓ గిరి, జిల్లా అధికారులు, జిల్లా యువజన క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రతా విద్యా పురస్కారాలు

**-సత్తా చాటిన హైదరాబాద్ పాఠశాలలు**




హైదరాబాద్, మే 01 (విజన్ ఆంధ్ర) : 'నేషనల్ రోడ్ సేఫ్టీ మిషన్ ఫర్ స్కూల్స్ 2025-26' కార్యక్రమం ముగింపు సందర్భంగా 'నేషనల్ రోడ్ సేఫ్టీ ఎడ్యు కేషన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025-26' ప్రదానోత్సవం ఘనంగా జరిగిందని నేషనల్ రోడ్ సేఫ్టీ మిషన్ ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తెలంగాణ నుంచి హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా నిలిచిందన్నారు. మొత్తం 53 పాఠశాలలు ఈ ప్రాజెక్టులో పాలుపంచుకోగా, వీటిలో 4 విద్యా సంస్థలు జాతీయ స్థాయి పురస్కారాలను కైవసం చేసుకున్నట్లు చెప్పారు. అలాగే 24 మంది విద్యార్థులు ఒలింపియాడ్ విజేతలుగా నిలిచారని తెలిపారు. ఈ అవార్డుల ప్రదానోత్సవంలో గౌరవ అతిథులుగా ఎన్అర్ ఎస్ఎం ప్రాజెక్ట్ డైరెక్టర్ రజనీ రాకూర్, హెరిటేజ్ స్కూల్స్, 'ఐ యామ్ ఎ టీచర్' సహ-వ్యవస్థాపకుడు మణిత్ జైన్, ఐఆర్ఎఫ్ ప్రెసిడెంట్ ఎమెరిటస్ కె.కె.కపిల పాల్గొన్నట్లు చెప్పారు.

## కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి..



సూర్యాపేట మే 01:(విజన్ ఆంధ్ర) : మే డే వేడుకలు ఘనంగా నిర్వహణ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సూర్యాపేట కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో శుక్రవారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించబడినట్లు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎస్. మానస తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికుల కృషిని కొనియాడుతూ, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, ఇండస్ట్రియల్ యజమానులకు, విద్యార్థులకు కలెక్టర్ షీల్డ్ లు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా కార్మికుల హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి జానీ పాషా, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రిన్సిపాల్ శ్రీరాములు, వివిధ శాఖల అధికారులు, కార్మిక నాయకులు, పరిశ్రమల యాజమాన్యాలు, కార్మికులు ఇతరులు పాల్గొన్నారు.

## ఆర్ఐఎస్ఎంను ప్రారంభించిన గోకుల ఎడ్యుకేషన్ ఫౌండేషన్



హైదరాబాద్, మే 01 (విజన్ ఆంధ్ర) : విద్యా రంగాన్ని భవిష్యత్ నైపుణ్యాలతో అనుసంధానించే ఒక కీలక చర్యలో భాగంగా రామయ్య యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్, రామయ్య మెడికల్ కాలేజ్, రామయ్య మెమోరియల్ హాస్పిటల్‌ను నిర్వహిస్తున్న గోకుల ఎడ్యుకేషన్ ఫౌండేషన్(మెడికల్) బెంగళూరులో రామయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్(రిస్మ్) పేరిట డీమ్డ్-టు-బి విశ్వవిద్యాలయంను ప్రారంభించడానికి, ప్రముఖ ప్రభుత్వ పరిశోధనా విశ్వవిద్యాలయమైన యూనివర్సిటీ ఎట్ అల్బనీ, స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ న్యూయార్క్‌తో భాగస్వామ్యం చేసుకున్నట్లు గోకుల ఎడ్యుకేషన్ ఫౌండేషన్(మెడికల్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ గురుచరణ్ గొల్లెర్కెరి శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూనివర్సిటీ ఎట్ అల్బనీ అధ్యక్షుడు హావిడాన్ రోడ్రిగ్జ్ తోకలసి ఆయన మాట్లాడుతూ తదుపరి తరం స్టెమ్, మేనేజ్‌మెంట్ సంస్థగా రూపుదిద్దుకున్న రిస్మ్, వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచ పరిసరాలకు విద్యార్థులను సిద్ధం చేస్తూ, పరిశోధన, వాస్తవ ప్రపంచ వినియోగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ, ప్రపంచ ప్రమాణాలతో కూడిన, పరిశ్రమలకు అనుగుణమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ విశ్వవిద్యాలయం తమ మొదటి విద్యా సంవత్సరాన్ని ఆగస్టు-26లో ప్రారంభించనుందని తెలిపారు.

## పోలీస్, హోంగార్డ్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం మే 1( విజన్ ఆంధ్ర ) ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారు నాగేశ్వర్ రావు, ఖమ్మం. టి.వెంకటేశ్వర్ రావు, ట్రాఫిక్, ఖమ్మం. డి. వేణుగోపాల్ రెడ్డి, ఖమ్మం. శ్రీనివాసరావు, ఉమెన్ .బ్రహ్మ చారి, కల్లూరు సత్యనారాయణ, బంజర. యాసిన్ మియా, ఖానాపురం హవేలి ఎస్.లోకమ్మ (హోంగార్డ్) మహబూబ్ సుభానీ (హోంగార్డ్) డి.వీరస్వామి (హోంగార్డ్) ఎం.బాబు (హోంగార్డ్) కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ లు కామరాజు, సురేష్, అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, హోంగార్డ్ కంపెనీ కామాండర్ ఈ వెంకటేశ్వర్లు, డి రమేష్ ,డి రవి , జప్త్ర. నాగరాజు, హోంగార్డ్ ఆఫీస్ నాగరాజు తదితర హోంగార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

***హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ . అప్పయ్య***




హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 01 ( విజన్ ఆంధ్ర ) హనుమకొండ జిల్లా ప్రభుత్వ గాంధీ ఆసుపత్రి లో 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమం లో భాగంగా గా జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో చైల్డ్ సాఫ్టీ వీక్ లో భాగంగా బాల భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ . అప్పయ్య మాట్లాడుతూ జిల్లా లో ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను ఆర్ బి ఎస్ కే టీంల ద్వారా గుర్తించి, ఆ పిల్లలను బాల భరోసా ద్వారా జిల్లాలోని డిక్ లో ప్రత్యేక చికిత్స అందించడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని అభివృద్ధి చెందని పిల్లలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంజీఎం సూపరిండెండెంట్ డాక్టర్ హరీష్ చంద్ర రెడ్డి , ఎంజీఎం ఆర్ ఎం ఓ డాక్టర్ మధుకర్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి ఎం . విశ్వజ, హాజరై జిల్లాలోని అభివృద్ధి చెందని పిల్లలను ఆర్ వి ఎస్ కే సిబ్బంది ద్వారా గుర్తించి బాల భరోసా ద్వారా చికిత్స అందేలా ఐ సి డి ఎస్ సిబ్బందిసహకారం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్ హనుమకొండ జిల్లా ఆర్ బి ఎస్ కే నోడల్ అధికారి డాక్టర్ బి దుర్గాప్రసాద్, సీడీపీఓలు, ఆర్ బి ఎస్ కే టీం వైద్యులు, డి ఈ ఐ సి సిబ్బంది, సూపెర్వైసోర్స్ , డిసిపియు టీం పోషణ అభియాన్ టీం తదితరులు పాల్గొన్నారు.

# స్తంభానికి కట్టేసి ప్రాణం తీశారు
# నిర్మాణ స్థలంలో కూలీ దారుణ హత్య!

**- పేట్ బషీరాబాద్‌లో అమానుషం.. భార్యతో గొడవ పడుతున్నాడని చిత్రహింసలు**

**- సైట్ ఇంజనీర్, మరో నలుగురు కూలీల అత్యుత్సాహం.. ఒకరి బలి**



పేట్ బషీరాబాద్ మే 1 (విజన్ ఆంధ్ర): నగరంలోని కుత్బుల్లాపూర్ పరిధిలో అత్యంత అమానుష ఘటన చోటుచేసుకుంది. చిన్నపాటి గొడవను సర్దిచెప్పాల్సిన వారే.. రాక్షసంగా మారి ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్నారు. పనమ్మాయిల మధ్య గొడవను సాకుగా చూపి, ఓ కూలీని రాత్రంతా సిమెంట్ స్తంభానికి కట్టేసి చిత్రహింసలకు గురిచేయడంతో అతను ప్రాణాలు విడిచిన ఘటన పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సునీల్ రామ్ (35) తన భార్యతో కలిసి కుత్బుల్లాపూర్, గోదావరి హోమ్స్ సమీపంలోని 'పామీరా మెడోస్ ప్రైడ్ ఇన్ఫ్రా' నిర్మాణ స్థలంలో కూలీగా పనిచేస్తూ అక్కడే నివసిస్తున్నాడు. ఏప్రిల్ 30వ తేదీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో సునీల్ రామ్ తన భార్యతో వ్యక్తిగత విషయాలపై గొడవ పడుతున్నాడు. అయితే, గొడవ పెద్దది కావడంతో అక్కడ న్యూసెన్స్ జరుగుతోందని భావించిన సైట్ ఇంజనీర్ ప్రసాద్, మరో నలుగురు కూలీలు కలిసి జోక్యం చేసుకున్నారు.

**కట్టేసి.. చిత్రహింసలు పెట్టి..**

పరిస్థితిని చక్కదిద్దాల్సింది పోయి, వారు అత్యుత్సాహం ప్రదర్శించారు. సునీల్ రామ్‌ను బలవంతంగా పట్టుకుని, తీవ్రంగా కొడుతూ నిర్మాణంలో ఉన్న భవనం వద్దకు తీసుకెళ్లారు. అక్కడ ఉన్న ఒక సిమెంట్ స్తంభానికి కొబ్బరి తాడుతో అతన్ని బంధించారు. అంతటితో ఆగకుండా, తీవ్ర గాయాలపాలైన సునీల్ రామ్‌ను అదే స్థితిలో రాత్రంతా వదిలేసి వెళ్లిపోయారు.

**ఉదయాన్నే విగతజీవిగా..**

శుక్రవారం (మే 1) ఉదయం 9 గంటల సమయంలో సునీల్ భార్య వెళ్లి చూడగా, అతను స్పృహ లేకుండా పడి ఉన్నాడు. పరిశీలించగా అప్పటికే సునీల్ మృతి చెందినట్లు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించింది. రాత్రంతా కట్టేయడం వల్ల కలిగిన గాయాలు, సరైన వైద్యం అందకపోవడంతోనే సునీల్ మరణించినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది.

**పోలీసుల రంగ ప్రవేశం**

సమాచారం అందుకున్న వెంటనే పెట్ బషీరాబాద్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) తన బృందంతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పంచనామా నిర్వహించిన అనంతరం పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ దారుణానికి ఒడిగట్టిన సైట్ ఇంజనీర్ ప్రసాద్‌తో పాటు మరో నలుగురు కూలీలపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకునేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి.

# సంగారెడ్డి జిల్లాలో పని చేయడం గొప్ప అనుభూతి

**- అభివృద్ధి పథంలో జిల్లా పురోగతికి కృషి**

**- నూతన కలెక్టర్ ప్రతీక్ జైన్**



సంగారెడ్డి, విజన్ ఆంధ్ర బ్యూరో (మే 01)సంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహించడం ఎంతో గొప్ప అనుభూతిని కలిగించిందని, జిల్లాతో ఏర్పడిన అనుబంధం ఎన్నటికీ మర్చిపోలేనిదని ఇటీవల బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. రహదారులు, భవనాల ప్రత్యేక కార్యదర్శిగా ప్రావీణ్య బదిలీపై వెళ్లిన సందర్భంగా గురువారం రాత్రి కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆమెకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇదే వేదికపై నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్‌కు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొని, బదిలీ పై వెళ్లిన కలెక్టర్ ప్రావీణ్య సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రావీణ్య మాట్లాడుతూ, తాను జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి కింది స్థాయి ఉద్యోగి నుంచి ప్రతి శాఖాధికారి వరకు అందరూ సంపూర్ణ సహకారం అందించారని తెలిపారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో అందరి సహకారం ఎంతో కీలకంగా నిలిచిందన్నారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికలను ఎలాంటి ఆటంకాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించగలిగామని చెప్పారు. సంగారెడ్డి జిల్లాకు సమర్థవంతమైన అధికారి కలెక్టర్‌గా రావడం సంతోషకరమని, ఆయన నాయకత్వంలో జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. అధికారులు ఇదే సమన్వయంతో నూతన కలెక్టర్‌కు సహకరించాలని సూచించారు. నూతన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ప్రావీణ్య జిల్లా కలెక్టర్‌గా తనదైన ప్రత్యేక ముద్ర వేశారని కొనియాడారు. జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్య సాధనకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రావీణ్యతో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకు న్నారు. ఆమె సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, రెవెన్యూ, ట్రెసా. ఇనియన్.అధ్యక్షులు గంగాధర్.కిరణ్ కుమార్ టీఎన్జీఓ తదితర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర అపారం

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 01 ( విజన్ ఆంధ్ర ) : సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర అపారమని, వారి కృషి వల్లనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారము కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు కార్మిక శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ కార్మిక దినోత్సవ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్మికులు పరిశ్రమ చేస్తేనే సమాజం దేశ అభివృధి జరుగుతుందని అన్నారు. చట్ట ప్రకారం పారిశ్రామిక యజమానులు తప్పని సరిగా కనీస వేతనాలను చెల్లించి వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు కృషి చేయాలన్నారు. 14 సంవత్సరాల లోపు వయస్సు గల బాల బాలికలు ప్రమాదకరమైన పరిశ్రమల లో పని చేయడము చట్ట రీత్యా నేరమన్నారు. యువతను వృత్తి నైపుణ్యం కొరకు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ లో శిక్షణ నిచ్చి ఉపాది అవకాశాలు మెరుగు పరచవలసినదిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ద్వార అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పతకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యజమానులు కార్మికుల సేవలను స్మరించుకుంటూ, వారి హక్కులు సంక్షేమంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. కార్మిక దినోత్సవం సందర్భంగా విశేషమైన సేవల గుర్తింపు గా సరళ బయ్యని, మేనేజింగ్ డైరెక్టర్ , రాడికల్ బయో అర్గానిక్స్ లిమిటెడ్ ఉత్తమ యాజమాన్య అవార్డు ప్రశంసాపత్రంతో పాటు సన్మానం చేశారు. యాదయ్య, సహాయ కార్మిక అధికారికి ఉత్తమ అధికారిగా, షేక్ రహమాన్ కు రక్షిత బాలుడు ప్రత్యేక విభాగ పురష్కారం అందించారు. కార్మిక దినోత్సవం సనదర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటా చారి, జాడ్ పి సి ఇ ఓ సుదీర్, సహాయ కార్మిక కమిషనర్ వాల్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను పక్కదోవ పట్టిస్తున్నారు

**- కాంగ్రెస్ పాలనలో రైతులు సంతోషంగానే ఉన్నారు**

**- రైతుల పేరు మీద బీజేపీ రాజకీయలబ్ధి పొందుతుంది**

**- కేంద్రం విధించే పరిమితుల వల్ల రైతులు నష్టపోతున్నారు**

**- రికార్డు స్థాయిలో ఎక్కడలేని విధంగా వరి ధాన్యం కొంటున్నాం**

**- ప్రణాళిక బద్ధంగా కొనుగోలు జరుగుతోంది**

**- కేంద్రం విధించే పరిమితుల వల్ల రైతులకు ఇబ్బందులు**


**- సాంకేతిక సమస్యల వల్ల కొంత జాప్యం**

**- అన్నదాతలు ఆందోళన చెందవద్దు**

**- ప్రతి గింజా కొంటాం.. నిజమైన రైతులు ఓపిగ్గానే ఉన్నారు**

**- రాజకీయ లబ్ధికోసం కొన్ని పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయి**

**- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి కీలక వ్యాఖ్యలు**



నిజామాబాద్ మే01:( విజన్ ఆంధ్ర) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తుంటే బీజేపీ,బీఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధికోసం రైతులను పక్కదోవ పట్టిస్తున్నారని నిజామాబాద్ రూరల్ నియోజవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఆందోళన చెందవద్దన్నా నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూడ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా రికార్డుస్థాయిలో పంట కొనుగోలు చేపడుతున్నామన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ కూడా రైతుల వద్దకు వెళ్లి వడ్లు కొంటున్న దాఖలాలు లేవని విమర్శించారు. కావాలంటే పక్కనే ఉన్న మహారాష్ట్రలో చూసిన సరే ధాన్యం కొనుగోలు లేదన్నారు. యాప్ కారణంగా వరి కొనుగోలు లో కొంత జాప్యం జరిగిందని దానిని పరిష్కరించి రైతులకు అసౌకర్యం లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో దాదాపు 800 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేపడుతున్నామని చెప్పారు. అందులో PACS,IKP,IDCMS సంస్థలకు అవకాశం ఇస్తూ ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. 3 లక్షల 41 వేల సన్నరకం వడ్లు, 50 వేల దొడ్డు రకం వడ్లు కలిపి ఇప్పటి వరకు మొత్తం 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ. 291 కోట్లు నగదును రైతులకు జమ చేయడం జరిగిందన్నారు. ఇలా ప్రతి శాఖల అధికారులను సమన్వయంతో చేస్తూ.. దాదాపు 239 రైస్ మిల్లులను చేసి పంట కొనుగోలు కొనసాగుతుందన్నారు. అటు మొక్కజొన్న పంటను సైతం కేంద్రం కొనుగోలు చేయలేమని చేతులెత్తేస్తే.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి రూ. 2400 మద్దతు ధరతో కొనుగోలు చేపడుతుందన్నారు. ఇలా రైతు మేలుకోరి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు . గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కోతల పేరిట రైతులను నిలువునా దోపిడీకి గురిచేశారని మండిపడ్డారు. కొనుగోలు పేరుతో రైతుల దోచుకున్నారని ధ్వజమెత్తారు. ఇక బీజేపీ నాయకులు అనవసరపు రాద్ధాంతాలకు దిగుతున్నారని.. నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులను పొట్టనబెట్టుకున్న బీజేపీకి రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణలో ఉన్న 8 మంది బీజేపీ ఎమ్మెల్యే లు ఇక్కడి ఓట్లతో గెలిచి బీజేపీ పాలిత రాష్ట్రాలకు పనిచేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ఎమ్మెల్యేలకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రం బీజేపీ పాలిత రాష్ట్రాలకు నిధులు ఇస్తున్నట్లుగా తెలంగాణకు సైతం నిధులు ఇప్పించేలా కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలని హితవు పలికారు. కాబట్టి రైతులు ఎవ్వరు కూడా ఆందోళన చెందవద్దని రాజకీయ లబ్దికోసం పనిచేసే బీజేపీ,బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతు పండించే ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎలాంటి ఆందోళన లేకుండా రైతులు ఉండాలని పేర్కొన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ఒక విషన్ తో ముందుకూ వెళ్తున్నారని.. ఈ క్రమంలో ఓర్వలేక కొన్ని రాజకీయ పార్టీలు బురదజల్లే ప్రయత్నం చేస్తుంటాయని వాటిని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో ఏఎంసి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్,డిసిసి ప్రధాన కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, పొలసాని శ్రీనివాస్, ఉమ్మాజి నరేష్, సర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మునిపల్లి సాయి రెడ్డి, సిరికొండ,నిజామాబాద్ రూరల్ సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు చందర్ నాయక్,మోహన్, డివిజన్ నంబర్ 1 కార్పొరేటర్ అగ్గు భోజన్న, హన్మండ్లు, రాంచందర్ గౌడ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కోకాకోలా కంపెనీ వద్ద ఘనంగా 'మే డే'



మల్కాజిగిరి, మే 1,(విజన్ ఆంధ్ర) : ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో మౌలాలి కోకాకోలా కంపెనీ వద్ద మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు,ఐఎన్‌టియుసి జెండాను ఆవిష్కరించి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న, సీనియర్ నాయకులు హమీద్, ఫారుక్, మంద భాస్కర్ మాది గ, చందు, ముక్తార్, ప్రేమ్, మల్కాజ్గిరి యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్, మహిళా నాయకురాలు మహమూదా, యాకూబ్, సయ్యద్, లక్ష్మణ్, హరీష్, నాని, గ్రేటర్ హైద రాబాద్ హిందుస్థాన్ కోకాకోలా మార్కెటింగ్ గ్రోత్ రిప్రజెంటేటివ్ ఎంప్లాయీ యూనియన్ తరపున సంజీవ్ రెడ్డి (అధ్యక్షుడు), చంద్రశేఖర్ (వర్కింగ్ అధ్యక్షుడు), వసంత్ కుమార్, శివశంకర్ అనిల్ కుమార్, దిలీప్, ఖాజా పాషా, డి.కుమార్ పాల్గొన్నారు

## ఇద్దరు పిల్లలతో ఓ గృహిణి అదృశ్యం



మల్కాజిగిరి, మే 1,(విజన్ ఆంధ్ర): కుటుంబ కలహాల కారణంగా ఓ మహిళా ఇంట్లో ఎవరికీ చెప్పకుండా తన పిల్లలతో కలిసి బయటకు వెళ్లి, అదృశ్యమైన సంఘటన నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొత్తూరు యాదగిరి కుమారుడు కొత్తూరు నరేష్ (37) ఓ డ్రైవర్. తన భార్య పూజ (33) తో గత నెల 27 వ తేదీన గొడవ జరిగింది. 29న నరేష్ డ్యూటి కి వెళ్ళి ఇంటికి రాత్రి 11 గంటల సమయంలో వచ్చి చూసే సరికి తన భార్య పూజ, కుమారుడు కార్తీక్ (12) , కూతురు తనూజ (8) ఇంట్లో కనిపించ లేదు. వెంటనే తన భార్యకి కాల్ చేయగా ఫోన్ స్విచ్చాఫ్ అని వచ్చింది. బాధితుడు వెంటనే నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .

## డాక్టర్ చిలుకు స్వామికి శ్రమశక్తి అవార్డు ప్రదానం




హైదరాబాద్, మే 01 (విజన్ ఆంధ్ర) : మే డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డులలో భాగంగా సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షునిగా సేవలు అందజేస్తున్న చిలుకు స్వామికి రాష్ట్ర ప్రభుత్వం అవార్డు ప్రధానం చేసింది. శుక్రవారం రవీంద్రభారతిలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఈ అవార్డును ప్రధానం చేశారు. ఆలేరు మండలం షారాజిపేట గ్రామ నివాసి అయిన స్వామి ఒకవైపు రైల్వే ఉద్యోగిగా పనిచేస్తూనే గ్రామంలో ఎయిడ్స్ పట్ల అవగాహన రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ గ్రామ యువకులను చైతన్య పరుస్తున్నారు. వీరి సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వ కార్మిక శాఖ మేడే సందర్భంగా శ్రమశక్తి అవార్డుకును అందజేశారు. చిలుక స్వామికి ఈ గౌరవం లభించడం పట్ల పలువురు రైల్వే ఉద్యోగులు, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# కాజీపేట మండలంలో ఘనంగా మేడే ఉత్సవాలు



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 01 ( విజన్ ఆంధ్ర ) : కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాన్ని వెంటనే గద్దదించాలని హనుమకొండ జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ అన్నారు. హనుమకొండ జిల్లాలోని మా కాజీపేట మండలంలోని వివిధ గ్రామాలలో మే డే 141 మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ పాల్గొని మాట్లాడుతూ కార్మికులు శ్రమజీవులు కొట్లాడి పోరాటాల ద్వారా సాధించుకున్న 8 గంటల పని దినాలను సాధించుకుంటే నేడు కేంద్ర ప్రభుత్వం తిరిగి 12 గంటలు 18 గంటల పని విధానం ముందుకు తీసుకు రావడానికి 44 కార్మిక చట్టాలుగా ఉన్న లేబర్ కోడ్లను నాలుగు కోట్లుగా విభజించి కార్మికుల పొట్టన కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసినారు కనీస వేతనం జీవో ప్రకారం ఇవ్వడం లేదన్నారు. బొంతుగుట్ట 343 సర్వే నంబర్లు భూ పోరాట కేంద్రం వద్ద మేడే జెండాను ఎగురవేసి మాట్లాడినారు, ఈ కార్యక్రమంలో పెట్ మండల కార్యదర్శి మాలో శంకర్ నాయక్ రాంపూర్ గ్రామంలో ఎర్రజెండాను ఎగరవేసినారు, ఆర్ ఎన్ ఆర్ కాలనీ లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునగాల బిక్షపతి వేసినారు ఏ ఆర్ కాలనీ నందు జెండాను ఎగురవేసి ఘనంగా మేడే జరుపుకున్నారు పాల్గొన్న సీపీఐ నాయకులు రాంపూర్ గ్రామ శాఖ కార్యదర్శి మునిగాల స్వామి ఆర్ఎన్ఆర్ కాలనీ కార్యదర్శి మనెమ్మ, ఓర్సు ప్రణీత, మాలోత్ కమల, రాజేశ్వరి, గుండె నాగరాజు, కారు ఉపేందర్, మునిగాల విజయ్ కుమార్, వెంకటయ్య, వక్కల ప్రతిభ, ఏ ఆర్ ఆర్ కాలనీ కార్యదర్శి సాలా కుల సరూప, సిపిఐ కాజిపేట్ మండల సహాయ కార్యదర్శి పరిగెల కుడి స్వామి, నిర్మాణ కార్మిక సంఘం బి ఓ సి జిల్లా ప్రధాన కార్యదర్శి రాస మల్ల కుమార్, బండ్లోజు రాజమణి, బైరపాక పూలమ్మ, లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు..

# కార్మికులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే



హనుమకొండ జిల్లా ప్రతినిధి ,మే01(విజన్ ఆంధ్ర ): అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో పలు ప్రాంతాలు పాల్గొని కార్మిక జెండా ఎగురవేశారు.మొదటగా ఆర్టీసీ కార్మికులు ఆధ్వర్యంలో హనుమకొండ డిపో-1 లో ఏర్పాటు చేసిన వేడుకలో పాల్గొన్నారు.తరువాత హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐఎన్టియుసి ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకలలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ తో కలిసి పాల్గొన్నారు.అనంతరం వడ్డేపల్లి చెరువు ప్రాంతంలో ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన మే డే వేడుకలో హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఇటీవల ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం వేగంగా స్పందించి మంత్రివర్గ సమావేశం ద్వారా పరిష్కార చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు.నియోజకవర్గంలోని ప్రతి కార్మికుడికి అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఆయన, కష్టకాలంలో ఒక సోదరుడిలా పక్కన ఉంటానన్నారు. కాజీపేట ప్రాంత కార్మికుల కోసం భవన నిర్మాణానికి ఇప్పటికే స్థలం కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్మిక సంఘాల ప్రతినిధులు మట్టపల్లి రామకోటి, నటరాజ్, మాజీ కార్పొరేటర్ నాగరాజు, గొట్టిముక్కల రమాకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక"



నిర్మల్ జిల్లా, మే 01,(విజన్ ఆంధ్రా); ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల నాల్గవ తేదీ నుంచి తొమ్మిదో తేదీ వరకు రైతు వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర మంత్రులు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులు ఇతర ఉన్నతాధికారులతో కలిసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాలు, వరి ధాన్యం కొనుగోలు, జన గణన స్వీయ నమోదు, నీట్ పరీక్షల నిర్వహణ, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ప్రణాళిక ప్రకారం అన్ని కార్యక్రమాలు నిర్వహించి, రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తామని చెప్పారు. రేపటి రోజున ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నియోజక స్థాయి సభలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్ణీత సమయానికి పకడ్బందీగా పూర్తి చేస్తామని అన్నారు. ఇప్పటికే జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు వివరించారు. సీఎంఆర్ డెలివరీ ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం పకడ్బందీగా అమలవుతుందని, ఈ పథకంలో భాగంగా కూలీలకు ఉపాధి కల్పిస్తున్నట్లు వివరించారు. జనగణలో భాగంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ విసిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, డిఆర్డిఓ విజయలక్ష్మి, పౌర సరఫరాల అధికారి, మేనేజర్ లు రాజేందర్, సుధాకర్, డిఎంహెచ్ఓ రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల మే 01 (విజన్ ఆంధ్ర) : ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసి సమావేశం మందిరంలో ఉపాధి హామీ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి గ్రామంలో కనీసం 150 మందికి ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు.కూలీలకు వేజ్ రేట్ పెరిగేలా పనులు జరగాలని పేర్కొన్నారు.ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ట్రాక్ షీట్‌ను క్రమం తప్పకుండా నిర్వహించి, రోజువారీగా అప్‌డేట్ చేయాలని ఆదేశించారు.ఉపాధి హామీ పనిలో భాగంగా పాఠశాలల్లో,టాయిలెట్స్, కాంపౌండ్ వాల్లు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు.ప్రతి గ్రామ పంచాయతీలోని నర్సరీలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.గ్రామ స్థాయిలో కమ్యూనిటీ సోక్ పిట్స్‌ను పెద్ద సంఖ్యలో అమలు చేయాలని సూచించారు.జాబ్ కార్డ్‌ను ఆధార్ కార్డుతో అనుసంధానం చేసి ఈ- కేవైసి. తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీడీఓలు క్షేత్ర స్థాయిలో ఉండి పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, డి.ఆర్.డి.ఓ మూసాయిదా బేగం,ఆయా మండలాల ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది



సూర్యాపేట మే 01:(విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీ కార్మికులకు అండగా ఉంటుందని కార్మికుల సమస్యలపై నిరంతరము కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐఎన్ టియుసి ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య అన్నారు. మే డే సందర్భంగా శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని జమ్మిగడ్డ విద్యుత్ కార్యాలయం, వాటర్ సప్లై యూనియన్, సెంట్రింగ్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్,మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ వద్ద ఐఎన్ టియుసి ఆధ్వర్యంలో జరిగిన మేడే ఉత్సవాల్లో పాల్గొని వారు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్మాణం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అనుబంధ సంఘాలకు ప్రత్యేకంగా కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని, అలాగే ఐఎన్ టియుసికి కూడా కార్యాలయము ఏర్పాటు చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, నాయకులు చింతమల్ల రమేష్,అబ్దుల్ రహీం, వీరన్న నాయక్,బైరు వెంకన్న, పోలగాని బాలు గౌడ్, బండారు వెంకన్న, అన్నమయ్య రాము,నరేందర్ నాయుడు, కోడి శివ, పంతంగి దశరథ,చొక్కయ్య, కౌన్సిలర్ లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, రాపర్తి శ్రీను, సంఘం నాయకులు వెంకన్న,సమ్మి,రఫీ,నిమ్మల వెంకన్న,మనోజ్ రెడ్డి, దశరథ రెడ్డి, బూర్గుల వెంకన్న, వీరమల్లు, రాము తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

**- ఎస్ఎస్‌సీ టాపర్లను ఘనంగా సత్కరించిన**
**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 1 ( విజన్ అంద్ర ) : విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో, మార్చి 2026లో నిర్వహించిన ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన జిల్లాలోని 17 ప్రభుత్వ, జెడ్పీ, కేజీబీవీ పాఠశాలల విద్యార్థుల కోసం ప్రత్యేక సత్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టాపర్ విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, ఎస్ఎస్‌సీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించిన ప్రతి విద్యార్థికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయం జీవిత ప్రయాణంలో మొదటి మెట్టు మాత్రమేనని పేర్కొంటూ, తమ అభిరుచులు, ఆసక్తులకు అనుగుణంగా భవిష్యత్తు కోర్సులను ఎంపిక చేసుకోవాలని సూచించారు.విద్యార్థులు ఒత్తిడికి లోనవకుండా, స్వయంగా తమ లక్ష్యాలను నిర్ణయించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని అన్నారు. అదే పట్టుదల, కృషిని ఇంటర్మీడియట్ చదువులో కూడా కొనసాగిస్తే మరింత ఉన్నత విజయాలు సాధించగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సమాజానికి ఆదర్శంగా నిలిచేలా విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మరింత ఆత్మవిశ్వాసం పెరిగి, రాబోయే విద్యా సంవత్సరాల్లో మరిన్ని విజయాలు సాధించేందుకు ప్రేరణ కలిగిందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు భావోద్వేగంతో మాట్లాడుతూతమ విజయాల వెనుక ఉన్న అసలైన శక్తి ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల నిరంతర ప్రోత్సాహం అని పేర్కొన్నారు. వారి మార్గదర్శకం, సహనం, వల్లే ఈ స్థాయికి చేరగలిగామని కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల సమక్షంలో ఈ విధంగా సన్మానం పొందడం తమకు గొప్ప గౌరవంగా భావిస్తున్నామని, ఇది తమ భవిష్యత్ లక్ష్యాల సాధనకు మరింత ప్రేరణనిచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్, ఏఎంఓ డా. బండారు మన్మోహన్, ఇతర అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.సత్కారం పొందిన టాపర్ విద్యార్థుల వివరాలు: కోక సిరి చందన, బొంతల సృజన, అమిరిశెట్టి చిన్ముద్ర, కర్ణే శరణ్య, మేకల లక్ష్మీ ప్రసన్న, వాసరి మహేష్, దుంప పూజిత, అదునూరి అక్షర, గడ్డం అకృతి సింధుజ, కక్కెర్ల నందిని, గుడికందుల శ్రీవాణి, అరిక్ చందనా, జాలిగాపు రమ్యశ్రీ, కుర్మ లాస్యప్రియ, పంచగిరి హర్షిత, జక్కుల శివకుమార్, బసాని అన్విత.

# కలం కార్మికులే సమాజానికి దిక్సూచి

**- పనిగంటలకు అతీతంగా ప్రజాసేవలో**
**నిత్యం అంకితభావం**
**- మే డే సందర్భంగా (కలం కార్మికులు)**
**జర్నలిస్టులకు శుభాకాంక్షలు**
**- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్**
**రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్**




ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, మే 1(విజన్ ఆంధ్ర) : సమాజానికి కళ్లు చెవుల్లా నిలిచే జర్నలిస్టులు పనిగంటలకతీతంగా ప్రజాహితానికి అంకితమై సేవలందిస్తున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్- బీ - 2843) రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ పేర్కొన్నారు. మే డే దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకలు గౌరవప్రదంగా, ఉత్సాహభరితంగా సాగాయి. ముందుగా జర్నలిస్టు అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి, వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ.. జర్నలిజం అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు, అది ఒక బాధ్యత, ఒక త్యాగం, ఒక నిరంతర యజ్ఞమని పేర్కొన్నారు. సాధారణ కార్మికులకు ఎనిమిది గంటల పని పరిమితి ఉన్నప్పటికీ, జర్నలిస్టులకు మాత్రం సమయం అనే పరిమితి ఉండదన్నారు. అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా, ఆసుపత్రిలో బాధిత కుటుంబంతో ఉన్నా, సంఘటన స్థలంలో ఉన్నా.. ప్రజల కోసం ఎప్పుడైనా సిద్ధంగా ఉండాల్సిన వృత్తి జర్నలిజమని స్పష్టం చేశారు. కలం కార్మికులు సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా నిలుస్తారని, వారి కృషి లేకపోతే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుకోవడంలో ఆలస్యం జరుగుతుందని తెలిపారు. నిజాలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర అపారమని, వారి అంకితభావం సమాజ అభివృద్ధికి పునాది అని కొనియాడారు. అయితే, ఇంతటి సేవలందిస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తగిన జీతాలు లేకపోవడం, అక్రిడిటేషన్ కార్డుల ఆలస్యం, ఇండ్ల స్థలాల లేమి, హెల్త్ కార్డుల అవసరం, పిల్లలకు ఉచిత విద్య, వృద్ధాప్యంలో భద్రత కోసం పెన్షన్లు ఇలాంటి కీలక అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మే డే సందర్భంగా జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగితేనే తమ హక్కులను సాధించగలరని, ఐక్యతే వారి అసలైన బలం అని పిలుపునిచ్చారు. కలం శక్తి ఒకటైతే సమాజాన్ని మారుస్తుందనే విశ్వాసంతో అందరూ ఒకే వేదికపై నిలబడాలని సూచించారు. కలం కార్మికుల ఐక్యతే వారి బలం, వారి సేవే సమాజానికి వెలుగని అన్నారు.

**మధుసూధన్ కు టీడబ్ల్యూజేఎఫ్ నివాళి**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సీపీఆర్ఓ మధుసూదన్ ... జర్నలిస్టుగా ఖమ్మం జిల్లాలో అనేక సేవలందించారని, వారి అకాల మరణం జర్నలిస్టు లోకాన్ని కలచివేచిందని, మధుసూదన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మధుసూదన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుపాటి మాధవరావు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మధుశ్రీ, అర్షద్, జిల్లా నాయకులు షేక్ జానీ పాషా, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, టిబివిజిఏ అధ్యక్షులు ఫయాజ్, సెక్రటరీ గణేష్, కొమిరె నాగేశ్వరరావు, కె. కిరణ్, గోపీ, కొరకొప్పుల రాంబాబు, షకీల్, గోపాలకృష్ణ, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేటలో ఘనంగా ప్రపంచ మే డే వేడుకలు

**- కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**
**- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**
**- కార్మిక సంఘాల భవనానికి రూ.10 లక్షల గ్రాంట్**
**- నాయిని రాజేందర్ రెడ్డి వెల్లడి.**



కాజీపేట, మే 1 ( విజన్ ఆంధ్ర ) : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా కాజీపేట బాపూజీ నగర్ చౌరస్తాలో ప్రపంచ మే డే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. కాజీపేట కార్మిక సంఘాల గౌరవ అధ్యక్షుడు మైసరపు సిరిల్ లారెన్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కార్మికులు, ఆటో డ్రైవర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై మే డే జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు.ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర అత్యంత కీలకమైందని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కాజీపేట పాలు కార్మిక సంఘాల యూనియన్ల సభ్యులతో పాటు ట్రై సిటీ ఆటో యూనియన్ సభ్యులకు వ్యక్తిగత భీమా సదుపాయం కల్పించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్మికుల అభ్యున్నతికి కీలక హామీలు కాజీపేట ఆల్ యూనియన్ మరియు కాజీపేట ట్రై సిటీ ఆటో యూనియన్ సభలో ఎమ్మెల్యే పలు సంక్షేమ హామీలను ప్రకటించారు.కార్మిక సంఘాల భవన నిర్మాణానికి రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించే దిశగా చర్యలు ట్రై సిటీ ఆటో యూనియన్ సభ్యుల్లో 100 మందికి గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్సులు, ట్రాన్స్‌పోర్ట్ బ్యాడ్జీలు త్వరితగతిన మంజూరు చేయించే చర్యలు వెనుకబడిన కార్మికుల పిల్లలకు రాజీవ్ యువశక్తి పథకం ద్వారా విద్యా రుణ సౌకర్యం కల్పించేందుకు సహకారం ఈ సందర్భంగా కాజీపేట కార్మిక సంఘాల నాయకుడు గౌరవ అధ్యక్షుడు మైసరపు సిరిల్ లారెన్స్, మాట్లాడుతూ .కార్మిక సంఘాల కోసం ప్రత్యేక భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే సహకారంతో రూ.10 లక్షల గ్రాంట్ విడుదలైనట్లు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు సహకరిస్తున్నారని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పలువురు నాయకుల హాజరు కార్యక్రమంలో హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. అజీజ్ ఖాన్ , 62వ డివిజన్ కార్పొర జక్కుల రవీందర్, 63 డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి, కార్పొరేటర్ మైనార్టీ నాయకుడు ఎం.డి. అంకూస్, 47వ డివిజన్ మాజీ అధ్యక్షుడు దొంగల కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ట్రై సిటీ ఆటో యూనియన్ అధ్యక్షుడు గడిపె , శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి నర్మెట మధుకర్, కోశాధికారి జెరిపోతుల వెంకన్న, ఎర్ర రాజేష్, కాజీపేట ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ సంఘం అధ్యక్షుడు పోగుల జాక్సన్, సురేష్, కుమార్, ఇనుగాల సంతోష్ పెయింటర్ యూనియన్ ఉపాధ్యక్షులు దార్ల రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శికనకం శివ కుమార్, తదితర కార్మిక సంఘాల ప్రతినిధులు, దార్ల రాజుకుమార్, గరిగె శివ, నీలం బాను, బొబ్బిలి నాగరాజు, నాగ మహేష్, సల్లూరి నాగేశ్వర్, మైనార్టీ నాయకులు బిలాల్ తదితరులు హాజరై కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కాజీపేట కార్మిక సంఘాల నాయకుడు యూనియన్ గౌరవ అధ్యక్షుడు మైసరపు సిరిల్ లారెన్స్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మిక పోరాట స్ఫూర్తి చిహ్నమే మేడే

**- కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం**
**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి**
**తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**
**- హనుమకొండ మండలంలో ఘనంగా మేడే**



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే, 01 ( విజన్ ఆంధ్ర ) హనుమకొండ/గుండ్ల సింగారం/ పలువేల్పుల : శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా శ్రమ గౌరవం కోసం కార్మిక పోరాట స్ఫూర్తి చిహ్నం, కార్మికుల రక్తంతో రాసిన చరిత్రే మేడేనని, కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం 140వ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా శుక్రవారం హనుమకొండ మండలంలోని గుండ్లసింగారం, డబ్బాలు, పలువేల్పుల పలు ప్రాంతాల్లో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగా గుండ్ల సింగారంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, డబ్బాలు లో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, పలువేల్పులలో సిపిఐ హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, ఓఆర్ఆర్ బ్రిడ్జి వద్ద హనుమకొండ మండల సహాయ కార్యదర్శి గుంటీ రాజేందర్ లు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుండ్ల సింగారంలోని సురవరం సుధాకర్ రెడ్డి కాలనీలోని సిపిఐ కార్యాలయం ఎదుట అరుణ పతాకాన్ని ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఎగురవేశారు. అనంతరం తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ 1886న చికాగోలో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా 8 గంటల పని దినం కోసం కార్మికులు సాగించిన పోరాటంలో చికాగోలోని హేమార్కెట్ స్క్వేర్‌లో కార్మికులు శాంతియుత ర్యాలీ చేస్తుండగా, కార్మిక ఉద్యమాన్ని అణిచివేసేందుకు పెట్టుబడిదారులు పోలీసులతో కార్మికులపై కాల్పులు జరిపించడం జరిగిందని, ఈ హింసాకాండలో ఎంతో మంది కార్మికులు చనిపోయారని, అదేవిధంగా అనేక మంది కార్మికులు గాయపడ్డారని, ఆ కార్మికుల రక్త దర్పణం నుండి కార్మికుల ప్రాణత్యాగాల, ఐక్యత నుండి పుట్టిందే ఎర్ర జెండా మేడే అని అన్నారు. ఆ పోరాట ఫలితమే కార్మికులకు హక్కులు సిద్ధించాయని కొనియాడారు. కాని కేంద్ర బిజెపి ప్రభుత్వం 140 సంవత్సరాలకు పైగా కార్మికులు ఎన్నో పోరాటాలు ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసి 4 కోడ్ లుగా తీసుకరావడం జరుగుతుందన్నారు. అంటే సామాన పనికి సమాన వేతనం అడిగే హక్కు, సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు ఇలా చెప్పుకుంటూ పోతే కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేయడంతో పాటు 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతుందన్నరని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేయడం అంటే దేశంలో అన్ని రంగాలలో పని చేస్తున్న 55 కోట్ల కార్మికులను మోసం చేసి ఆధాని, అంబానీ పెట్టుబడి కార్పొరేట్ శక్తులకు దేశ చేస్తూ సంపాదను అప్పనంగా అప్ప చెప్పి కార్మికవర్గాన్ని బానిస యుగానికి తీసుకుపోయే కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. కార్మికులందరు ఏకతాటిపైకి వచ్చి కార్మిక హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు.ఈ మేడే కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి, మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, మండల సహాయ కార్యదర్శి గుంటీ రాజేందర్, నాయకులు పొనుగోటి రాముగోపాల్ చారి, పూజారి అమృతయ్య, పొక్కుల సదానందం, గొర్రె నందిని, మామునూరి దామోదర్, గుడికందుల శివ, పూజారి నరేందర్, మాలోత్ మంగ, నలువల సంధ్య, తాటికంటి మమత, తాటికొండ ప్రశాంత్, గుంటీ రజిత, బొమ్మకంటి మహేష్ తదితరులతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమెరికా యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం!

**- సిపిఐ (ఎంఎల్) పి రంగారావు**



ఖమ్మం, మే 1( విజన్ ఆంధ్ర ) : మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడాలని అరబ్ దేశాల్లో ఆయిల్ కంపెనీలపై ఆధిపత్యం కోసం అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ పై చేస్తున్న యుద్ధానికి వ్యతిరేకంగా కార్మికులు పోరాటాల నిర్వహించాలని పి రంగారావు పిలుపునిచ్చారు. ఈరోజు ఖమ్మం నగరంలోని 140 మేడే సందర్భంగా కైకొండయిగూడెం బల్లేపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో మేడే జెండాలు ఆవిష్కరించుకొని ఎన్టీఆర్ సర్కిల్లో రంగారావు చే జెండా ఆవిష్కరణ చేసి అనంతరం సభ నిర్వహించడం జరిగింది ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పి రంగారావు పాల్గొని మాట్లాడుతూ చికాగో అమరవీరులు చిందించిన రక్తంతో తడిసిన ఎర్రజెండే మేడే జెండా 8 గంటల పని దినం అమలు చేయాలని, పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలని, పని స్థలాల్లో మెరుగైన పరిస్థితులు కావాలని, పెట్టుబడిదారుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన రోజే మే డే అని అన్నారు. ప్రపంచంలో తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి అమెరికా సామ్రాజ్యవాదం అరబు దేశాలలో ఆయిల్ పై ఆధిపత్యం చలాయించడానికి ఇజ్రాయిల్ని ఉపయోగించుకొని ఇరాన్ పై దాడి చేయడం దుర్మార్గమైనదని ఈ యుద్ధం వల్ల భారతదేశంలో ఉన్నటువంటి పేదవాళ్లకు కార్మిక వర్గానికి నష్టాలు ఏర్పడుతున్నాయని దేశంలో అనేక మందిని నిరుద్యోగులుగా తయారు చేస్తున్నటువంటి స్థితి నేడు ఉన్నదని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాల నిర్వహించాలని వారు పిలుపునివ్వడం జరిగింది టియుసి ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి జి రామయ్య పాల్గొని మాట్లాడుతూ 1886 సంవత్సరంలో మే 1న శ్రామిక వర్గ,కార్మిక వర్గ పోరాట దినంగా పాటించాలని నిర్ణయించారన్నారు. కార్మికుల త్యాగంతో, రక్త తర్పణతో ఎరుపెక్కిన జెండానే సుత్తి కొడవలి జెండా,కార్మిక జెండా అన్నారు. ఆ పోరాట ఫలితమే ప్రపంచవ్యాప్తంగా నేడు ఎనిమిది గంటల పని దినం అమలవుతున్నది అన్నారు. మే డే స్ఫూర్తి కి భిన్నంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి, రక్తతర్పణతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సవరించి, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చిందన్నారు. మేడే పోరాట స్ఫూర్తితో నేడు కార్మిక వర్గంపై పెరుగుతున్న పనిభారానికి, పనిగంటల పెంపుకి, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. అనంతరం అమరయ్య హోటల్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు కార్మికులు ఎర్రజెండాలు చేత పట్టుకొని భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ ప్రదర్శనలో నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి అమెరికా యుద్ధోన్మాదాం నశించాలి సమాన పనికి సమాన వేతన ఇవ్వాలని నినాదాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు )రాష్ట్ర కార్యదర్శి శిరోమణి సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం నగర కార్యదర్శి శోభ. పి వై ఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శి భరత్ పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ టి యు సి ఐ ఖమ్మం నగర కార్యదర్శి కే శ్రీనివాస్ నాయకులు పేరబోయిన వెంకన్న బొమ్మకంటి రమేష్ జలగం రాంబాబు శ్రీను చంద్రయ్య గొడుగు రాంబాబు యాకూబ్ కృష్ణ దాసు తిరుపయ్య రామరాజు శోభన్ సైదులు నాగరాజు ఆనందరావు ప్రసాదు పాక లింగయ్య వెంకన్న అర్జున్ అరుణోదయ జిల్లా అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ జిల్లా నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## జోడెడ్ల బండ్ల బాటసారి జీవనమే మానవ ప్రయాణం

**- రచన శివ చరణ్ నాయుడు తరాల**



విజన్ ఆంధ్ర(01) హైదరాబాద్ : ఆనాడు జోడెడ్లతో ముళ కట్టె పట్టుకొని కిర్రు చెప్పుల మోతలతో, మనిషి ప్రయాణం బహు దూరపు బాటసారిగా అలుపు లేకుండా సాగిపోయేది, ఆనాడు చుట్టూ ప్రాణ వాయువులు ఇచ్చే పచ్చటి అడవులు, గుర్రాలు ఒంటెలు, అడవి పందులు ఇలా ఎన్నో రకమైన జంతువులు, నిండా పచ్చదనంతో కేరింతల మోతలతో కనపడేవి, నాడు గ్రామీణ వాతావరణం ఎడ్ల బండి మనిషి అవసరాలకు, మానవ ఆర్థిక వనరుగా ప్రధాన పాత్ర పోషించేది, కాలం మారింది మనిషి జీవన విధానంలో వేగం పెరిగి పచ్చని నీడ కరువై రవాణా వ్యవస్థ కాలుష్య రోగాలతో, ఈఅంతరిక్ష యుగంలో జీవన బండిని లాగించ వలసి వస్తుంది, జోడు ఎడ్లతో బండ్లు ప్రారంభమైన మూలాలను గుర్తు చేసుకుంటే, కాలుష్యం లేదు. కష్టం ఉన్న సరదా నిచ్చేది, సాంస్కృతికి అచ్చు గుద్దినట్టు కనిపించేది, ఆ జోడెడ్లతో తోడైన స్నేహాలు ఎన్నో మరుపు లేని బాట సారులుగా, అనురాగపు ఆత్మీయతలు సంత రించుకుంటూ కొనసాగేవి.

## కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి..

**- మాజీ మంత్రి పువ్వాడ**



ఖమ్మం, మే 1 ( విజన్ ఆంధ్ర ) : ఎంతో కష్టపడి అన్ని దేశాలలో లక్షలాదిగా కార్మికులు ఉద్యమాలు చేసి సాధించుకున్నది మేడే అని తెలిపారు. అనేక రంగాల్లో కార్మికులు తన చమటను చిందించి పని చేస్తున్నారని దేశం,రాష్ట్ర, మానవ ప్రగతికి కార్మికులు ఎంత ముఖ్యమని కార్మికులు పనిచేయటం ఆపేస్తే మొత్తం ప్రపంచం స్తంభిస్తుందని అన్నారు. కార్మికుల త్యాగాలు, వాళ్ళ కష్టాన్ని యావత్ సమాజం గుర్తించాల్సిన అవసరం ఉంది..బీఆర్ఎస్ హయాంలో కెసిఆర్ పదేళ్ల పాలనలో కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు కు శ్రీకారం చుట్టారు.కార్మికుల వెల్ఫేర్ బోర్డు ద్వారా అనేక విధాలుగా ఆదుకున్నాం.. కార్మికుడు పొరపాటున చనిపోతే, గాయపడితే పిల్లల చదువు, పెళ్లిళ్లకి ఆ వెల్ఫేర్ బోర్డు ద్వారా సహాయం అందించాం.. కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రామికులు,కష్టజీవుల కష్టాలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు పేదవాళ్ల గురించి పట్టించుకునే ప్రభుత్వం కాదు అని ఏద్దేవా చేశారు. కార్మికుల పక్షాన నిలవాల్సిన అవసరం ఉంది కార్మికుల పక్షాన అండగా ఉండేందుకు బీఆర్టియు సిద్ధంగా ఉండాలి. బీఆర్టియు పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహించాలి కార్మికులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా ఉంటుంది అని హామీ ఇచ్చారు.

## జిల్లా ఆసుపత్రిలో 'బాల భరోసా' కార్యక్రమం నిర్వహణ



కామారెడ్డి బ్యూరో మే1(విజన్ఆంధ్ర) : మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖపోషణ అభియాన్, ఆరోగ్య శాఖ ఆర్ బి ఎస్ కే సంయుక్తంగా ప్రజాపాలనప్రగతి నివేదిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం జిల్లా ఆసుపత్రిలో 'బాల భరోసా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, 0–5 సంవత్సరాల లోపు చిన్నారుల్లో పెరుగుదల లోపాలు, అంగవైకల్యాలు, మానసిక సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు, రిఫరల్, సూచనలు అందించడం ద్వారా వారిని సాధారణ స్థితికి తీసుకురావచ్చని తెలిపారు. జిల్లాలోని 13 ఆర్.బి.ఎస్.కె బృందాలు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, అంగన్వాడీ టీచర్లు 42 ప్రశ్నల ఆధారంగా గుర్తించిన చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించాయి. అవసరమైన వారికి జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేసి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతున్నదని కార్యక్రమం మొదటి రోజున జిల్లా ఆసుపత్రిలో 31 మంది రిఫర్ అయిన చిన్నారులకు అవసరమైన చికిత్స, మందులు అందజేశారు. చిన్నారుల పెరుగుదల లోపాలకు గల కారణాలను కలెక్టర్ అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి రవీందర్,ఆర్డీవో ఎన్.వి గిరి, ఆర్ బి ఎస్ కే వైద్యులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్ రావ్, ఆర్ బి ఎస్ కే రోహిత్, సిడిపిఓలు, సూపర్వైజర్లు, డీసీపీ ఓ, పోషణ అభియాన్ కోఆర్డినేటర్, అంగన్వాడీ టీచర్లు, ఆసుపత్రి సిబ్బంది,చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా యావత్ తెలంగాణ కార్మికులకు , శ్రమైక జీవులకు కార్మిక దినోత్సవశుభాకాంక్షలు..

**- మంత్రి పొన్నం ప్రభాకర్**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే, 1 : తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి గా తెలంగాణ ఆర్టీసీ కార్మికులందరికీ హృదయ పూర్వక కార్మిక దినోత్సవ శుభాకాంక్షలుభవిష్యత్ లో మీ హక్కుల సాధనకు ఐక్యంగా ఉంటూ ప్రభుత్వ సానుకూలత ను వినియోగించుకుంటూ ఎదగాలని రవాణా శాఖ పేద ప్రజలకు లైఫ్ లైన్ గా ఉండాలని కార్మికులందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు


## నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా మండల కాంగ్రెస్ నేతలు .



జూలూరుపాడు మే 3 (విజన్ ఆంధ్ర ) జూలూరు పాడు మండలం లో యల్లంకి గార్డెన్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బానోతు నవీన్ రాథోడ్–భవిత వివాహ కార్యక్రమానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, ఓబీసీ జిల్లా చైర్మన్ అల్లాడి నరసింహారావు, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి గోపు రామకృష్ణ (ఆర్కే నాయుడు), జూలూరుపాడు మండలం సేవదళ్ అధ్యక్షుడు వాంకుడోత్ కిషన్ నాయక్, పాపిన్ని జనార్దన్, రోకటి రమేష్, గ్రామీణ వైద్యులు, యు నరసింహారావు, నరేందర్, మెంతుల కృష్ణ, నగేష్ , గుగులోత్ శ్రీను, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## హోటల్ అమోఘం ను ప్రారంభించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 01 ( విజన్ ఆంధ్ర ): ఉమ్మడి ప్రకాష్ తనయుడు



అఖిల్ ప్రారంభించిన అమోఘం హోటల్ సుబేదారి ఫారెస్ట్ ఆఫీసు ఎదురుగా ఈరోజు ఉదయం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రిబ్బాన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం దయాకర్ రావు మాట్లాడుతూ కస్టమర్లే దేవుళ్ళుగా భావించి, కస్టమర్లకు రుచికరమైనటువంటి నాణ్యమైన ఆహార పదార్థాలు అందించి, కస్టమర్ల మన్ననలు పొందాలన్నారు. అనంతరం అఖిల్ మాట్లాడుతూ ట్రై సిటీ లో అత్యంత రక్షితమైనటువంటి వెరైటీ టిఫిన్స్ ను అందిస్తామని, కస్టమర్లకు నాణ్యమైన ధరలకు క్వాలిటీతో ఆహార పదార్థాలు అందిస్తామని,హోటల్లో క్యాటరింగ్ సౌకర్యం కూడా అవైలబుల్ గా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల్ కుటుంబ సభ్యులు, స్థానిక బిఆర్ఎస్ కార్యకర్తలు, ఆరూరి రవి, ఈశ్వర్, నరేష్, సుధాకర్, మణికంఠ సోమన్న, బోనగిరి రంగన్న,గట్టు రవి,సముద్రాల వెంకటేశ్వర్లు,శివ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య**



బోడుప్పల్,మే01(విజన్ ఆంధ్ర) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 12 వ డివిజన్ చెంగిచెర్ల ద్వారక నగర్ కాలనీ ఫేస్ 1లో శనివారం రూ.18 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య హాజరై మేడ్చల్ జిల్లా బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్ లతో కలిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యతలో ముందున్నదని స్పష్టం చేశారు. ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా, శుభ్రమైన వాతావరణం కల్పించడంలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణం కీలకమన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో చెత్త, బురద సమస్యలు తగ్గి కాలనీల్లో జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అలాగే కాలనీల్లో ఇంకా అవసరమైన అభివృద్ధి పనులను ప్రభుత్వం దశలవారీగా చేపడతామని తెలిపారు. ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్,కాలనీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి,డివిజన్ వాసులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు మరో అవకాశం ఫీజుపై 25% రాయితీ

**-మే 1 నుంచి జూలై 31 వరకు చెల్లింపులకు ప్రత్యేక రాయితీ**

**- ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్**



సిద్దిపేట, విజన్ ఆంధ్ర , మే 1: రాష్ట్రంలోని ప్లాట్ల యజమానులకు తెలంగాణ ప్రభుత్వం మరోసారి ఊరట కల్పించింది. పెండింగ్లో ఉన్న లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) ఫీజుల చెల్లింపులపై 25 శాతం భారీ రాయితీని ప్రకటిస్తూ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని కమిషనర్ అశ్రిత్ కుమార్ తెలిపారు. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ జారీ చేసిన జి.ఓ. నంబర్ 131 ప్రకారం ఈ రాయితీ అమల్లోకి వస్తుందని ఆయన వెల్లడించారు. ఎల్ఆర్ఎస్2020 కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్లాట్ యజమానులకు ఈ సదుపాయం వర్తిస్తుంది. 2026 మే 1 నుంచి జూలై 31 వరకు మూడు నెలల కాలంలో ఫీజులు చెల్లించే వారికి మాత్రమే ఈ రాయితీ అందుబాటులో ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సాధారణ మరియు మధ్య తరగతి ప్రజలకు ఆర్థికంగా ఊరటనివ్వడంతో పాటు, ఏళ్లుగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో వేల సంఖ్యలో ఉన్న ప్లాట్ల యజమానులు లాభపడే అవకాశం ఉందని, ఈ అరుదైన అవకాశాన్ని వినియోగించుకొని తమ ఆస్తులను క్రమబద్ధీకరించుకోవాలని కమిషనర్ సూచించారు.

## జూలూరుపాడు లో సీపీఐ, ఏఐటీయుసీ ఆధ్వర్యం లో140 వ మే డే ఉత్సవాలు.

**- కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి**

**- శ్రామిక జన గుండె చప్పుడు మేడే .. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్**





జూలూరుపాడు మే 2 విజన్ ఆంధ్ర జూలూరుపాడు మండల కేంద్రంలో మే డే సందర్భంగా మే 1 న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా దేశంలోని సమస్త కార్మికులు, కూలీలు, ఉద్యోగులు, అసంఘటిత రంగ కార్మికులు మరియు నిరుద్యోగ యువత కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ పిలుపునిచ్చారు జూలూరుపాడు మండల వ్యాప్తంగా సీపీఐ,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా 140వ మేడేను ఘనంగా నిర్వహించారు భగత్ సింగ్ కాలనీ, పపకొల్లు ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్మిక జెండాను సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ ఎగురవేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే డే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) ఆవిర్భావం కార్మికుల హక్కుల కోసం జరిగిన గొప్ప పోరాటాల ఫలితమన్నారు . 19వ శతాబ్దంలో అమెరికాలో కార్మికులు రోజుకు 1216 గంటలు పని చేయాల్సి వచ్చేదని . దీనికి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కోసం భారీ ఉద్యమాలు ప్రారంభమయ్యాయని, 1886 మే 1న, అమెరికాలోని చికాగో నగరంలో వేలాది కార్మికులు సమ్మెకు దిగారు. ఈ ఉద్యమం సమయంలో జరిగిన హేమార్కెట్ ఘటన లో పోలీసులు కాల్పులు జరపడంతో పలువురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ప్రపంచ కార్మిక ఉద్యమానికి చారిత్రక మలుపు ఇచ్చిందన్నారు . ఆ తర్వాత 1889లో అంతర్జాతీయ కార్మిక సంఘాల సమావేశంలో, మే 1ను ప్రతి సంవత్సరం అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా పాటించాలని నిర్ణయించారన్నారు. మే డే అనేది కార్మిక వర్గం సాధించిన హక్కుల, త్యాగాల, పోరాటాల చరిత్రను గుర్తుచేసే రోజు అని అన్నారు . 8 గంటల పని విధానం, కనీస వేతనం, కార్మిక హక్కులు ఇవన్నీ కార్మికుల దీర్ఘకాల పోరాటాల ఫలితాలు అన్నారు. కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు ఎస్ కే నాగుల్ మీరా యాలంకి మధు గుండె పిన్ని మధు సిరిపురపు వెంకటేశ్వర్లు గార్లపాటి వీరభద్రం చెరుకుమల్ల రాజేశ్వరరావు యాస రోశయ్య అనుమల అశోక్ గుడిమెట్ల సీతయ్య కంచర్ల రాఘవేంద్రరావు ఎస్కే కరిముల్లా సిలివేరి నరసింహారావు, నిమ్మటూరి లచ్చయ్య పత్తిపాటి మహేష్ కొండా వీరయ్య తాత నరసింహారావు పొన్నెకంటి వెంకటేశ్వరరావు పాలెపు ప్రభాకర్ చాట్ల రామనాథం హలావత్ భద్రూ వల్ల మల సామేలు చీమకుర్తి సంతోష్ ఊడల శ్రీనివాస్ కొట్టి శ్రీనివాసరావు , సట్టు రామారావు గుగులోతూ కీర్య శ్రీనివాస్ గౌడ్ బడుగు వీరస్వామి బరగడ రమేష్ పసుపులేటి పవన్ కల్లోజి నరసింహారావు , ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, కాలిపర్లు

**-3న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో అందించనున్న ఎన్ఎస్ఎస్**



హైదరాబాద్, మే 01 (విజన్ ఆంధ్ర) : నారాయణ సేవా సంస్థాన్(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మే 3న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో భారీ ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ శిబిరం నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు ప్రశాంత్ అగర్వాల్ శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో ముందుగా ఎంపికైన 745 మంది దివ్యాంగులకు మొత్తం 815 నారాయణ మాడ్యులర్ కృత్రిమ అవయవాలు, కాలిపర్లు ఉచితంగా అందించనున్నట్లు చెప్పారు. సీఎస్ఆర్ భాగస్వాములతో కలిసి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో నిపుణులైన వైద్యులు అవయవాల అమరికతో పాటు, వాటి వినియోగంపై శిక్షణ కూడా ఇస్తారని చెప్పారు. ఈ శిబిరం ద్వారా దివ్యాంగులకు స్వావలంబన, ఆత్మవిశ్వాసం పెంపొందించడం లక్ష్యమని సంస్థ తెలిపారు. ఈ సమావేశంలో సంస్థ పేట్రన్ అల్కా చౌదరి, హైదరాబాద్ ఆశ్రమం హెడ్ మహేంద్ర సింగ్ రావత్, శిబిర ఇన్చార్జ్ హరి ప్రసాద్ లడ్డా తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారుల ఎంపిక నుండి అవయవాల అమరిక వరకు ప్రతిదీ నిపుణుల పర్యవేక్షణలో జరుగుతుందని తెలిపారు. వారికి సరైన శిక్షణ కూడా అందిస్తామని చెప్పారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు మేలు

**- జిల్లా కలెక్టర్ హరిత**



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి( విజన్ ఆంధ్ర ) మే: 01 ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు తమ వ్యవ్సాయ క్షేత్రాలను సారవంతం చేసుకోవచ్చని కలెక్టర్ హరిత అన్నారు. శుక్రవారం జిల్లాలోని సిర్పూర్ టి మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం ద్వారా మంజురైన చేపల చెరువును (ఫిష్ పాండ్ ) కూలీలు చేపడ్తున్న పని ప్రదేశాన్ని జిల్లా గ్రామీనాభివృద్ధి శాఖ అధికారి దత్తారావుతో కలిసి కలెక్టర్ హరిత సందర్శించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 10 గంటలలోపే పనులు ముగించుకోవాలని వేడిగాలుల దృష్ట్యా రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాది హామీ పథకం ద్వారా రైతులు తమ వ్యవసాయ చేలను సారవంతంగా చేసుకోవచ్చన్నారు. రైతులు వ్యవసాయమే కాకుండా ప్రత్యామ్నాయ దిశగా ఆలోచించాలన్నారు. ఫిష్ పాండ్ ఏర్పాటులో చేపలు పెంచడం ద్వారా రైతులకు మరింత ఆర్థిక లబ్ది చేకూరుతుందన్నారు. రైతులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ఉపాది హామీ పథకం ద్వారా కులీలలో ఫిష్ పాండ్ పనులు చేసుకోవచ్చన్నారు. చేపల పెంపకమే కాకుండా నీటి మట్టాన్ని పెంచుకోవచ్చన్నారు. అధికారులు, కూలీల సంక్షేమ దృష్ట్యా పని ప్రదేశంలో నీడా, త్రాగు నీరు, వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో వుండేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా కూలీలకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమములో సిర్పూర్ టి, ఎం పి డి ఓ, స్థానిక సర్పంచ్ ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.


## పదివ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన వశిష్ఠ విద్యా మందిర్.

***విద్యార్థుల ను అభినందించి శుభాకాంక్షలు తెలిపి ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ప్రిన్స్ పాల్ - శ్రీనివాసరావు.***




జూలూరుపాడు మే 2 విజన్ ఆంధ్ర జూలూరుపాడు మండలం పడమట నర్సాపురం గ్రామ పంచాయతీ లో , దాదాపు 25 సంవత్సరాలుగా వశిష్ఠ విద్యా మందిరం స్థాపించబడింది. అప్పుడినుండి ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తు ల కు , బంగారు బాటలు వేసిన విద్యా సంస్థగా పేరొందిన వశిష్ట విద్యా మందిర్ తద్వారా స్థానిక విద్యార్థుల తల్లిదండ్రుల మన్నలను పొందిన ఏకైక విద్యాసంస్థగా మండలం లో మంచి పేరు తెచ్చుకున్న వశిష్ట విద్యా మందిర్ కు 2025 – 2026 విద్య సంవత్సరానికి గాను పదివ తరగతి పరీక్ష ఫలితాల్లో 498 మార్కుల తో ఎస్.కె యాస్మిన్ పాఠశాల ప్రథమ స్థానం 476 మార్కులు సాధించి జి వైష్ణవి ద్వితీయ స్థానం సాధించగా మిగతా వారు వంద శాతం ఉత్తీర్ణత సాధించి మండలం లో పాఠశాలకు మంచి ఘనత సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించి , ఆశీసులు అందించిన ప్రిన్స్ పాల్ శ్రీనివాసరావు , వశిష్ట విద్యా సంస్థ పదివ తరగతి వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి కారణమైన పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన వశిష్ట విద్యా మందిర్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు నమ్మకం మీది బాధ్యత మాది అంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తూ విద్యార్థుల పై ప్రశంసల వర్షం కురిపించారు.

# మద్యం సిండికేట్ మాయ




- ఆదేశాలు కాగితాలపై, నియంత్రణ మాత్రం సిండికేట్ చేతుల్లో...
- బెల్ట్ షాపులకు అక్రమంగా తరలిస్తూ కోట్లు కొల్లగొడుతున్న కేటుగాళు
- కొత్తగూడెం పాల్వంచ లో అనధికారికంగా 2 వేల బెల్ట్ షాపులు
- మామూళ్ల మత్తులో జోగుతున్న ఎక్సైజ్ శాఖ

కొత్తగూడెం బ్యూరో మే 02(విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మద్యం వ్యాపారం చుట్టూ సిండికేట్ దందా బహిర్గతమవుతోందనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.అధికారికంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వేలం విధానం,నియంత్రణ చర్యలు ఉన్నప్పటికీ,నేలమీద పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.కొంతమంది వ్యక్తులు దశాబ్దాలుగా ఈ రంగాన్ని తమ ఆధీనంలో ఉంచుకుని,బినామీ వ్యవస్థల ద్వారా అక్రమంగా లాభాలు ఆర్జిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ప్రతి సంవత్సరం మద్యం దుకాణాల కేటాయింపుకు భారీ స్థాయిలో డిపాజిట్లు స్వీకరించి,లాటరీ విధానంలో లైసెన్సులు ఇస్తోంది.వేల మంది అభ్యర్థులు కోట్ల రూపాయలు పెట్టుబడిగా పెట్టి పాల్గొన్నా, చివరకు కొద్దిమంది చేతుల్లోనే వ్యాపారం కేంద్రీకృతమవుతుండటం అనుమానాలకు తావిస్తోంది.లైసెన్స్ ఎవరికైనా వచ్చినా,చివరికి ఆ షాపుల నిర్వహణ మాత్రం అదే సిండికేట్ చేతుల్లోకి వెళ్లిపోతుందనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలోని కొత్తగూడెం,పాల్వంచ, చుంచుపల్లి,లక్ష్మీదేవిపల్లి తదితర ప్రాంతాల్లో బెల్ట్ షాపులు విస్తారంగా పెరిగాయి.అధికారికంగా అనుమతి లేని ఈ దుకాణాలు గ్రామాల నుంచి పట్టణాల వరకు ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయి.ఒక్క పాల్వంచ ప్రాంతంలోనే వందల సంఖ్యలో, మొత్తం నియోజకవర్గంలో 1000 నుంచి 2000 వరకు బెల్ట్ షాపులు ఉన్నాయనే అంచనాలు వినిపిస్తున్నాయి.కిరాణా దుకాణాలు,టీ షాపులు,పాన్ దుకాణాలు వంటి చోట్ల కూడా మద్యం విక్రయాలు జరుగుతుండటం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది.నిబంధనల ప్రకారం రాత్రి 10 గంటల వరకు పనిచేయాల్సిన వైన్ షాపులు స్థానికంగా రాత్రి 8:309:00గంటలకే మూసివేయబడుతున్నాయి. శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో తీసుకున్న ఈ నిర్ణయం,వాస్తవానికి బెల్ట్ షాపుల వ్యాపారాన్ని పెంచేందుకు దోహదపడుతోందనే విమర్శలు ఉన్నాయి.వైన్ షాపులు మూసిన తర్వాత కూడా మద్యం కోసం ప్రజలు బెల్ట్ షాపులవైపు మళ్లుతున్నారు.ఈ పరిస్థితిని సిండికేట్ వర్గాలు లాభంగా మలుచుకుంటున్నాయని సమాచారం. కొన్ని వైన్స్ షాప్ ల నుండి నేరుగా క్వాటర్ కి 10 నుంచి 20 రూపాయల ఫుల్ బాటిల్ కి 50 నుంచి 70 రూపాయలు అదనపు చార్జీతో నేరుగా మద్యం బెల్ట్ షాపుల్లో లకు విక్రయాలు జరుగుతున్నాయి.బెల్ట్ షాపులో ఈ ధర ఎమ్మార్పీ ధరలకు మించి భారీగా వసూళ్లు జరుగుతున్నాయి.ఒక్క క్వార్టర్‌పై ₹50 నుంచి ₹60వరకు, ఫుల్ బాటిల్‌పై ₹100 నుంచి ₹120వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.రోజువారీ కూలీలు,కార్మికులు ఈ ధరల భారంతో ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.కష్టపడి సంపాదించిన డబ్బు అక్రమ వ్యాపారుల చేతుల్లోకి వెళ్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని వైన్స్ నిర్వాహకులు సిండికేట్‌గా ఏర్పడి, మార్కెట్లో కొన్ని బ్రాండ్ల కొరత సృష్టించి, బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.బినామీ పేర్లతో దుకాణాలు నడిపించడం,అక్రమంగా సరఫరా చేయడశీ,భారీ లావాదేవీలు జరపడం వంటి చర్యలు ఈ దందా స్థాయిని స్పష్టంగా చూపిస్తున్నాయి.ఇంత పెద్ద ఎత్తున అక్రమ వ్యాపారం జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖలైన ఎక్సైజ్,పోలీస్,రెవెన్యూ విభాగాలు సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.తనిఖీలు జరుగుతున్నాయని అధికారులు చెబుతున్నా,చిన్న కేసులతోనే పరిమితమవుతున్న చర్యలు సిండికేట్‌ను మరింత బలపరుస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.అధికారుల నిర్లక్ష్యం,మామూళ్ల వ్యవస్థ కారణంగా ఈ దందా కొనసాగుతోందనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. బెల్ట్ షాపుల్లో 24 గంటలు మద్యం అందుబాటులో ఉండటం సామాజిక సమస్యలకు దారి తీస్తోంది. ముఖ్యంగా రాత్రివేళల్లో మద్యం మత్తులో వ్యక్తులు అల్లర్లు సృష్టించడం వల్ల మహిళలు,వృద్ధులు బయటకు రావడానికి భయపడుతున్నారు.శాంతిభద్రతల సమస్యలు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.యువత మద్యానికి బానిసలవుతుండటం కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది.ఇంకా కొన్ని ప్రాంతాల్లో కల్తీ మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే గుసగుసలు వినిపిస్తున్నాయి.స్థానికంగా తయారు చేసిన మద్యం బ్రాండ్ల పేర్లతో విక్రయించడం ద్వారా ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ నేపథ్యంలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని,మద్యం విక్రయాల్లో పారదర్శకత తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి సిండికేట్ వ్యవస్థను నిర్మూలించాలని,గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.జిల్లాలో మద్యం వ్యాపారంపై నియంత్రణ సాధ్యమవుతుందా?లేక సిండికేట్ ఆధిపత్యం కొనసాగుతుందా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి

- అదనపు కలెక్టర్ శ్రీజ
- నైపుణ్యాభివృద్ధితోనే ఉపాధి అవకాశాలు
- టామ్‌కామ్, ఏటీసీ సేవలను వినియోగించాలి




ఉమ్మడి ఖమ్మం జిల్లా, మే 1(విజన్ ఆంధ్ర) : కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మే డే వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు భావజాలానికి నిలయంగా ఉండి అనేక మంది నాయకులను అందించిందని తెలిపారు. తమ హక్కుల కోసం పోరాడటం కమ్యూనిస్టు భావజాలం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కార్మిక రంగంలో మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉన్నప్పటికీ, కార్మిక సంఘాలలో వారు చురుకుగా పాల్గొనడం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ కార్మిక చట్టాల ప్రకారం హక్కులు ఉంటాయని చెప్పారు. స్వాతంత్ర్యం తర్వాత గత 80 ఏళ్లలో కార్మికుల జీవన ప్రమాణాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని, పేదరికాన్ని తగ్గించడంలో విద్య కీలక పాత్ర పోషించిందన్నారు. కుల, మత, ఆర్థిక భేదాలు లేకుండా అనేక మంది విద్య ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. ప్రస్తుతం కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయని, ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో కార్మికులకు మెరుగైన సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎనిమిది గంటల పని విధానం కచ్చితంగా అమలు కావాలని, పని సమయం తర్వాత ఉద్యోగులను ఇబ్బంది పెట్టకూడదని, ఎవరి శ్రమనూ దోపిడీ చేయరాదని అన్నారు. ఇటీవలి కాలంలో మానవ శ్రమ విలువ తగ్గుతున్నదని, ఈ పరిస్థితి మారాలని సూచించారు. మనిషిని మనిషిగా గౌరవించినప్పుడు ప్రత్యేక కార్మిక చట్టాల అవసరం తగ్గుతుందని, "పని దైవం" అనే భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలని చెప్పారు.కార్మిక సంక్షేమ పథకాలు కచ్చితంగా అమలు కావాలని, అనర్హులకు లబ్ధి అందకుండా చూడాలని, ప్రజల సొమ్మును సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు సూచించారు. విదేశీ ఉపాధి కోసం టామ్‌కామ్ ద్వారా భాషా శిక్షణ, స్థానిక నిబంధనలు, అవసరమైన నైపుణ్యాలు అందించి, కార్మికులకు రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లా నిరుద్యోగ యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం నైపుణ్యాలు ఉన్నవారికి ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, ఆధునిక అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించేందుకు ఏటీసీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్మిక కుటుంబాల్లో నిరుద్యోగులు టామ్‌కామ్, ఏటీసీ, డీఈఈటీ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. గత ఏడాదిలో కార్మిక శాఖ పలు కార్యక్రమాల ద్వారా 7,498 మంది కార్మికులకు రూ.35 కోట్లు 38 లక్షల విలువైన సహాయం అందించిందని వెల్లడించారు. అనంతరం 2025-26 సంవత్సరానికి సంబంధించిన కార్మిక శాఖ విజయాల పుస్తకాన్ని అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప కార్మిక శాఖ కమీషనర్ కె. విజయభాస్కర రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి యన్. మాధవి, సంబంధిత అధికారులు, వివిధ శాఖల అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మహత్యలు

- మానసిక బలహీనతలే కారణం
- ఆర్థిక భారం మోయలేక ఒకరు
- కుటుంబ కలహాలతో మరొకరు
- వ్యసనాలకు బానిసై ఒకరు
- ప్రేమ విఫలమై మరొకరు ఒకరు
- అనుమానస్పదంగా ఇంకొకరు





**చర్ల, మే 1(విజన్ ఆంధ్ర):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో మంగళవారం తీవ్ర విషాదం నెలకొంది. మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో ఓ యువ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. కేవలం 20 ఏళ్ల ప్రాయంలోనే విధి నిర్వహణలో ఉన్న యువకుడు ఇలా తనువు చాలించడం స్థానికులను దిగ్భ్రాంతికి గురిచేసింది, ఇది ఆత్మహత్యగా పోలీసులు నిర్ధారణ చేశారు, మండలంలో గడిచిన ఏడాదిగా ఆత్మహత్యల పరంపర కొనసాగింది, గత కొంతకాలాకితం చర్ల మండలంలో అటవీశాఖకు చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగి గోదావరి బ్రిడ్జిపై దూకి ఆత్మహత్య, చెట్టుకురేసుకుని ఒక గిరిజనుని ఆత్మహత్య, కలివేరులు మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య, ఓ హిజ్రా పురుగుల మందు తాగి ఆత్మహత్య , చర్ల మండల కేంద్రంలో ఇంట్లో ఒక వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య, పానీపూరి బండి నడిపే ఒక వ్యక్తి బాత్రూంలో ఉరివేసుకొని ఆత్మహత్య ,సత్యనారాయణపురంలో ప్రేమ విఫ్లమై మరో వ్యక్తి పురుల మందు తాగి ఆత్మహత్య , మొన్న ఇదే సత్యనారాయణపురంలో పోస్ట్ మాస్టర్ ఉరి వేసుకొని ఆత్మహత్య, ఇలా చెప్పుకుంటూ పోతే ఆత్మహత్యల పరంపర గడిచిన కొన్ని నెలల్లోనే కొనసాగింది, మళ్లీ ఆత్మహత్యల వైపు మనిషి ఆలోచన విధానం మరలింది, మంచి దైనందిక జీవనం లో మనిషి చేస్తున్న పనులు వారి జీవన మరణాలపై ఎందుకు ప్రభావం చూపుతున్నాయి, ఎక్కడ లోపం ఎందుకు శాపం మండల వ్యాప్తంగా వరుస ఆత్మహత్యలకు బలమైన కారణాలు ఏమిటి, గడచిన సంవత్సర కాలంలోనే సుమారు 10 ఆత్మహత్యలు జరిగాయి, చర్ల మండలంలో జరగటం శోచనీయం, ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా కానరాని ఆత్మహత్యలు ఎన్నో వుండే ఉంటాయి, అసలు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు మానసిక పరిపక్వత చెందని అనాగరిక ఆలోచన విధానం ఆత్మహత్యలకు పురి కొలుపుతోందా,ఆత్మహత్య నేరం అని తెలిసి బలవన్మరణం పొందే ఈ చర్యలు ఎంతకాలం ,చర్ల మండలంలో ఏం జరుగుతుంది. ఇంత బలహీనమైన మనస్తత్వాలకు గల ప్రధాన కారణం ఏంటి , పరిమళించాల్సిన వీరి జీవితాలు పరితపించిపోయి ఆత్మహత్యల వైపు దారి వెతకడానికి గల అసలు కారణం నిపుణుల అంచనా ప్రకారం ఇది ఒక మానసిక రుగ్మత అని తెలుస్తుంది. ఆత్మహత్య నేరం ఆత్మహత్య అనేకంటే ఇచ్ఛా మరణం అనటమే సరైనది. అది బలవన్మరణం కాదు. ఐ.పి.సి.309 సెక్షన్ ప్రకారం ఆత్మహత్యా ప్రయత్నంచేసి బ్రతికినవారిపై కేసులు పెడతారు. ఇప్పుడు ఆ సెక్షన్ రద్దుకోసం భారత లా కమిషన్ సిఫారసు చేసింది. ఆత్మహత్యాయత్నం నేరం కాదు అని సుప్రీంకోర్టు వ్యాఖ్యలు చేసింది. 'తీవ్రమైన నిరాశ నిస్పృహలతోనే ఆత్మహత్య చేసుకోవాలని ఎవరైనా భావిస్తారు. వారికి కావలసింది సహాయం కానీ శిక్ష కాదు' అని స్పష్టం చేసింది. ఆత్మహత్యకు ప్రయత్నించటాన్ని నేరంగా పరిగణిస్తున్న ఐపీసీ 309 సెక్షన్‌ను తొలగించాలని పార్లమెంటుకు సిఫార్సు చేసింది. ఇది కొన్ని మార్పులు చేస్తూ భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్) లోని సెక్షన్ 226 వచ్చింది. భారతదేశంలో గంటకు 14 ఆత్మహత్యలు జరుగుతున్నట్లునేషనల్ క్రైమ్స్ రికార్డ్స్ బ్యూరో వెల్లడించింది. హిందూ ధర్మ శాస్త్రాలు ఆత్మ హత్యను మహాపాతకంగా వర్ణిస్తాయి. సార్క్‌దేశాలైన భారత్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, భూటాన్, మాల్దీవుల్లో ప్రతీ నిమిషం లక్ష మందిలో 8 నుండి 50 మంది దాకా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తేలింది. ప్రపంచవ్యాప్తంగా భారతదేశం 45వ స్థానంలో ఉండగా, శ్రీలంక 12వ స్థానంలో ఉంది. ప్రతి సంవత్సరం సెప్టెంబరు 10న ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం జరుపుకుంటారు , ఒక ప్రత్యేకమైన రోజు అంటూ ఉన్నప్పటికీ కూడా ఆత్మహత్యలకు దారి తీసే బలహీనత మానవుని మస్తిష్కంపై ఎందుకు ప్రభావం చూపిస్తుంది అనేది ప్రశ్నగానే మిగిలింది

**ఆత్మహత్యలను ఆపడం ఎలా**

శారీరక బానిసలు మానసిక రోగులు ఎక్కువ మంది క్షణికావేశంలోనే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆవేశంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిని ఎవరైనా ఆపితే ఆ క్షణం గడిచిపోతుంది. వాళ్ళు మళ్ళీ ఆత్మహత్య గురించి ఆలోచించరు. పని ఒత్తిడి, పరిమితి లేని కోర్కెలు, చిన్న విషయానికే ఆవేశం, మనస్థాపానికి గురవ్వడం, అసూయ వంటి మానసిక రుగ్మతలు తగ్గించుకోవాలి. బిడ్డల భవిష్యత్తు, జీవితాంతం కష్టసుఖాల్లో కలకాలం కలిసి ఉంటామని అగ్నిసాక్షిగా చేసుకున్న ప్రమాణం, ఆప్యాయత ఆవేశం వీడి గుర్తుతెచ్చుకోవాలి. సమస్యలను తల్లిదండ్రులు, మిత్రులు ఆత్మీయులతో పంచుకోవాలి. పోషించే శక్తిలేనివారు పిల్లల్ని కనకపోవటం మంచిది అని అనడం కంటే కష్టించి పనిచేసే తత్వాన్ని అలవర్చుకోవాలి కుటుంబ కలహాలు కొంతకాలమే ఉంటాయని గుర్తుంచుకోవాలి, మానవ జీవనంలో కష్ట సుఖాలు మనిషి తో పాటు ప్రయాణం చేస్తాయి అనే ఆలోచన కలిగి ఉండాలి, ఒంటరితనం నుండి దూరంగా ఉండే ప్రయత్నం చేయాలి, స్నేహితులు బంధువులు మనకు కావలసిన వ్యక్తుల కు సమస్యలు చెప్పుకుంటే సగం భారం తీరినట్టుగా ఉంటుంది. ఆర్థిక భారానికి ఆత్మహత్య కారణం కాకూడదు కుటుంబ భారానికి బలవన్మరణం సాకుగా చూపకూడదు, అవమానానికి ఆత్మహత్య కరెక్ట్ కాదు, ప్రతి సమస్యకి పరిష్కారం దొరుకుతుంది ,మంచి మనసుతో ఒక్క క్షణలు ఆలోచన చేస్తే పరిష్కార మార్గం తప్పకుండా దొరుకుతుంది , ఆత్మహత్యలు నివారించేందుకు సామాజికంగా కళాశాలలో, పాఠశాలల్లో ,పోలీస్ శాఖవారు, అంగన్వాడీ కేంద్రాలలో, ఆరోగ్య కేంద్రాలలో సరైన కౌన్సిలింగ్ లేక మనిషి అవగాహన రాహిత్యం వలన ఆత్మహత్యలు బలవన్మరణాలు పెరుగుతున్నాయని పలు మానసిక ఆరోగ్యం కేంద్రాలు అంచనా వేస్తున్నాయి,ఆత్మహత్యల పట్ల అవగాహన కలిగి ఉజ్వలమైన భవిష్యత్తుకి మార్గదర్శకాలను మనిషి తనంతట తానే రూపొందించుకోవాలి అప్పుడే మానసిక పరిపక్వత కలిగి ఆత్మహత్యలకు దూరంగా ఉండే అవకాశం ఉంది.

**జి లక్ష్మణ్ కుమార్,**
**చర్ల మండలం.( విజన్ ఆంధ్ర )**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

## కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ, మే01(విజన్ ఆంధ్ర): కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు - 2026 ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా అందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. కర్మాగారాల్లో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్మిక సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్మికులకు సరైన సబ్సిడీలు, బీమా సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అన్ని సంఘాలు కలిసికట్టుగా పనిచేస్తే సమస్యలకు సమగ్ర పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు.అలాగే ప్రతి కార్మికుడికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికుల సంక్షేమం, కర్మాగారాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్మిక సంఘాల పాత్రపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు. అనంతరం కార్మికుల సాధనాలు, కార్యక్రమాల నివేదిక పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఎల్ఓ కుమారస్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహ రావు, ఏబీసీడీఓ రవీందర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## డిస్నీల్యాండ్ విద్యార్థుల ప్రతిభ...

హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 01 ( విజన్ ఆంధ్ర ) : దామెర మండలంలోని డిస్నీల్యాండ్ హైస్కూల్ విద్యార్థులు పది పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణతతో విజయ దుందుభి మోగించారని పాఠశాల యాజమాన్యం బుధవారం తెలిపింది. బి.హన్సిక రెడ్డి 576 మార్కులు, ఎండి. మహబూబ్‌షా-569, సుంకరి ప్రనోజ్- 567, బి. వరుణ్ తేజ-566, ఎం. జశ్వంత్-563, ఎం. అఖిల్-563, బి.సుప్రాంత్-561, కె. సాయిసాత్విక్-560 మార్కులు సాధించారన్నారు. 550 మార్కులకు పైగా 19 మంది విద్యార్థులు, 500 మార్కులకు పైగా 90 మంది విద్యార్థులు సాధించారని వివరించారు. యాజమాన్యం మల్లయ్య, సదయ్య,లక్ష్మీని వాసం, శోభారాణి, రాకేష్బను, దినేష్చందర్.ప్రతిభావంతుల్ని అభినందించారు.

## ప్రవేశ పరీక్షల లో ప్రతిభను కనబర్చిన సాయి ఎక్సలెంట్ స్కూల్

***ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం అక్షరం అనే ఆయుధాన్ని ఉపయోగించి ముందుకు సాగిన (కే పీ) కృష్ణ ప్రసాద్.***





జూలూరుపాడు, మే 2 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ పాఠశాల లో ఏకలవ్య సీట్లు సాధించడం పట్ల , పాఠశాల డైరెక్టర్ ఆరెబోయిన హుస్సేన్ హర్షం వ్యక్తం చేశారు శుక్రవారం పాఠశాల లో సీట్లు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. 2025 - 2026 విద్యా సంవత్సరంలో 5 వ తరగతి చదువుతున్న విద్యార్థులు ది 29/03/2026 న ఏకలవ్య లో 6 వ తరగతి ప్రవేశం కోసం ప్రభుత్వం పరీక్షలు నిర్వహించి గా సాయి ఎక్సలెంట్ పాఠశాల విద్యార్థులైన భవ్య శ్రీ, సాయి లోకేష్ లు ఏకలవ్యలో సీట్లు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు ఏవైనా విజయం సాధించడంలో సాయి ఎక్సలెంట్ పాఠశాల ముందంజలో ఉంటుందన్నారు. ఏకలవ్యలో సీట్లు సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పోటీ పరీక్షల విజయానికి అడ్డా సాయి ఎక్సలెంట్ పాఠశాల గడ్డ అని అన్నారు. 2026 - 2027 విద్యా సంవత్సరం లో నర్సరీ నుంచి 5 వ తరగతి వరకు డిజిటల్ క్లాసెస్, 6 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు ఐఐటి ఫౌండేషన్ కోర్సు బోధించడం జరుగుతుందని అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులను, సీట్లు సాధించిన విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జక్కుల శివకుమారి, ఉపాధ్యాయులు రమేష్, నభీన, సత్యవతి, ప్రశాంతి, భార్గవి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.